www.andhrajyothy.com srikakulam

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



16

శ్రీకాకుళం

మంగళవారం 29 ఆగస్టు 2017


నాగావళి, వంశధార నదుల్లో పెరిగిన వరద ఉధృతి

నాగావళికి మళ్లీ వరద ముప్పు

- ఒడిశాలో భారీ వర్షాలతో
- 40 వేల క్యూసెక్కులకు పెరిగిన ఇన్‌ఫ్లో
- ముందు జాగ్రత్తగా 'తోటపల్లి' ఖాళీ
- అప్రమత్తంగా ఉండాలని తీరప్రాంతాల్లో దండోరా

14లో

కుండపోత

- జిల్లావ్యాప్తంగా భారీవర్షాలు
- గెడ్డలు, చెరువులకు గండ్లు
- నీట మునిగిన పంట పొలాలు
- రహదారులపైకి చేరిన నీరు.. నిలిచిన రాకపోకలు


(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, శ్రీకాకుళం, ఆంధ్రజ్యోతి/ పాలకొండ టౌన్/ పలాస/ టెక్కలి)

జిల్లావ్యాప్తంగా సోమవారం భారీవర్షం కురిసింది. ప్రధానంగా పాలకొండ డివిజన్‌లో సీతంపేట, వీరఘట్టం, పాలకొండ, బూర్జ, రేగిడి మండలాల్లో మూడురోజులుగా కుండపోతగా కురుస్తూనే ఉంది. గెడ్డలు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. 10వేల ఎకరాల వరకు పంట పొలాలు నీట మునిగాయి. లోతట్టు ప్రాంతాలన్నీ చెరువులను తలపిస్తున్నాయి. ఏజెన్సీలో అధికశాతం వర్షపాతం నమోదవుతుండడంతో గెడ్డలు వరద నీటితో ఉగ్రరూపం దాల్చి మైదాన ప్రాంత ప్రజలను భయాందోళకు గురిచేస్తున్నాయి. పాలకొండ మండలం వీపీరాజుపేట వద్ద జంపరకోట గెడ్డకు మూడుచోట్ల, బూర్జ మండలం మర్రిపాడు - తుడ్డలి సమీపంలో తోటపల్లి బ్రాంచ్ కాలువకు గండి పడింది. పాలకొండ - పార్వతీపురం మీదుగా ఒడిశాకు వెళ్లే అంతరాష్ట్ర రహదారిపై వరదనీరు ఉధృతంగా ప్రవహించడంతో వాహనాల రాకపోకలకు కొంతమేర ఆటంకం ఎదురైంది. పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో వరహాలగెడ్డ ప్రమాదస్థాయికి మించి ప్రవహిస్తుండటంతో కేదారిపురం, పెదంచల, చినంచల పంచాయతీల్లో రాకపోకలు నిలిచిపోయాయి.

- లోపలిపేజీల్లో

మండలాల్లో నమోదైన వర్షపాతం(మి.మీటర్లలో)

హిరమండలం	115.6
పలాస	115.6
వంగర	86.4
పాతపట్నం	78.2
టెక్కలి	76.6
ఎల్.ఎన్.పేట	70.8
మందస	60.2
పాలకొండ	59.2
సోంపేట	57.2
సారవకోట	54.6
కొత్తూరు	50.4
వీరఘట్టం	42.2
కవిటి	37.4
భామిని	37.2
రేగిడి	36.6
వజ్రపుకొత్తూరు	34.4
నందిగాం	33.6
సీతంపేట	30.4
కంచిలి	27.8
మెళియాపుట్టి	22.4
పోలాకి	18.6
జలుమూరు	17.4
బూర్జ	17.0
రాజాం	16.4
సంతకవిటి	14.8
నరసన్నపేట	14.2
జి.సిగడాం	12.8
కోటబొమ్మాళి	11.6
శ్రీకాకుళం	11.4
పొందూరు	11.4
ఇచ్ఛాపురం	10.8
సంతబొమ్మాళి	10.4
లావేరు	9.2
ఆమదాలవలస	8.5
గార	8.2
సరుబుజ్జిలి	4.2
రణస్థలం	2.8
ఎచ్చెర్ల	2.4


పలాస : ఉధృతంగా ప్రవహిస్తున్న వరహాలగెడ్డ ..




కుంబిడి - గంగంపేట మధ్య కూలిన చెక్‌డ్యామ్ గోడ, జంపరకోటగెడ్డకు, మర్రిపాడు - తుడ్డలి మధ్య తోటపల్లి కాలువకు గండ్లు


మిఠాయిలు తినిపించుకుంటున్న ఎంపీ రామ్మోహన్‌నాయుడు, టీడీపీ శ్రేణులు

నంద్యాల ప్రజల తీర్పు చరిత్రాత్మకం

16లో

ఎంపీ రామ్మోహన్‌నాయుడు


జగన్ (ఫైల్)


రోదిస్తున్న ముఖేష్, గీతిక

నాన్న దూరమై...

(సంతకవిటి/రాజాంరూరల్)

అమ్మ ఎందుకు ఏడుస్తోందో... నాన్న అలా చెట్టుకు ఎందుకు వేలాడుతున్నాడో... ఎంత పిలిచినా మాట్లాడడం లేదు ఎందుకో తెలియక ఆ చిన్నారులు అందరివైపు దీనంగా చూస్తున్నారు. నాన్న ఇక లేడని.. రేపటి నుంచి కనిపించడని అభంశుభం తెలియని ఆ పిల్లలకు ఎలా చెప్పాలో తెలియక అక్కడి వారు తల్లడిల్లుతున్నారు. రాజాం మండలం గురువాం గ్రామానికి చెందిన కొట్టిశ జగన్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్యా పిల్లలు దిక్కులేని వారయ్యారు. 3లో


సారవకోట : అవలంగిలో 'తెలుగు భాష' అక్షరరూపంలో జేబీటీ విద్యార్థుల ప్రదర్శన

తెలుగుభాషకు గొడుగు.. గిడుగు

- వ్యవహారిక భాషోద్ధారకుడు రామ్మూర్తి
- నేడు మాతృభాషా దినోత్సవం

2లో



తెలుగు భాషకు గొడుగు గిడుగు

క్రీస్తు పూర్వం నుంచి ఉన్న మన తెలుగుభాష జీవ భాషగా కొనసాగుతోంది. శబ్ధ రూపాలతో నుడికారాలతో ఎన్నో మార్పులు పొందుతూ సాగుతోంది. నన్నయ్య కాలంలో ఉన్నట్టుగా రాయల కాలంలో లేదు. చిన్నయసూరి కాలంలో ఉన్నట్టుగా నేడు లేదు. అనేక భాషా పదాలను కలుపుకుంటూ భావవ్యక్తీకరణకు, గ్రహ్యత్వానికి, పుష్కలత్వాన్ని సంతరించుకున్న మన తెలుగుభాష, భాషగానే కాక తెలుగు సంస్కృతికి ప్రతీకగా, ప్రతినిధిగా నిలుస్తోంది. వ్యవహారిక భాషోద్యమకారుడు, సవరభాష లిపికర్త గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని ఈనెల 29న మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఆంధ్రజ్యోతి అందిస్తోన్న కథనం..

● వ్యవహారిక భాషోద్ధారకుడు రామమూర్తి
● నేడు మాతృభాషా దినోత్సవం

(శ్రీకాకుళం కల్చరల్)

ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రపంచమే కుగ్రామమైన వేళ... ఆంగ్లం అంతర్జాతీయ భాషగా మారింది. దీంతో తెలుగుభాషకు అదే ముప్పుగా తయారయ్యింది.... అమ్మా అన్న కమ్మనిపిలుపు స్థానంలో మమ్మీ, రోధ ఎక్కువ య్యింది. ఉపాధి కోసం నేర్చుకున్న పరభాష మనిషి జీవితాన్ని, స్థానికతను, చివరకు మాతృభాషను మింగేసే స్థాయికి పెరిగిపోయింది. మాతృభాష ప్రాధాన్యం గురించి ఎవరు ఎన్ని చెప్పినా, సూచనలు చేసినా తగిన పాధాన్యం కొరవడుతోంది. యునెస్కో వారు మృత ప్రాయం కానున్న భాషల జాబితాలో తెలుగుభాష కూడా ఉందన్న విషయాన్ని ఇప్పటికే హెచ్చరించినా, ఈ భాష మనుగడ, ఉనికి కోసం చేస్తున్న ప్రయత్నాలు చాలా తక్కువగానే ఉన్నాయి. ఆధునిక తెలుగు భాషా వికాశానికి, వ్యవహరిక భాష ఉద్యమానికి ఆధ్యుడైన గిడిగు రామమూర్తి పంతులు జయంతిని ఈనెల 29వ తేదీన మాతృభాషా దినోత్సవంగా మనం జరుపుకుంటున్నాం... అమ్మభాష, కమ్మనైన భాష అమృత తుల్యమైన మన మాతృభాషను పరిరక్షించుకునేందుకు, పూర్వవైభవం సంతరించుకునేలా ప్రతి ఒక్కరూ నడుంబిగించాల్సిన సమయం ఆశన్నమైంది. అ,ఆ,ఇ,ఈ మొదలైన అక్షర కుసుమాలతో తెలుగుతల్లికి పుష్పాభిషేకం చేద్దాం..

సంస్థానాల భాషా సేవ..

జిల్లాలో వివిధ సంస్థానాలు భాషా సేవకు ఎంతో సేవ చేశాయి. పాలకొండలో 18వ శతాబ్ధంలో రామభద్రరాజు తెలుగు కవులను, పండితులను పోషించారు. పులిజాల లక్ష్మీనారాయణ పారిజాతాపరహరణం అనే యక్షగానాన్ని రచించి రామభద్రరాజుకు అంకితమిచ్చాడు. తిలారు, కోటబొమ్మాళి, టెక్కలి, మందస తదితర సంస్థానాధీసులు తెలుగుభాష సేవకు ఎంతో కృషి చేశారు. జిల్లాలో అరసవెల్లి, శ్రీకాకుళం, దీర్ఘాశీ, రాగోలు, రావిపాడు, శ్రీకూర్మం, శ్రీముఖలింగం, మహేంద్రగిరి, నారాయణపురం మొదలైన ప్రాంతాల్లో సుమారు 350 వరకు శాసనాలు ఉన్నాయి. దీర్ఘాశీ, ముఖలింగాలయ శాసనాలలో తెలుగు పద్యాలు కనిపిస్తాయి.

స్వచ్ఛమైనది తెలుగుభాష..



తెలుగుభాష ఎంతో స్వచ్ఛత, స్పష్టత, మృదుత్వం కలిగినది. తెలుగుభాషను రక్షించుకుంటే మన సంస్కృతిని రక్షించుకున్నట్టే. తెలుగు వారు ఉన్నంత వరకు భాష కూడా వెలుగుతూనే ఉంటుంది. గిడుగు రామ్మూర్తి పంతులు శిష్టవ్యవహారం కోసం ఎంతగానో కృషి చేశారు.

ఆరవెల్లి లక్ష్మీనారాయణాచార్యులు
(విశ్రాంత సంస్కృతాంధ్ర పండితులు)

● సీతాపతి ఛందోరీతులు..

గిడుగు రామ్మూర్తి పంతులు కుమారుడు సీతాపతి తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నాడు. ఈయన రచించిన తెలుగు ఛందోరీతులకు రాష్ట్ర సాహిత్య అకాడమి పురస్కారం లభించింది. నేటి రచనల్లోని తప్పులు అనే పుస్తకాన్ని రాష్ట్ర సాంస్కృతిక శాఖ స్వీకరించింది. పిఠాపురం జమిందారులు కోరికపై కువలయావళి నాటకాన్ని సంస్కృతం నుంచి తెలుగులోకి అనువదించి దానిని నృత్య నాటికగా మలచారు. మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు భాషా పీఠానికి అధ్యక్షుడిగా వ్యవహరించారు.

● తేనెలొలుకు తెలుగు మాధుర్యాన్ని సామాన్యుని చెంతకు చేర్చిన కీర్తిని జిల్లాకు చెందిన గిడుగు వెంకట రామమూర్తి పంతులు గడించుకున్నారు. ఆయన 1863 ఆగస్టు 29న జన్మించారు. తెలుగు భాషకు సహజ సౌందర్యాన్ని అద్దేందుకు వ్యవహారిక భాషోద్యమాన్ని ప్రారంభించి ఉద్యమ పితామహునిగా చరిత్రకెక్కారు. 1919లో తెలుగు పత్రికను స్థాపించిన ఆయన 1931లో సవర భాషకు లిపిని, వ్యాకరణాన్ని తయారు చేశారు. 1936లో సవర -ఆంగ్లకోశాన్ని రూపొందించారు. 1922లో చిన్నపిల్లలకు నీతి కథలు రాశారు. ఆయన 1940 జనవరి 22న పరమపదించారు.

ఆంధ్రుల పండుగ రోజు..

ప్రతి ఆంధ్రుడు నేను తెలుగువాడిని అని సగౌరవంగా చెప్పుకోదగ్గ పండుగ రోజు ఈనెల 29.. తెలుగుభాషకు నుడికారం దిద్దిన తెలుగు వెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినం ఈనెల 29 మంగళవారం జరుపుకుంటున్నాం. ఆ మహనీయుని జన్మదినం తెలుగుభాషా దినోత్సవంగా జరుపుకునే ఆనవాయితీ వస్తోంది. గిడుగు జన్మస్థలం సరుబుజ్జిలి మండలంలో వంశధార నది పక్కన తెలికిపెంట పంచా యతీ పర్వతాలుపేట. ఈ గ్రామంలో గిడుగు జన్మస్థలాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది....

సంస్కృతికి ప్రతీక తెలుగుభాష..



తెలుగు భాష భాషగానే కాక తెలుగు సంస్కృతికి ప్రతీకగా, ప్రతినిధిగా నిలుస్తోంది. ఎవరు ఎన్ని భాషలు నేర్చినా, ఏ ప్రాంతంలో నివశించిన భాషా సంస్కృతి వారసత్వాలను నిలుపుకోవాలి. ఆచరణలో చూపాలి. భావితరానికి అందించాలి.. ఇది తెలుగువారి బాధ్యతగా స్వీకరించి ప్రగతి మార్గంలో నడపాలి..

డాక్టర్ పులఖండం శ్రీనివాసరావు
(మధురవచస్వి, గురజాడ కళాశాల ప్రిన్సిపాల్).

ఆంగ్లభాష అసంపూర్ణ అనైతిక భాష



ఆంగ్ల భాష అనేది ఒక అసంపూర్ణ, అనైతిక భాష. ఆంగ్లభాషను గడగడా తప్పులేకుండా చదివేయగల వారు తెలుగు భాషను తప్పులేకుండా ఉచ్చరించలేరు. సంస్కృతం అన్ని భాషలకు తల్లివంటిది. మాతృభాషను రక్షించుకునే దిశగా భాషోద్యమ కార్యక్రమాలు చేపడుతున్నాను. న్యాయవాదిగా ఉన్న నేను తెలుగుభాషలో నోటరీ ముద్రను తయారుచేయించి వినియోగిస్తున్నాను. ఇది అవసరం.

చంద్రశేఖర్ పట్నాయక్,
భాషోద్యమకారుడు, టెక్కలి



స్వయంశక్తి మహిళలకు.. స్త్రీనిధి.. పెన్నిధి



- రుణం రూ.25 వేల నుంచి రూ.లక్ష వరకూ పెంపు
- జిల్లాలో 5.8 లక్షల మంది డ్వాక్రా సభ్యులకు లబ్ధి
- గ్రూపులో సభ్యుల సంఖ్య ఆరు నుంచి పదికి పెంపు
- ఈ ఏడాది లక్ష్యం రూ.80 కోట్లు
- ఇప్పటికే రూ.25 కోట్లు అందజేత

(శ్రీకాకుళం సిటీ)

స్త్రీనిధి నుంచి వడ్డీ లేని రుణాలను స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు చెల్లిస్తున్నారు. ఇప్పటి వరకూ డ్వాక్రా సభ్యురాలికి అత్యధికంగా రూ.25 వేలు వ్యక్తిగతంగా, డ్వాక్రా సంఘానికి రూ.1.50 లక్షల వరకూ స్త్రీనిధి ఇస్తున్నారు. అయితే ఈ మొత్తంతో నిరుపేదల అవసరాలు తీరకపోవడంతో ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించి అధిక వడ్డీకి అప్పులు చేసి, అవి తీర్చలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం ప్రభుత్వంతో పాటు స్త్రీ నిధి ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. దీంతో డ్వాక్రా సభ్యురాలికి వ్యక్తిగతంగా రూ.లక్ష వరకూ రుణం ఇచ్చేందుకు స్త్రీనిధి నిర్ణయించింది. యూనిట్ విలువ ఆధారంగా రూ.లక్షలోపు రుణం మంజూరు చేస్తోంది. స్వయం శక్తి సంఘంలోని సభ్యులకు ఉమ్మడిగా కూడా గరిష్ఠంగా రూ.2.5 లక్షల వరకూ రుణం మంజూరు చేస్తారు. గతంలో సభ్యులు ఆరుగురు మాత్రమే రుణం తీసుకోవాలనే నిబంధనను సవరించి 10 మంది వరకూ సభ్యులు కలిసి తీసుకోవడానికి కూడా అవకాశం కల్పించారు. అలాగే యూనిట్ విలువను బట్టి ఒక్కో మహిళకు కూడా రూ.లక్ష అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. అయితే ఆయా సంఘాలు తీర్మానం చేయాల్సి ఉంటుంది.

జిల్లాలో 5.8 లక్షల మందికి లబ్ధి..

జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలు నడుస్తుండగా, గ్రామీణ ప్రాంతాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ద్వారా సం.ఘాలు నడుస్తున్నాయి. ఈ రెండు శాఖల ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేస్తున్నారు. వీరందరికీ ప్రభుత్వం స్త్రీనిధి వారు తీసుకున్న నిర్ణయంతో లబ్ధిపొందనున్నారు. ఈ ఏడాది డీఆర్‌డీఏ ద్వారా రూ.70 కోట్లు, మెప్మా ద్వారా రూ.10 కోట్ల రుణాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకూ డీఆర్‌డీఏ పరిధిలో రూ.25 కోట్ల స్త్రీనిధిని 5,500 మంది మహిళలు రుణాలు తీసుకుని లబ్ధి పొందారు.

మహిళలకు చేయూత..

డీఆర్‌డీఏ లోని స్త్రీ నిధి విభాగం ఇప్పటి వరకూ 50 ప్రతిపాదనలను జిల్లా వ్యాప్తంగా స్వీకరిం చింది. స్త్రీ నిధి ద్వారా వీరికి ఆర్థికపరమైన చేయూత లభిస్తోంది. ఎన్ని దరఖాస్తులైనా స్వీకరించి యూనిట్లు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అధికారులు చెబుతున్నారు.

మహిళా ఆర్థిక సాధికారతే లక్ష్యం ..



మహిళా ఆర్థిక సాధికారత, స్వయం సమృద్ధి లక్ష్యంగా స్త్రీనిధి రుణాల ద్వారా ప్రోత్సహిస్తున్నాం. ప్రభుత్వం రుణ పరిమితిని, సభ్యుల పరిమితిని పెంచుతూ తీసుకున్న నిర్ణయంతో జిల్లాలోని వేలాది సంఘాల పరిధిలోని లక్షల మంది డ్వాక్రా మహిళలకు లబ్ధి చేకూరనుంది.

అల్లు ఉమామహేశ్వరరావు, సహాయ జనరల్ మేనేజర్,
స్త్రీనిధి విభాగం

విజయవాడలో జిల్లా వాసి మృతి


పాపారావు (ఫైల్)

జలుమూరు: మండలం టెక్కలిపాడు పంచాయతీ గొల్లపేట గ్రామానికి చెందిన తాన్ని పాపారావు (27) వలస కూలీ. విజయవాడలో జరిగే ప్రమాదంలో అతడు దుర్మరణం చెందాడు. కుటుంబ పోషణ నిమిత్తం తాపీ పనికి వెళ్లిన పాపారావు ఆదివారం భవన నిర్మాణ పనికివెళ్లి ప్రమాద వశాత్తు పైఅంతస్తు నుంచి జారిపడ్డంతో మృత్యువాత పడ్డాడని గ్రామస్థులు తెలిపారు. పాపారావుకు భార్య కమల, కుమార్తె మౌనిక (7), కుమారుడు ముకుందరావు (3), తండ్రి లచ్చయ్య ఉన్నారు. కుటుంబాన్ని పోషించే యజమాని దుర్మరణం చెందడంతో భార్య కమల కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది మృతదేహం కోసం బంధువులు ఎదురు చూస్తున్నారు. అలాగే గొల్లపేట గ్రామానికి చెందిన తాన్ని అసిరప్పడు (72) ఆదివారం నరసన్నపేట జమ్ము జంక్షను వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. అసిరప్పడుకు భార్య నూకమ్మ, ఐదుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులున్నారు. ఒకేరోజు వేర్వేరు ప్రమాదాల్లో ఒకే గ్రామానికి చెందిన వ్యక్తులు మృతి చెందడంతో గొల్లపేటలో విషాదం అలముకుంది.

అనుమానాస్పదంగా యువకుడు..


సంజీవరావు మృతదేహం

మెళియాపుట్టి : చిన్నహంస గ్రామానికి చెందిన నక్క సంజీవరావు పశ్చిమగోదావరి జిల్లా తాడిపత్రిలోని ఓ తోటలో ఆదివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్టు భార్య ధనలక్ష్మి తాడిపత్రి పోలీసులకు ఫిర్యాదు చేసింది. సంజీవరావు గత కొంతకాలంగా కర్ణాటక రాష్ట్రం బల్లారిలో కూలి పనిచేస్తున్నాడు. అతడి భార్య ధనలక్ష్మి కొన్ని రోజులుగా హైదరాబాద్‌లో ఉన్న కన్నవారింట్లో ఉంటోంది. అయితే ఈ మధ్య కాలంలో భార్యకు తీసుకొని వస్తానని చెప్పినట్టు తల్లిదండ్రులు లక్ష్మీనారాయణ, హరమ్మ తెలిపారు. అయితే హైదరాబాద్ నుంచి ఒక్కడే బయలుదేరి వస్తుండగా తాడిపత్రిలో తన స్నేహితుడు ఉన్నాడని, వెళ్లి వస్తానని కుటుంబ సభ్యులకు చెప్పినట్టు బంధువులు చెబుతున్నారు. తర్వాత తోటలో చెట్టుకి వేలాడి ఉండడంతో సమాచారం అందుకున్న పోలీసులు అతడి తల్లిదండ్రులకు, భార్యకు సమాచారం ఇచ్చారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహన్ని చిన్నహంస గ్రామానికి సోమవారం తీసుకువచ్చి దహన సంస్కారాలు నిర్వహించారు.

భృతికి దూరమై.. బతుకు భారమై..

గురవాం గ్రామస్థుడు ఆత్మహత్య

చేతిలో డ్రైవింగ్ నైపుణ్యం ఉంది. కాని మద్యానికి బానిసై నిత్యం తాగుతూ తిరగడంతో ఎవరూ అతడిని డ్రైవర్‌గా చేర్చుకునేందుకు అంగీకరించలేదు. దీంతో పది రోజులుగా మరింత పూటుగా మద్యం తాగుతూ తిరిగాడు. ఇటు సంపాదన లేక, అటు సంసార భారాన్ని మోయలేక తన భార్య, ఇద్దరి పిల్లలను పోషించలేక చివరికి విసుగు చెందిన అతడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రాజాం, సంతకవిటి మండలాల్లో సోమవారం సంచలనం రేకెత్తించింది. వివరాలిలా..

సంతకవిటి/రాజాంరూరల్


చెట్టుకు ఉరివేసుకొని మృతిచెందిన జగన్

రాజాం మండలం గురవాం గ్రామానికి చెందిన కొట్టిశ జగన్ (35) సంతకవిటి పోలీసుస్టేషన్ పరిధిలో గల పొనుగుటి వలస డొంకల మిల్లు ఎదు రుగా ఉన్న మామిడితోటలో మామిడి చెట్టుకు ఉరిపోసుకొని అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ తోట ప్రధాన రహదారికి ఆనుకొని ఉంది. ఆ మార్గంలో వెళ్లే వారు చెట్టుకు ఉరిపోసుకుని ఉన్న మృతదేహాన్ని గుర్తించి సంతకవిటి పోలీసులకు సమాచారం అందించారు. జగన్ వృత్తిరీత్యా ఇంతవరకు పలువురి దగ్గర డ్రైవర్‌గా పనిచేశాడు. వచ్చిన డబ్బులతో పూటుగా తాగడంతో ఎవరూ అతడ్ని పనిలో చేర్పించుకునేందుకు అంగీకరించలేదు. దీంతో పని లేక ఉపాధి కరువై చివరికి తాను అలవాటు పడ్డ వ్యసనానికి డబ్బులు లేక తిరుగుతుండేవాడు. అయితే ఇద్దరు పిల్లలు ముఖేష్, గీతిక, భార్య ఉమను పోషించలేక ఈ అఘాయిత్యానికి పాల్పడి ఉంటాడని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు రాజాం రూరల్ సీఐ వీరాకుమార్, సంతకవిటి ఎస్ఐ చిరంజీవి తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజాం సామాజిక ఆసుపత్రికి తరలించారు.


రోధిస్తున్న మృతుని భార్య ఉమ

బతుకుదెరువుకు వెళ్లి..

ప్రమాదంలో మృతి చెందిన మత్స్యకారుడు

పెద్ద దిక్కు కోల్పోవడంతో విలపిస్తున్న కుటుంబ సభ్యులు


ఇరాక్‌లో మృతిచెందిన కాశీరావు (ఫైల్)

పిట్టవానిపేట(సంతబొమ్మాళి) : తమ సంసారాన్ని ఉద్ధరించాలని కూటి కోసం సుదూర విదేశాలకు వెళ్లిన మండలంలోని పిట్టవానిపేటకు చెందిన మత్స్యకారుడు తూలు కాశీరావు(48) ప్రమాదానికి గురై మృతి చెందాడు. సముద్రమే ఆస్తిగా, మత్స్యసంపదే ఆదాయ వనరుగా జీవనం సాగించే మత్స్యకారులకు ప్రస్తుతం సముద్రంలో వేటలేక, కుటుంబాన్ని పోషించలేక విదేశాల ఉద్యోగాలపై ఆశ పెంచుకుంటున్నారు. మత్స్యకారుడు తూలు కాశీరావు నిరుపేద కావడం, భార్యతో పాటు ముగ్గురు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉండడంతో కుటుంబాన్ని నెట్టుకొచ్చేందుకు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. కుటుంబాన్ని పెంచేం దుకు, పెళ్లీడుకు వచ్చిన పిల్లలను వివాహం చేసేం దుకు వేల రూపాయలు అప్పులు చేసి ఇరాక్ వెళ్లాడు. అక్కడ వాకా కంపెనీలో కూలీగా ఉద్యోగంలో కుదిరాడు. అకస్మికంగా జరిగిన ప్రమాదంలో కాశీరావు మృతి చెందాడు. ఆ వార్త గ్రామానికి చేరడంతో కుటుంబ సభ్యులు దుఃఖసాగరంలో మునిగిపోయారు. తమ కుటుంబానిన పోషించేందుకు విదేశాలకు వెళ్లిన తన భర్త మృతిచెందడం పట్ల భార్య దుర్గమ్మ రోధనలు మిన్నంటాయి. పెళ్లీడుకు వచ్చే ఆడపిల్లలు తమ తండ్రి ఎక్కడంటూ విలపించడం ఈ ప్రాంత ప్రజలకు కంటతడి పెట్టించింది. వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న తన భర్త మృత దేహం ఎప్పుడు వస్తుందోనని ఎదురుచూస్తున్నారు. సోమవారం రాత్రి విషయం తెలుసుకున్న సర్పంచ్ శ్రీరంగం రాజులు, మత్స్యకార నాయకుడు సూరాడ ధనరాజ్, మాజీ ఎంపీటీసీ శ్రీరంగం ఎర్రయ్య కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కడసారి చూసేందుకు తన భర్త శవం తెప్పించాలని మృతుని భార్యా, పిల్లలు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ విషయాన్ని మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. విదేశాంగ శాఖ అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా మృతదేహాన్ని గ్రామానికి రప్పిస్తామని హామీ ఇచ్చారని మత్స్యకార నాయకులు మృతుని కుటుంబానికి భరోసా ఇచ్చారు.

పశువుల కాపరులకు తప్పిన ముప్పు

● **నాగావళిలో చిక్కుకున్న వారిని కాపాడిన విపత్తు నిర్వహణ సిబ్బంది**

శ్రీకాకుళం-ఆంధ్రజ్యోతి :

పశువులను మేత కోసం తీసుకువెళ్లిన పశువుల కాపరులు సోమ వారం నాగావళి ఉధృతికి తెప్పరేవు వద్ద చిక్కుకు న్నారు. సమాచారం అందుకున్న విపత్తు నిర్వహణ సిబ్బంది హుటాహుటిన స్పందించారు. పశువుల కాపరులను సురక్షితంగా తీసుకువచ్చారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలో కంపోస్ట్ కాలనీకి చెందిన గుర్రం ఎర్రయ్య, పి.జగదీష్, కోరాడ అప్పయ్య, పాతశ్రీకాకుళం ప్రాంతానికి చెందిన మెండ జగదీష్, తెప్పరేవు ప్రాం తానికి చెందిన కొయ్యాన మల్లేష్, అల్లు తులసీరావు, గొల్లంగి మల్లేష్, గొల్లంగి అప్పారావు, గొల్లంగి దారివాడు సోమవారం ఉదయం కలెక్టర్ బంగళాకు చేరువలో నాగావళిని దాటి తెప్పరేవుకు పశువులను మేతకు తీసుకువెళ్లారు. అయితే.. భారీవర్షాల కారణంగా తోటపల్లి ప్రాజెక్టు నుంచి 39,833 క్యూసెక్కుల వరద నీటిని నదిలోకి విడిచి పెట్టడంతో మధ్యాహ్నం 1.30గంటల సరికి స్థానికంగా నాగావళి ఉధృతి పెరిగింది. దీంతో తెప్పరేవు నుంచి వారు కదలలేని పరిస్థితి నెలకొంది. సాయంత్రం ఐదు గంటల సమయంలో ఉధృతి పెరగడంతో పశువుల కాపరులు ఆందోళన చెందారు. వారి పరిస్థితిని దూరం నుంచే గమనించిన రవివర్మ విపత్తు నిర్వహణ శాఖ సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన మరపడవతో జిల్లా అగ్నిమాపక అధికారి సీహెచ్ కృపావరం ఆధ్వర్యంలో ఎస్ఎఫ్‌వో శ్రీనుబాబు, సిబ్బంది మన్మథరావు, రాజారావు, డి.రాజారావు, హరినారాయణ, రమణ, దుర్గారెడ్డి, డి.అప్పారావు నదీ తీరానికి చేరుకున్నారు. మర పడవలో వెళ్లి తొమ్మిది మందిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. దీంతో వారంతా విపత్తు నిర్వహణ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.


పశువుల కాపరులను ఒడ్డుకు తెస్తున్న విపత్తు నిర్వహణ సిబ్బంది

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడి మృతి

నరసన్నపేట: మండలం జమ్ము గ్రామం వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ తాన్ని అసిరయ్య (72) రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందినట్టు పోలీసులు చెప్పారు. జమ్ము గ్రామం వద్ద ఆదివారం రాత్రి జరిగిన ప్రమాదంలో జలుమూరు మండలం టెక్కలిపాడు పంచాయతీ గొల్లపేటకు చెందిన పాల గణేష్ అక్కడికక్కడే మృతిచెందిన విషయం తెలిసిందే. ఈప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అసిరయ్య కూడా మృతిచెందాడు. ఈయన నాలుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. భర్త మృతి చెందండంతో భార్య నూకలమ్మ కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. సంఘటన ప్రాంతాన్ని శ్రీకాకుళం డీఎస్పీ భార్గవ నాయుడు పరిశీలించారు.

ఒకటో తేదీన మిలియన్‌మార్చ్

మందస: విజయవాడలో సెప్టెంబర్ ఒకటో తేదీన జరగబోయే మిలియన్‌మార్చ్‌ను ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ -258 సంఘ మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.భీమారావు, కె.సుందరరావు,ఆ సంఘ ప్రతినిధులు ఎం.కరుణాకర్, కె.పాపారావు, వి.వరప్రసాద్, ఎస్.జగన్, బి.రామారావు, కె.చిరంజీవి, ఎస్.కెరౌళో, డి.రామారావు, టీటీజీ గైర్వాణి, కె.ధనరాజ్, టి.పూర్ణచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యోగుల పింఛన్ హక్కును కాలరాశారని ఆరోపించారు. డీఎస్సీ-2014 ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు ఏపీజీఎల్ఐ బాండ్లు అందజేస్తామని తెలిపారు. మందస మండలంలోని ఉపాధ్యాయులు తమ సర్వీసుపరంగా ఎటువంటి సమస్యలు ఉన్నా సంఘాలతో సంప్రదించాలని కోరారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వైసీపీ నాయకులు

● రైతు సమస్యల

పరిష్కారంలో విఫలం

నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త సీదిరి అప్పలరాజు

మందస:మందస మండలాన్ని 2016-17 సంవత్సరంలో కరువు మండలంగా ప్రకటించినా, రైతుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని పలాస నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త సీదిరి అప్పలరాజు ఆరోపించారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని మందసలో సోమవారం మెయిన్‌రోడ్డులో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ పీవీశ్యామసుందరరావుకు వినతిపత్రం అందజేశారు. మందసలో ప్రయాణికులకు బస్‌షెల్టర్, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో చంద్రకుమారికి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు బాడ జగన్నాయకులు, గున్న శ్రీను, కర్రి గోపాల్,దల్లి జానకిరావు, జి.జగన్నాయకులు, ఎం.సింహాద్రి, ఎస్.లక్ష్మీనారాయణ, పి.జోగారావు, ఎం.ఆనందరావు, గౌరిమహంతి పాల్గొన్నారు.

5,6 తేదీల్లో ఆశా వర్కర్ల సమ్మె

మందస: రాష్ట్ర ప్రభుత్వం ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో తాత్సారం చేస్తుండడంతో సెప్టెంబర్ 5,6తేదీల్లో సమ్మెలో నిర్వహించనున్నట్లు ఆ సంఘ ప్రతినిధులు శ్రీదేవి, సరోజిని, గీత, శోభాదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ మేరకు మందస పీహెచ్‌సీ వైద్యాధికారికి సోమవారం వినతిపత్రం అందజేశారు.

కబడ్డీ విజేత అమలపాడు

సైనివానిపేట(పూండి): వజ్రపుకొత్తూరు మండలంలోని సైనివానిపేటలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన మండల స్థాయి హైస్కూల్‌స్థాయి కబడ్డీ పోటీల్లో అమలపాడు జడ్పీ హైస్కూల్ విజేతగా నిలిచింది. రన్నర్‌గా పాతటెక్కలి, తృతీయ స్థానం పెదమురహరిపురం జడ్పీ హైస్కూళ్లు నిలిచాయి. బెస్టు రైడర్‌గా దున్న మురళి(అమలపాడు హైస్కూల్), బెస్ట్ డిఫెండర్‌గా కె.మధు(పాతటెక్కలి హైస్కూల్) నిలిచారు. ఈ సందర్భంగా సోమవారం విజేతలకు బహుమతులను టీడీపీరాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి దున్న కృష్ణారావు ప్రథమ బహుమతి రూ.మూడువేలు, ద్వితీయ బహుమతి రూ.రెండువేలు, తృతీయ బహుమతి రూ.1000 షీల్డులు అందజేశారు. జాయ్‌ఫుల్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నూకల తులసీరావు, మామిడి భాస్కరరావు, సైని రామారావు, సైని నారాయణ, బత్తిన భాస్కరరావు పాల్గొన్నారు.

పింఛన్లకు మూడు వినతులు

వజ్రపుకొత్తూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు పింఛన్లకోసం మూడు వినతులు వచ్చాయని ఎంపీడీవో తిరుమలరావు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.రమణయ్య పాల్గొన్నారు.



వినతిపత్రాన్ని స్వీకరిస్తున్న ఎంపీడీవో, తహసీల్దార్

వీధి దీపాలు ఏర్పాటు చేయండి

హరిపురం:మందస మండలంలోని పెదలింబుగాంలో నెల రోజులుగా వీధుల్లో దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతుండడంతో తక్షణమే ఏర్పాటుచేయాలని ఎంపీటీసీ మాజీసభ్యుడు మండల లచ్చయ్య ఒక ప్రకటనలో కోరారు. ఎలుగుబంట్లు, విషజంతువులు సంచరిస్తుండడంతో ఈ విషయమై సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి తెలియజేసినా స్పందించలేదని తెలిపారు.

నీరుగారిన నవోదయం

ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం పకడ్బందీగా అమలుచేస్తున్న నవోదయం కార్యక్రమం నీరుగారుతోంది. అధికారుల అండదండలతో గుట్టుచప్పుడు కాకుండా ఏజెన్సీలో సారా తయారీచేసి పల్లం, ఉద్దానం ప్రాంతాలకు యథేచ్ఛగా రవాణా చేస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు చోద్యంచూస్తుండడంతో సారా ఏరులై పారుతోంది. విచ్చలవిడిగా విక్రయిస్తుండడంతో కుటుంబాలు ఆర్థికంగా చతికిపోయి, రోడ్డున పడుతున్నాయి.

● ఏజెన్సీలో జోరుగా సారాతయారీ
● విచ్చలవిడిగా అమ్మకాలు ● చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు

హరిపురం: నియోజకవర్గంలోని మందస, పలాస మండలాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో జోరుగా సారా తయారుచేసి గ్రామాలు, ఉద్దానం, పలాస తదితర పట్టణాలకు యథేచ్ఛగా రవాణా చేస్తున్నారు. చీకటిపడిన తర్వాత గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్నారు. గ్రామాలకు సరఫరా చేసిన సారాను ప్యాకెట్లు రూపంలో కట్టి ఒక్కో ప్యాకెట్టును రూ.20కు విక్రయిస్తున్నారు.పండగ వంటి సీజన్‌లోనే కాకుండా సారా తయారీ, అమ్మకాలు ఏజెన్సీ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున నిత్యం సాగుతున్నాయి.



మందస ఏజెన్సీలో సారాతయారీ చేస్తున్న దృశ్యం



సారా తయారీకి సిద్ధంచేసిన బెల్లంఊటలు

గుట్టుచప్పుడుగా సారా బట్టీలు

పలాస మండలంలోని లోత్తురు, మందస మండలంలోని కొండలోగాం, గుడ్డికోలా, సాభకోట, చీపి, సవరమధ్య పరిసర ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా సార బట్టీలు కొనసాగుతున్నాయి. ఈవిషయమై ఎక్సైజ్‌అధికారులకు స్పష్టమైన సమాచారం ఉన్నా దాడులుచేసే ముందే తయారీదారులకు సమాచారం అందిస్తున్నారు.

ప్రజల్లో చైతన్యం తెస్తున్నాం..



ఏజెన్సీ నుంచి సారా తయారీ, దిగుమతి, అమ్మకాలు జరగకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాం. అక్రమంగా తయారీ నివారణకు టీములు ఏర్పాటుచేశాం. నవోదయంలో భాగంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి.. బట్టీలపై దాడులు చేపట్టి పూర్తిస్థాయిలో సారా నిషేధాన్ని అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం.

-కె.అప్పలస్వామి, ఎక్సైజ్ ఎస్ఐ, మందస

ఒడిశా నుంచి...

ఒడిశా నుంచి సారా ప్యాకెట్లను సముద్రమార్గం గుండా అక్రమగా రవాణా జరుగుతోంది. రెండేళ్ల కిందట మందస, పలాస సరిహద్దులో మెండు జీడితోటలో సారాడంప్ స్వాధీనం చేసుకున్నా..తయారీదారులు దొరక్కపోవడం విశేషం. దీనిలో ప్రభుత్వోద్యోగులుఉన్నారన్న సమాచారం అప్పట్లో గుప్పుమన్నా.. అనంతరం ఆ విషయంపై నీరుగార్చారు.

అధికారుల్లో స్పందనలేదు



సారా రవాణాపై అధికారుల్లో కనీసం స్పందన లేదు. రాత్రిపగలు తేడా లేకుండా రవాణా జరుగుతోంది. గతంలో వాటి రవాణాపై గట్టి నిఘా ఉండేది. ప్రస్తుతం తయారీదారులకు అధికారులు వత్తాసు పలుకుతుండడంతో రవాణా జోరుగా జరుగుతోంది. తక్షణమే ప్రభుత్వం వీటిపై స్పందించి చర్యలు తీసుకోవాలి.

-కె.గోపాలకృష్ణ, సర్పంచ్, వీజీపురం

యథేచ్ఛగా అమ్మకాలు..



సారా తాగడంతో కొన్ని కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయి. సార నిషేధించినా పట్టపగలు కొన్ని ఏజెన్సీ గ్రామాల్లో యథేచ్ఛగా అమ్మకాలు జరుగుతున్నాయి. వీటిబారిన పడి చితికి కుటుంబాలు నాశనమవుతున్నాయి. దీనిపై దృష్టిచారించాల్సిన అవసరం అధికారులపైనే ఉంది.

-అగ్గున్న సూర్యారావు, మాజీ సర్పంచ్, బెల్లుపటియా

కౌన్సెలింగ్ ఇచ్చి..



ప్రభుత్వం సారా తయారీదారులకు కౌన్సెలింగ్ ఇచ్చి వారిలో ప్రత్యామ్నాయ జీవనాన్ని గడిపేందుకు చేపట్టే కార్యక్రమం నవోదయం. ఎక్సైజ్ అధికారుల పుణ్యామాని అంతా మసకబారింది. ఆరంభశూరత్వంగానే నవోదయం ఏర్పడింది. దీని ని కొనసాగించి వారిలో మార్పుతీసుకొచ్చి.. సారా నిషేధాన్ని క్షేత్రస్థాయిలో అమలుచేయాలి.

-పి.జోగారావు, హరిపురం

టీడీపీ గెలుపునకు నంద్యాల నాంది

టీడీపీ బీసీసెల్ కార్యదర్శి కృష్ణారావు



మాట్లాడుతున్న కృష్ణారావు

పూండి:నంద్యాల ఎమ్మెల్యే ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు రాష్ట్రంలో 2019లో టీడీపీ గెలుపునకు నాంది అని టీడీపీ రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి దున్న కృష్ణారావు తెలిపారు.పూండిలో ఆయన సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ నంద్యాల ప్రజలు అభివృద్ధికి పట్టంకట్టారని, 27వేలపైచిలుకు ఓట్లతో గెలుపొందడం హర్షణీయమని చెప్పారు. వైసీపీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు జగన్మోహనరెడ్డికి నంద్యాల ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఆయనతో పాటు టీడీపీ నాయకులు కొమర ముసలయ్య, నూకల తులసీరావు, బత్తిని భాస్కరరావు, సూరాడ పెంటయ్య, వంక రామారావు, వంక చిన్నరాజులు, కొమర సాంబయ్య, వంక అప్పారావు, కొమర పేరయ్య, అమర ముసలయ్య ఉన్నారు.

టీడీపీ శ్రేణుల సందడి

మందస/హరిపురం: మందస, హరిపురంలో కర్నూలు జిల్లా నంద్యాల ఎమ్మెల్యే ఉప ఎన్నికలో టీడీపీ ఘనవిజయం సాధించడంపై టీడీపీ నాయకులు సోమవారం బాణసంచా కల్చి సందడిచేశారు.ఈ సందర్భంగా మందస బస్టాండు ఆవరణలో గల సర్దార్ గౌతు లచ్చన్న, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్‌టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు దాసరి తాతారావు, రట్టి లింగరాజు, ఇప్పిలి వెంకటేశ్వరరావు, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ డొంకూరు తిరుపతి,భావన దుర్యోధన, గున్న రాజేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, సాలిన భీమారావు, సార దుర్వాసులు, టి.భాస్కరరావు, ప్రకాశ్‌చంద్రపాణిగ్రాహి, బి.తిరుపతి ,కనగల జగ్గారావు, వారణాశిఅన్నాజీరావు, బమ్మిడి కర్రయ్య, బొంగుదామోదరం, కారి ఈశ్వరరావు, నోరియా హరిబంధు, మార్కండేయులు, సాలిన మాధవరావు, ఇప్పిలి వెంకటేశ్వరరావు, అగ్గున్న జగన్నాయకులు, బొడ్డు తిరుపతిరావు, మురళీచౌదరి, మండల లచ్చయ్య, జుత్తు అమ్మినాయుడు, భావన దుర్యోధన పాల్గొన్నారు.



మందసలో బాణసంచా కాలుస్తున్న నాయకులు

వజ్రపుకొత్తూరు:నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడంతో వజ్రపుకొత్తూరులో ఎంపీపీ గొరకల వసంతరావు, పార్టీ మండలాఅధ్యక్షుడు గోవిందు పాపారావు, నాయకులు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ మిఠాయిలు పంచుకొని సందడిచేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఇరోతు హేమంతరాజు, పార్టీ మండలప్రధాన కార్యదర్శి కొర్రాయి గోపి, నర్తు లక్ష్మీనారాయణ, బగాది రాజారావు పాల్గొన్నారు.

గోడ కూలి కారు ధ్వంసం

ఉలాసపేట(పలాస):స్థానిక ఉలాసపేట కాలనీలో భారీవర్షాలకు గోడ కూలి కారు ధ్వంసమైంది. రెండురోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఉలాసపేటలో వ్యాపారవేత్త తంగుడు వైకుంఠరావుకు చెందిన కారుపై గోడ కూలింది. ఈ మేరకు ఆయన కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదుచేశారు.



గోడకూలి ధ్వంసమైన కారు



పలాసలో ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

●జంటపట్టణాల్లో....

నంద్యాల విజయోత్సవ ర్యాలీ

పలాస: పలాస-కాశీబుగ్గ జంటపట్టణాల్లో నంద్యాల శాసనసభ ఉప ఎన్నికలో టీడీపీ గెలుపొందడంతో సోమవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కాశీబుగ్గలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి బాణసంచా కాల్చారు. పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి కాశీబుగ్గ ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీ జరిగింది. కార్యక్రమంలో గ్లో సంస్థ కార్యదర్శి యార్లగడ్డ వెంకన్నచౌదరి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు లొడగల కామేశ్వరరావుయాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పీరుకట్ల విఠల్‌రావు, పీహెచ్‌సీ చైర్మన్ తమ్మినాన గంగారం, వైస్‌చైర్మన్ గురిటి సూర్యనారాయణ, జిల్లా వాణిజ్యవిభాగం అధ్యక్షుడు టంకాల రవిశంకర్‌గుప్తా, అంబటి కృష్ణమూర్తి, దడియాల నర్సింహులు, దల్లి నర్సింగరావు, అంబటి కృష్ణమూర్తి, పుట్టా లోకనాథం పాల్గొన్నారు.

చంద్రబాబు పనితీరుకు నిదర్శనం

నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలు ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరుకు నిదర్శనమని పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీ తెలిపారు. సోమవారం ఆయన పలాస టీడీపీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా ఇదే విజయం కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు.

నిర్మాణాల్లో పారదర్శకత పాటించండి

రాజాం(వజ్రపుకొత్తూరు): ప్రభుత్వ భవనాల నిర్మాణాల్లో పారదర్శకత పాటించాలని ఎంపీడీవో తిరుమలరావు కోరారు. రాజాం పంచాయతీలో రూ.13లక్షలతో నిర్మాణంలో ఉన్న పంచాయతీ భవన పనులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ నాణ్యతతో సకాలంలో నిర్మించాలని కోరారు. నిర్మాణంలో ఉన్న ఇతర భవనాలను కూడా పరిశీలించి వాటిని సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అన్ని పంచాయతీలకు పూర్తిస్థాయిలో పంచాయతీ భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.



పంచాయతీభవనం పరిశీలిస్తున్న ఎంపీడీవో తిరుమలరావు

హుకుంపేటలో అన్నదానం

పూండి: హుకుంపేటలో కోటావీధిలో యువరత్న యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం అన్నదానం నిర్వహించారు.కార్యక్రమంలో యువరత్న యూత్ ప్రతినిధులు బడేరాజు, కొమర ప్రసాద్, కొమర నరేష్, వంక ధర్మరాజు, వంక అప్పలస్వామి, వంక తిరుపతి పాల్గొన్నారు.

అంబుసోలి(పలాస): స్థానిక అంబుసోలిలో వినాయక విగ్రహం నిమజ్జనం పురస్కరించుకొని సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ కోత పూర్ణచంద్రరావు పాల్గొన్నారు. కాగా ఎంపీడీవో కార్యాలయం రోడ్డులో నిర్వహించిన వినాయక చవితి మండపం వద్ద అన్నదానం జరిగింది.



హుకుంపేటలో అన్నదానం నిర్వహిస్తున్న యువకులు

యూపీ పాఠశాల అభివృద్ధికి చర్యలు

●కరువు మండలాల పాఠశాలలకు స్టీల్‌పేట్లు పంపిణీ: ఎమ్మెల్యే గౌతు శివాజీ

సాయికాలనీ(పలాస):సాయికాలనీ యూపీ పాఠశాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని, రక్షణ గోడ నిర్మాణానికి రూ.మూడు లక్షలు మంజూరు చేస్తున్నామని పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీ తెలిపారు. సోమవారం ఆయన సాయికాలనీ పాఠశాలలో విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు మండలాలుగా ప్రకటించిన ప్రాంతాల్లోని ప్రభుత్వపాఠశాలలకు స్టీల్ ప్లేట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. పలాస మండలానికి 6500 స్టీల్ ప్లేట్లు మంజూరైనట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పీరుకట్ల విఠల్‌రావు, పలాస ఎంఈవో పైల కృష్ణప్రసాద్, సీహెచ్‌సీ చైర్మన్ గాలి కృష్ణారావు, మాజీ ఎంపీపీ నిమ్మాన బైరాగి, దల్లి నర్సింగరావు, హెచ్ఎం ఈశ్వరరావు, ఉపాధ్యాయులు రవీంద్ర, సంజయ్‌కుమార్, యశోదమ్మ, ఉమారాజేశ్వరి, జగదీశ్వరి, ఎంపీడీవో పి.సూర్యనారాయణ, వంకల కూర్మారావు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్టీల్‌ప్లేట్లు పంపిణీ చేస్తున్న శివాజీ

నిర్వాసితులకు షాపులు నిర్మించి ఇస్తాం

టెక్కలి ఆర్డీవో వెంకటేశ్వరరావు

శాసనం(పలాస):కాశీబుగ్గ కేటీ రోడ్డులోని పాత బీసీ హాస్టల్ ప్రాంతంలో రైతుబజారు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఎవరికి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని టెక్కలి ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. ఇక్కడున్న షాపు జయమానుల వివరాలు, ఆధార్ నెంబర్లతో సహా తమకు ఇవ్వాలని సూచించారు. పలాస తహసీల్దార్ కార్యాలయంలో రైతుబజారు ఏర్పాటుకు సంబంధించి నిర్వాసితులతో సోమవారం ఆర్డీవో సమీక్షించారు. షాపు యజమానులు సహకరించాని, వారికి షాపులు నిర్మించి ప్రభుత్వ నిబంధనల మేరకు అందజేస్తామని టెక్కలి ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ హాస్టల్ ప్రాంతంలో ఎన్ని సంవత్సరాల నుంచి షాపులు నిర్వహిస్తున్నారని నిర్వాసితులను ప్రశ్నించారు.బీసీ హాస్టల్ ప్రాంతంలో మొత్తం 32 సెంట్లు భూమి ఉందని, 10 సెంట్ల వరకు ఆక్రమణ స్థలాల్లో షాపులు ఉన్నాయని, మధ్యలో ఓ ఇల్లు అక్రమంగా నిర్మించారని తహసీల్దార్ కళ్యాణచక్రవర్తి ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. తగాదాలతో సంబంధం లేకుండా అక్కడి స్థలాలను రైతు బజారుకు ఇవ్వాలని, లోపల భాగంలో రైతు బజారు నిర్మించి మిగిలిన ప్రాంతంలో షాపులు ఏర్పాటుచేసి నిర్వాసితులకు ఇస్తామని తెలిపారు.అలా కాని పక్షంలో కింద భాగమంతా రైతుబజారు ఏర్పాటు చేసి మేడ పైభాగంలో షాపులు నిర్మించి ఇస్తే వ్యాపారాలు సాగుతాయా లేదోనని అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో డీటీ బి.పాపారావు, ఆర్ఐలు గిరిరాజు, శ్రావణ్ పాల్గొన్నారు.



నిర్వాసితులతో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

ప్రజలను ప్రలోభపెట్టి గెలిచారు

నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అప్పలరాజు

పలాస: విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెట్టడం, ప్రజలకు ప్రలోభాలు పెట్టడం వల్లే టీడీపీ నంద్యాలలో గెలుపొందిందని వైసీపీ పలాస నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ అప్పలరాజు ఆరోపించారు. సోమవారం ఆయన కాశీబుగ్గలో విలేఖరులతో మాట్లాడుతూ ప్రజల ఆదరణ వైసీపీ వైపు ఉన్నా డబ్బులు చల్లి గెలిచారన్నారు. రూ. 200 కోట్లు ఖర్చు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారన్నారు. 2019 ఎన్నికల్లో ఈ విధంగా గెలిపించి చూపాలని సవాల్ విసిరారు. సమావేశంలో వైసీపీ ఎ నాయకులు దువ్వాడ శ్రీకాంత్, ఎం.భాస్కర రెడ్డి, మెట్టకుమారస్వామి పాల్గొన్నారు.

గ్యాస్ కనెక్షన్‌కు ఒత్తిడి తగదు

మందస: పాఠశాలల మధ్యాహ్న భోజన నిర్వహణకు సంబంధించిన గ్యాస్ కనెక్షన్‌కోసం ప్రభుత్వం ఎటువంటి నిధులు మంజూరు చేయకుండా ఉపాధ్యాయుల సొంత సొమ్ముతో తీసుకోవాలని విద్యాశాఖాధికారులు ఒత్తిడి చేయడం తగదని యూటీఎఫ్ మండలశాఖ గౌరవాధ్యక్షుడు ఆర్.పరమేశ్వరరావు హితవుపలికారు. సోమవారం మందసలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ మధ్యాహ్నభోజన నిర్వహణకు, గ్యాస్‌కనెక్షన్ మంజూరు తదితర ఖర్చులకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ నిధులు విడుదలచేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుంట కేశవరావు, అధ్యక్ష,కార్యదర్శి కె.మాధవరావు, ఎన్.తౌడు, డి.మురళీమోహన్, ఎస్.భాస్కరరావు పాల్గొన్నారు.



సూరాడ వీధిలో చేరిన వర్షం నీరు

సూరాడవీధిలో వర్షం నీటితో అవస్థలు

హుకుంపేట(పూండి): హుకుంపేట సూరాడవీధిలో సోమవారం కురిసిన వర్షానికి నీరుచేరింది. ఎడతెరిపి లేకుండా వర్షాలు ఏకధాటిగా కురవడంతో మోకాళ్ల లోతు వరకూ నీరు నిల్వఉండడంతో గ్రామస్థులు అవస్థలుపడుతున్నారు. కాలువలేక వర్షం కురిస్తే నీరు నిల్వఉంటోందని పలువురు వాపోతున్నారు.

నీటమునిగిన పంటపొలాల పరిశీలన

వజ్రపుకొత్తూరు: వజ్రపుకొత్తూరు మండలంలోని నగరంపల్లి, బెండి, సీతాపురం బొడ్డపాడు, వజ్రపుకొత్తూరు తదితర ప్రాంతాల్లో కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నీటిమునిగిన పంటలను సోమవారం తహసీల్దార్ ఎస్.రమణయ్య పరిశీలించారు. సుమారు మూడు అడుగుల ఎత్తు వరకూ నీరు నిలిచిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. పొలాల్లో రోజుల తరబడి నీరునిల్వ ఉండడం వల్ల ఇటీవల వేసిన వరిపైరు పాడవుతుందేమోనని రైతులు వాపోతున్నారు.

కిడ్నీ వ్యాధితో ఒకరి మృతి

పలాస:మండలంలోని మామిడిపల్లిలో కిడ్నీవ్యాధితో బాధపడుతున్న డొక్కర చిన్నయ్య(55) సోమవారం మృతి చెందాడు. కొంతకాలంగా కిడ్నీవ్యాధితో బాధపడుతున్న ఆయన డయాలసిస్ పొందుతున్నాడు.

ఫోన్‌నంబర్లు

పోలీసు అధికారులు

డీఎస్పీ: 9440795804

సీఐ: 9440795831

ఎస్: 9490617584

సీఐ రూరల్: 9440795810

మున్సిపల్ అధికారులు

కమిషనర్: 9849905790

టీపీఎస్: 8374122288

శానటరీఇన్‌స్పెక్టర్: 8978644611

డీఈఈ(ఇంజనీరింగ్): 9866077547

రెవెన్యూఅధికారులు

తహసీల్దార్: 9550493366

ఆర్ఐ-1: 9989839706

ఆర్ఐ-2: 9848822124

సూపరింటెండెంట్: 9440275246

సర్వేయర్: 9440913815

సినిమాలు

పలాస- కాశీబుగ్గ

హరిశంకర్--అర్జున్‌రెడ్డి

రవిశంకర్--ఫిదా

భాస్కరరామ-జయజానకి నాయక

శ్రీవెంకటేశ్వర-నేనే రాజు నేనే మంత్రి

అన్నపూర్ణ-వివేకం

మందస

మహేంద్ర-జయజానకి నాయక

ఒడిశా

నేడు క్రీడా దినోత్సవం

పర్లాకిమిడి: గజపతి మైదానంలో క్రీడా దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకు పలు కార్యక్రమాలను కలెక్టర్ సుదామ్సమోహన్ శామల్ ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా పలు క్రీడల్లో క్రీడాకారులు నైపుణ్యాన్ని ప్రదర్శించనున్నారు.

తెలుగుభాషా దినోత్సవం....

పర్లాకిమిడిలోని బాలసదన్ స్కూల్ పాఠశాలలో తెలుగుభాషా దినోత్సవం పురస్కరించుకొని గిడుగు రామమూర్తి సంస్మరణార్థం మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు కళాంజలి సంస్థ సాహిత్యకార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సాహిత్యప్రియులు పాల్గొని విజయవంతం చేయాలని కళాంజలి సంస్థ అధ్యక్షుడు బీవీ రమణమూర్తి కోరారు.

31న కేంద్ర మంత్రి పర్యటన

గజపతి జిల్లాలో ఈనెల 31న కేంద్ర మంత్రి జుయల్‌వరంపర్యటించనున్నారు.ఈ సందర్భంగా పర్లాకిమిడిలోని ఆంధ్రాబ్యాంకు శిక్షణ కార్యాలయంలో జరిగే సంకల్పసిద్ధి కార్యక్రమంలో పాల్గొంటారని బీజేపీ నాయకుడుగద్దె వెంకటరమణ తెలిపారు. కాగా మంగళవారం ఆర్.ఉదయగిరిలో బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నామని, ఈ సందర్భంగా జిల్లాలో గల సమస్యలపై చర్చించనున్నామని పేర్కొన్నారు.

కలెక్టర్ గ్రీవెన్స్‌కు 50 వినతులు

పర్లాకిమిడి:మోహన సమితి అంతరాబ గ్రామంలో సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్‌కు 50 వినతులు అందాయి.ఈ సందర్భంగా గిరిజన రైతులు సమస్యలపై వినతులు అందించారు. మహారాజ కేంద్రంలో వైద్యులు ఉండడంలేదని పలువురు ఫిర్యా దుచేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్సీ మహ్మద్‌ఇంతియాజ్‌అలం పాల్గొన్నారు.

బాడీబిల్డింగ్‌లో సత్తాచాటిన రాజేష్‌బాబు

పర్లాకిమిడి:దక్షిణకొరియాలోసియోల్ సిటీలో ఇటీవల జరిగిన మిస్టర్ ఆసియా -2017 బాడీబిల్డింగ్ పోటీలోలో ఒడిశారాష్ట్రానికి చెందిన రాజేష్‌బాబుఆచారి ఆరోస్థానంలో నిలిచిసత్తాచాటాడు. ఒడిశానుంచి రాజేష్‌బా బు 60కిలోల విభాగంలో పోటీలో పాల్గొన్నాడు..

పర్లాకిమిడిలో కుండపోత వర్షం



పొంగిపొర్లుతున్న గుమ్మగెడ్డ

- జలమయమైన రోడ్లు
- నీటమునిగిన సీతసాగరం, రాణిపేట పంటపొలాలు



పర్లాకిమిడిలో రోడ్డుపై నీరు చేరడంతో అవస్థలుపడుతున్న వాహనచోదకులు

పర్లాకిమిడి:పర్లాకిమిడి పట్టణంలో ఆదివారం రాత్రి కుండపోత వర్షం కురడంతో రోడ్లు జలమయమయ్యాయి. 5, 6వ వార్డుల్లో ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు అవస్థలకు గురయ్యారు. ఆదివారం రాత్రి ఎనిమిది గంటల నుంచి రెండున్నర గంటలపాటు ఏకధాటిగా కురిసిన వర్షానికి గొమ్మగెడ్డలో భారీగా నీరుచేరింది. దీంతో సీతసాగరం, రాణిపేట పంచాయతీల పరిధిలోగల పంటపొలాలు నీటమునిగాయి.దీంతో భారీగా నష్టం వాటిల్లే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

నిలిచిపోయిన రాకపోకలకు

పర్లాకిమిడిలో భారీవర్షానికి రోడ్డుపై నీరు పారడంతో పాతపట్నం, హిర మండలం వైపు రాకపోకలు నిలిచాయి.పలు పాఠశాలలు, ఆసుపత్రులకు ప్రధానరహదారి కావడంతో ప్రజలు వెళ్లేందుకు ఇబ్బందులకు గురయ్యారు.

కొట్టుకువచ్చిన మృతదేహం



భారీ వర్షానికి గుమ్మగెడ్డ, రాణిపేట గెడ్డలు పొంగిపొర్లడంతో గుర్తుతెలియని మృతిదేహం కొట్టుకొచ్చింది. ఈ మేరకు పర్లాకిమిడి పోలీసులు మృతదేహాన్ని బయటకు తీశారు. శవపంచనామా నిర్వహించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గెడ్డలో కొట్టుకువచ్చిన మృతదేహం

ఇంగ్లీష్‌పేట రహదారికి గండి

గుసాని సమితి పరిధిలో గల ఇంగ్లీష్‌పేట వద్ద గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారికి గండిపడింది. దీంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, పనులపై వెళ్లే ప్రజలు రాకపోకలకు అవస్థలు తప్పడం లేదని వాపోతున్నారు. తక్షణమే గండి పూడ్చాలని గ్రామస్థులు కోరుతున్నారు.



కొట్టుకుపోయిన రహదారి

పెద్దకర్మకు చెప్పేందుకు వెళ్లి వస్తూ...

- యువకుడి దుర్మరణం
- ఇద్దరికి గాయాలు
- పాతపనుకువలసలో విషాదఛాయలు

పొగిరి(రాజాంరూరల్)/సీతంపేట: రాజాం మండలంలోని పొగిరి సమీపంలో సోమవారం జరిగిన రోడ్డుప్రమాదంలో సీతంపేట మండలంలోని పాతపనుకువలస చెందిన ఆరిక కార్తీక్ (21) దుర్మరణం పాలయ్యాడు. ఈ ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసుల కథనం మేరకు...ద్విచక్రవాహనంపై పొందూరు వెళ్లి వస్తుండగా రాజాం వైపు నుంచి వెళ్తున్న బోలేరో వాహనం ఢీకొంది. దీంతో కార్తీక్ అక్కడికక్కడే మృతిచెందాడు. గాయపడిన చింతల రవి, అశోక్‌ను రాజాం సామాజిక ఆసుపత్రికి తరలించగా సూపరింటెండెంట్ ఎం.చంద్రశేఖర్‌నాయుడు పరీక్షలు జరిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొన్నారు.

వివాహమైన మూడు నెలలకే...

కార్తీక్‌కు మే నెలలో నిమ్మక ఆశతో వివాహం జరిగింది. వివాహం జరిగిన మూడు నెలలకే మృతిచెందడంతో బంధువులరోదనలు మిన్నంటాయి. తండ్రి ఆరిక చంద్రరావు సీతంపేట గిరిజన సంక్షేమశాఖ డీడీ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్నాడు. కాగా మృతదేహానికి శవపంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం రాజాం సామాజిక ఆసుపత్రికి తరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వాహనాన్ని తప్పించబోయి...

స్నేహితుడు చింతల రవి తండ్రి ఇటీవల మృతిచెందడంతో సెప్టెంబర్ మూడోతేదీన జరిగే పెద్దకర్మ కార్యక్రమానికి బంధువులకు చెప్పేందుకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బోలోరే వాహనం మరో వాహనాన్ని తప్పించబోయే సమయంలో ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొన్నట్లు చికిత్స పొందుతున్న రవి, అశోక్ తెలిపారు.



సంఘటన స్థలంలో కార్తీక్ మృతదేహం

మిన్నంటిన భార్య రోదన

కార్తీక్ మృతితో పాతపనుకువలసలో విషాదఛాయలు అలముకున్నాయి.తండ్రి చంద్రరావుకు కార్తీక్ చేదోడువాదోడుగా ఉండేవాడు. తల్లిదండ్రులు, బంధువులు, భార్య ఆశలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గతంలో కూడా కార్తీక్ ఓ సారి రోడ్డు ప్రమాదానికి గుర్రై బయటపడ్డాడని, ఇప్పుడు తమను, అనాథులుగా చేశాడని విలపిస్తున్నారు. కార్తీక్ భార్య ఆశ పాలకొండ ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తోంది. వివాహం జరిగిన కొద్దిరోజులకే భర్త మృతిచెందడంతో ఆమెను ఓదార్చడం ఎవరితరమూ కావడం లేదు.

భర్తను ఆస్పత్రికి తీసుకువెళ్తూ...

రోడ్డు ప్రమాదంలో భార్య మృతి

బూర్జ: మండలంలోని డొంకలపర్త పంచాయతీ ఎస్‌వీడీ కల్యాణమండపం సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చందక కళావతి (54) మృతి చెందింది. డొంకలపర్తకు చెందిన చందక సత్యానికి ఆరోగ్యం బాగోలేకపోవడంతో విశాఖపట్నంలోని ఆస్పత్రికి తీసుకువెళ్లేందుకు భార్య చందక కళావతి, కుమారుడు సింహాచలం పాలకొండ వెళ్లేందుకు సమాయత్తం అయ్యారు. ఆ క్రమంలో తండ్రి సత్యాన్ని ఆటోలో పంపించి తన తల్లి కళావతి, కుమారుడు సింహాచలం ద్విచక్రవాహనంపై వస్తున్న సమయంలో ఎస్‌వీడీ కల్యాణమండపం వద్ద పాలకొండ వైపు నుంచి వస్తున్న ఆటో ఢీకొంది.దీంతో కళావతి తలకు తీవ్ర గాయంకావడంతో చికిత్స నిమిత్తం పాలకొండ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రథమచికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. కళావతి మృతితో డొంకలపర్తలో విషాదఛాయలు అలుముకున్నాయి. భర్త సత్యం కొద్దిరోజులుగా అనారోగ్యం బాధపడుతుండడంతో కళావతి ఇంటిని నిర్వహిస్తోంది. కుమారుడు తవిటినాయుడు వికలాంగుడు కావడంతో ఆయన ఆలనాపాలనా తానే చూసుకునేది. చిన్న కుమారుడు సింహాచలం ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. కళావతి మృతితో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.ఈ మేరకుపోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వినాయక నిమజ్జనంలో అపశ్రుతి

● వంశధార ఎడమ కాలువలో పడి సుభలయి యువకుడి మృతి



మృతదేహం వద్ద రోదిస్తున్న భార్య,కుటుంబ సభ్యులు

హిరమండలం: హిరమండలం పంచాయతీ పరిధిలో గల సుభలయిలో వినాయక విగ్రహ నిమజ్జనోత్సవంలో అపశ్రుతి చోటుచేసుకుంది. వంశధార ఎడమ కాలువలో ప్రమాదవశాత్తూ కాలుజారిపడి యువకుడు దుర్మరణం పాలయ్యాడు. స్థానికుల కథనం మేరకు... సుభలయిలో యువకులు ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాన్ని వంశధార ఎడమ కాలువలో ఆదివారం నిమజ్జనం చేయడానికి నిర్ణయించారు. మహిళలు, పిల్లలు గట్టుపై ఉండిపోగా..యువకులు సోమేష్, పాపారావు విగ్రహం పట్టుకొని కాలువలో దిగారు. అప్పటికే కాలువలో 1200 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. నీటి ఉధృతికి పట్టుతప్పి పడిపోతున్న సమయంలో అష్టకష్టాలుపడి వారిద్దరూ ఒడ్డుకుచేరారు.అప్పటికే వారిని అనుసరిస్తున్న వెంకటేష్(32) కనిపించకుండా పోయాడు. నిల్చున్న చోట గట్టుపై నాచు ఉండడంతో ప్రమాదవశాత్తూ కాలుజారి పడి ఉంటాడని అనుమానించి కాలువలో వెతకడం ప్రారంభించారు. బంధువులు, కుటుంబసభ్యులు అర్ధరాత్రి వరకూ వెతికినా ఆచూకీ కానరాలేదు.అప్పటికే భారీ వర్షం కురుస్తుండడం, చీకటిపడడంతో వెతుకులాట నిలిపివేశారు. సోమవారం ఉదయం ఎస్ఐ వెంకటేశ్వరరావు స్థానిక జాలర్ల సాయంతో వెతకారు. సమీపంలోని భగీరథపురం వంతెన వద్ద కాలువలో వెంకటేష్ మృతదేహం స్థానికులకు కనిపించింది.వారు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ వెంకటేశ్వరరావు సిబ్బందితో అక్కడకు చేరుకొని మృతదేహాన్ని బయటకు తీశారు. వెంకటేష్‌కు భార్య విజయలక్ష్మి, మూడేళ్ల కుమారుడు వరుణ్‌తేజ్, ఏడాదిన్నర కుమార్తె జ్యోష్న ఉన్నారు. బాధిత కుటుంబాన్ని వంశధార ఈఈ సీతారాంనాయుడు, ఇతర సిబ్బంది పరామర్శించారు. భార్య విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు ఎస్ఐ వెంకటేశ్వరరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

వంశధార కట్టడాల విభాగంలో పనిచేస్తూ....

వంశధార కట్టడాల విభాగంలో వెంకటేష్ పనిచేస్తున్నాడు. తండ్రి రాజారావు రెండేళ్ల కిందట అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన వంశధార ప్రాజెక్టులో ఉద్యోగి కావడంతో కారుణ్య నియామకం కింద కుమారుడు వెంకటేష్‌కు ఉద్యోగంఇచ్చారు. దీంతో వృద్ధురాలైన తల్లి, భార్య,పిల్లలతో జీవిస్తున్నాడు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న వెంకటేష్ మృతితో వారు రోదిస్తున్నారు.స్థానికంగా వెంకటేష్ మంచి వ్యక్తిగా గుర్తింపుపొందడంతోపాటు అందరితో స్నేహంగా ఉండేవాడని పలువురు చెబుతున్నారు. అంతిమయాత్రలో స్నేహితులు పాల్గొని అనుబం ధాన్ని గుర్తుచేసుకొని కన్నీరుమున్నీరవుతున్నారు.

వినతుల వెల్లువ

● గ్రీవెన్స్‌కు పోటెత్తిన అర్జీదారులు
● పింఛన్లు, భూ సమస్యలపై అధిక ఫిర్యాదులు




సమస్యలు వింటున్న అధికారులు, బారులు తీరిన అర్జీదారులు

(కలెక్టరేట్)

కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధరబాబు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ విభాగానికి వినతులు వెల్లువెత్తాయి. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో అర్జీదారులు వచ్చి సమస్యలపై ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా పింఛన్లు, ఇళ్లు మంజూరు చేయాలని, భూ సమస్యలు పరిష్కరించాలని ఎక్కువమంది వినతిపత్రాలు అందజేశారు. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సైతం లెక్కచేయకుండా ఫిర్యాదుదారులు గ్రీవెన్స్‌కు వచ్చారు. నేరుగా గ్రామాల నుంచి ఆటోలపై వచ్చి వినతిపత్రాలు అందజేశారు.

●ఎచ్చెర్ల మండలం ధర్మవరం గ్రామంలోని సుమారు 150 హెక్టార్ల అటవీశాఖ భూమిని కొవ్వాడ నిర్వాసితుల ఇళ్ల కోసం కేటాయించవద్దని జేసీకి ధర్మవరం గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. 20 ఏళ్ల నుంచి 300 కుటుంబాలు ఈ భూమిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నామని, ఇప్పుడీ భూములను కొవ్వాడ నిర్వాసితులకు అప్పగిస్తే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా వన సంవరక్షణ సమితి సంఘ నాయకులు అసిరినాయుడు, ఎండ రాంబాబు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ● జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో గతంలో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పద్ధతిపై తీసుకున్న స్టాఫ్ నర్సులను రెగ్యూలర్ చేయాలని వై.సింహాచలం, లీలాగాయత్రి, పూల కుమారి వినతిపత్రం అందించారు. ● తన భర్త కుందు పోలీసు ఈనెల 26న చేపల వేటకు వెళ్లి సముద్రంలో గల్లంతు అయ్యారని, తనకు ఇద్దరు పిల్లలు ఉన్నందున ప్రభుత్వం చంద్రన్న బీమా మంజూరు చేయాలని ఎచ్చెర్ల మండలం బుడగడ్ల పాలెంకు చెందిన భారతి కోరింది. ● కులాంతర వివాహం చేసుకున్న తనకు ప్రభుత్వం అందించే పారితోషకాన్ని వెంటనే ఇవ్వాలని పొంతూరుకు చెందిన కె.సింహాచలం కోరాడు. ● సోంపేట మండలం బారువ సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహంలో ఆరేళ్లుగా పనిచేస్తున్న వార్డెన్ బి.రవికుమార్‌ను బదిలీ చేయవద్దని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు విన్నవించారు. ● దివ్యాంగుల కోటా నుంచి ఉద్యోగావకాశం కల్పించాలని సీతంపేట మండలం పులిపుట్టి గ్రామానికి చెందిన నిమ్మల గణేష్ కోరాడు ● తమ భూమిని వేరేవారు ఆక్రమించుకున్నారని సారవకోట మండలం కొమ్ముసరియాపల్లికి చెందిన వి.గురయ్య, సంతకవిటి మండలం సిరిపురానికి కె.సూర్యనారాయణ ఫిర్యాదు చేశారు. ● తనకు కేటాయించిన ప్రభుత్వ భూమిని అధికారులు మరొకరికి ఇచ్చారని శ్రీకాకుళం రూరల్ మండలం పెద్దపాడుకు బి.అప్పన్న ఫిర్యాదు చేశాడు. ● దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని పోలాకి మండలం దీర్గానికి చెందిన పి.కృష్ణ, తాను నిరుపేదనని ప్రభుత్వం జీవనోపాధి కల్పించాలని నరసన్నపేట మండలం కరజాడ గ్రామానికి చెందిన ఎ.శరణ్య వినతిపత్రాలు అందజేశారు. ● వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని రేగిడి మండలం ఉంగరాడకు చెందిన బి.శ్రీరాములు, గార మండలం ఆడవరం గ్రామానికి చెందిన ఎ.అప్పయ్య కోరారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ జీసీ కిషోర్‌కుమార్, జడ్పీ సీఈవో బి.నగేష్, సాక్షరభారత్ ఉపసంచాలకుడు జి.కృష్ణారావు, పశుసంవర్ధకశాఖ అధికారి వెంకటేశ్వర్లు, అదనపు వైద్యఆరోగ్యశాఖ అధికారి వై.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన నిర్వహకుల ధర్నా

మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ బాధ్యతలను ఇస్కాన్, అక్షయపాత్ర, నాందీ, తదితర ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలని చూస్తే సహించేది లేదని ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథక కార్మిక సంఘ నాయకులు హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కేంద్రీకృత వంటశాలల పేరుతో ప్రైవేటు సంస్థలకు మధ్యాహ్న భోజన పథకాన్ని అప్పగిస్తే వేలాది మంది వంట ఏజెన్సీలు రోడ్డునపడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానాన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. అనంతరం



గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కె.మురళీధరరావు, సంఘ నాయకులు ఆర్.నత్యానారాయణ, పి. ప్రభావతి, కె.లక్ష్మణ కుమార్, అధిక సంఖ్యలో భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.

డయల్ యువర్ కలెక్టర్‌కు 17 వినతులు

కలెక్టరేట్: డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి 17 వినతులు అందాయి. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్-2 పి.రజనీకాంతరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ● 2015-16 సంవత్సరానికి సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ మొత్తం తన బ్యాంకుఖాతాలో జమకాలేదని గార మండలం గొర్లెవానిపేట నుంచి బి.ఆదినారాయణ ఫోన్‌లో ఫిర్యాదు చేశాడు. ● వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని పాలకొండ నగరపంచాయతీ 14వ వార్డుకు చెందిన పి.దుర్గారావు, ఇచ్ఛాపురం నుంచి పద్మనాభ బెహరా కోరారు. ● తమ గ్రామంలోని చౌదరి దయానిధి చెరువు ఆక్రమణలు తొలగించాలని నరసన్నపేట మండలం పొత్తడకు నుంచి పి.వెంకటేశ్వరరావు ఫోన్ చేశాడు. ●రూ.3లక్షలతో చేపట్టిన నీరు-చెట్టు పనులు అధ్వానంగా ఉన్నాయని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పాలకొండ మండలం టీడీ పారాపురం నుంచి పి.చంద్రశే కోరాడు. ● శ్రీకాకుళం నుంచి ఎస్.ఉమామహేశ్వరి ఫోన్ చేసి మెప్మా నుంచి తనకు రావాల్సిన సొమ్ము ఇంతవరకు చెల్లించలేదని తెలిపారు. ● జిల్లాలోని ఆదర్శ పాఠశాలల్లో వార్డెన్ పోస్టులకు సంబంధించి 600 మంది దరఖాస్తు చేసుకున్నారని, అయితే, సమాచారం ఇ వ్వకుండా పరీక్షలు నిర్వహించిన వారిపై చ ర్యలు తీసుకోవాలని నరసన్నపేట మండలం నుంచి జి.మన్మథరావు ఫిర్యాదు చేశాడు. ● యువభారత్ ఆర్గనైజేషన్ ద్వారా ఎస్సీ, ఎస్టీ కులాలకు కేటాయించిన స్థలాలను ఆక్రమించుకొని విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని లావేరు మండలం కుంకాంకు చెందిన డి.హరికృష్ణ కోరాడు. ● తగాదాల్లో ఉన్న భూమిని ప్లాట్లు కింద చేసి కొందరు విక్రయిస్తున్నారని వజ్రపుకొత్తూరు మండలం అక్కుపల్లికి చెందిన కె.ధవలేశ్వరరావు ఫిర్యాదు చేశాడు. ● తమ పంచాయతీలో ఎంపీడీవో, గ్రామకార్యదర్శి కలిసి అనర్హులకు పింఛన్లు మంజూరు చేస్తున్నారని సంతకవిటి మం డ లం జీఎస్‌పురానికి చెందిన ఎం.చందు, తన తల్లికి అన్ని అర్హతలు ఉన్నా పింఛన్ మంజూరు చేయడం లేదని వీరఘట్టం మండలం చలివేంద్రం గ్రామానికి చెందిన జి.వెంకటరత్నం ఫిర్యాదు చేశారు. ● తన భూమి సర్వేనెంబర్లపై వేరేవారికి అధికారులు పట్టాదారు పాస్‌పుస్తకం మంజూరు చేశారని గార మండలం వాడాడకు చెందిన డి.భాస్కరరావు, తమ గ్రామంలో వీధిదీపాలు వెలగడం లేదని కోటబొమ్మాళి మండలం మూలపేట నుంచి ఎం.వెంకటేష్ ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. ● కిమిడి వారణాసి రోడ్డుపై పాడైన కల్వర్టులు, పైప్‌లైన్లను బాగు చేయాలని కొత్తూరు మండలం బలదకు చెందిన ఐ.ప్రభాకరరావు, రెండేళ్లవుతున్నా రుణమాఫీ నగదు తన బ్యాంకు ఖాతాలో జమకాలేదని, వెంటనే రుణమాఫీ వచ్చేలా చూడాలని పోలాకి మండలం సన్యాసిరావులపేటకు చెందిన ఎం.శ్రీనివాసరావు కోరారు. ● సంతకవిటి మండలం జీఎస్‌పురం నుంచి ఎల్.విశ్వనాథం ఫోన్ చేసి.. తమ గ్రామంలో సుమారు 75 మంది మరణించినా ఓటర్ జాబితా నుంచి వారిపేర్లు తొలగించలేదని ఫిర్యాదు చేశాడు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కిషోర్‌కుమార్, జడ్పీ సీఈవో బి.నగేష్, వ్యవసాయశాఖ జేడీ జి.రామారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కేవీ ఆదిత్యలక్ష్మి, జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి జి.సూర్యారావు, ఐటీడీఏ పీడీ కె.లీలావతి, ఆర్టీసీ పీఆర్వో బీఎల్‌పీ రావు తదితరులు పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న జేసీ-2



హాజరైన అధికారులు

19 మంది స్కూల్ అసిస్టెంట్లకు
హెచ్‌ఎంలుగా పదోన్నతి



డీఈవో ప్రభాకర్ నుంచి పదోన్నతి పత్రాలు పొందుతున్న హెచ్‌ఎంలు

(శ్రీకాకుళం సిటీ)

జిల్లాలో వివిధ ప్రాంతాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు ప్రధానోపాధ్యాయుల పదోన్నతి కౌన్సెలింగ్ సోమవారం జిల్లావిద్యాశాఖాధికారి కార్యాలయంలో నిర్వహించారు. డీఈవో ఆబోతుల ప్రభాకర్ కౌన్సెలింగ్ చేపట్టి పదోన్నతి పొందినవారికి వారు కోరుకున్న పాఠశాలలను కేటాయించారు. ఇదిలా ఉండగా పదోన్నతుల పొందిన జె.రామరాజు, వై.రమణ , కె.కృష్ణారావు వారు కోరుకున్న స్థానాలు లభించకపోవడంతో హెచ్‌ఎంల పదోన్నతి నుంచి వైదొలిగారు. అలాగే బి.ఆనందరావు అనే ఉపాధ్యాయుడు దృష్టిలోపంతో ఉండగా సంబంధిత ధృవపత్రం సమర్పించకపోవడంతో అతనిని వెనక్కి పంపారు. డీఈవోతోపాటు శ్రీకా కుళం ఉపవిద్యాశాఖాధికారి వీఎస్ సుబ్బారావు, డీఈవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన వారి వివరాలు

- బి.యరకయ్య - నవగాం
- పి.జానకిరామయ్య - కర్తలపాలెం
- టి.అప్పలస్వామి-బేసిరామచంద్రపురం
- జి. రేణుకాదేవి - పాలకొండ
- కె.తిరుమలదేవి - పెద్దకొజ్జిరియా
- సీహెచ్ మురళీకృష్ణ - కుసుంపురం
- టి.ఖగేశ్వరరావు - బీజీపుట్టుగ
- ఎస్.సత్యానందరావు - జగతి
- డి.రమణమూర్తి - పొత్రఖండ
- ఎస్.రాజేశ్వరి- డీజీ పుట్టుగ
- పీవీ రమణమూర్తి - కృష్ణాపురం
- పి.వెంకటనారాయణమూర్తి - బిర్లంగి
- ఎ.చిరంజీవరావు - కె.శాసనం
- ఆర్.గోవిందరావు - మాణిక్యపురం
- జి.కుమారస్వామి- డోలగోవిందపురం

మంత్రి అచ్చెన్నను అభినందించిన సీఎం

● చంద్రబాబు నివాసంలో నంద్యాల విజయోత్సవాలు



అచ్చెన్నకు కేక్ తినిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

(శ్రీకాకుళం సిటీ/టెక్కలి)

నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ ఘన విజయం సాధించడంతో విజయవాడ సమీపంలోని ఉండవల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసం వద్ద విజయోత్సవాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు రవాణాశాఖామంత్రి, కర్నూలు జిల్లా ఇన్‌చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును ప్రత్యేకంగా అభినందించారు. నంద్యాల ఎన్నికల్లో విజయానికి కృషి చేసిన అచ్చెన్నకు స్వయంగా కేక్ తినిపించి ఆనందాన్ని పంచుకున్నారు. ఎన్నికల్లో అద్భుతంగా పార్టీ శ్రేణులను ముందుకు నడిపించినందుకు అభినందనలు తెలిపారు. మంత్రులు నారాయణ, సోమిరెడ్డి సమక్షంలో ఈ వేడుకలు జరిగాయి.

బారువ స్టేషన్‌లో నిలిచిన 'కోణార్క్'

● రెండు గంటల తరువాత పయనం

కొర్లాం (సోంపేట) : బారువ (కొర్లాం) రైల్వేస్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రెండుగంటల పాటు నిలిచిపోయింది. భువనేశ్వనుంచి ముంబాయి కోణార్క్ ఎక్స్‌ప్రెస్ బారువ రైల్వేస్టేషన్‌కు సాయంత్రం 6.52 గంటలకు చేరుకుంది. అయితే, ఇదే ట్రాక్‌లో ఇచ్ఛాపురం నుంచి పలాస వెళ్తున్న గూడ్స్ రైలు ఇంజిన్ బారువ, మందస మధ్యలో పాడైంది. దీంతో కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను బారువ స్టేషన్‌లో నిలుపుదల చేశారు. గూడ్స్ ఇంజిన్‌ను బరంపురం నుంచి తెప్పించి దానిని తరలించిన అనంతరం రాత్రి 9 గంటలకు కోణార్క్ బయలుదేరింది. దీంతో రెండు గంటలపాటు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి.



బారువ స్టేషన్‌లో ఆగిపోయిన రైలు



హుస్సేనుపురం - నీలంపేట మధ్య కూలిన కల్వర్టుతో ఛిద్రమైన రహదారి



పంటపొలాల్లో ఇసుకమేటలు



గుమ్మగెడ్డపొంగి వంతెన పైనుంచి వరద నీరు ప్రవహిస్తున్న దృశ్యం



ముంపునకు గురైన పొలాలను పరిశీలిస్తున్న ఏవో



పాతపట్నం : ఉధృతంగా ప్రవహిస్తున్న గుమ్మగెడ్డ

కుండపోత..

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మూడు రోజులుగా జిల్లాలో కుండపోత వర్షాలు కురిస్తున్నాయి.. వాగులు, వంకలు, గెడ్డలు, చెరువులు వరదనీటితో ఉగ్రరూపం దాల్చాయి.. అనేక ప్రాంతాల్లో వంతెనలు, రోడ్లు కొట్టుకుపోయాయి. గెడ్లకు గండ్లు పడ్డాయి.. సమీప పంటపొలాలు నీటమునిగాయి.. అనేక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.. ఫలితంగా వివిధ గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి.. గెడ్డలు పొంగిపొర్లుతుండడంతో నాగావళి నదిలో నీటి ప్రవాహం పెరిగింది. దీంతో నదీ పరివాహక ప్రాంత ప్రజలు భయాందోళన చెందుతున్నారు.. రెవెన్యూ అధికారులు ప్రజలకు అప్రమత్తంగా చేస్తున్నారు..

● పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు ● కోతకు గురైన గెడ్డలు, చెరువులు
● నీట మునిగిన పంటపొలాలు ● జలమయమైన పట్టణాలు, గ్రామాలు
● రోడ్లపై వరద నీరు ● భీతిల్లుతున్న ప్రజలు ● అప్రమత్తమైన రెవెన్యూ అధికారులు

(పాలకొండ టౌన్/వీరఘట్టాం)

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు డివిజన్‌లోని సీతంపేట, వీరఘట్టం, పాలకొండ, బూర్జ, రేగిడి ఆమదాలవలస తదితర మండలాల్లో ఎడతెరిపి లేని వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో అధిక వర్షపాతం నమోదు కావడంతో కొండలు, వాగులు, గెడ్డలు ఉగ్రరూపం దాల్చడంతో వంతెనలు, రోడ్లు కొట్టుకుపోయాయి. పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. సమీప పంటపొలాలు నీటమునిగాయి. ఈ ఉధృతికి నాట్లు కొట్టుకుపోవడంతో పాటు కుళ్లిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందతున్నారు. గెడ్డలు పొంగిపొర్లుతుండడంతో నాగావళి నదిలో నీటి ప్రవాహం పెరిగింది. సుమారు పదివేల ఎకరాలు ముంపుబారిన పడినట్టు రెవెన్యూ అధికారులు అంచనా వేస్తున్నారు.

గెడ్డలు, చెరువులకు గండ్లు

డివిజన్‌లో గెడ్డలు, చెరువుల్లో వరద నీరు చేరడంతో పలు ప్రాంతాల్లో గండ్లు పడ్డాయి. దీంతో మట్టికట్టలు కొట్టుకుపోయి వరదనీరంతా పంటపొలాల్లోకి చేరి ఇసుకమేటలు వేశాయి. పాలకొండ మండలం వీపీరాజుపేట వద్ద జంపరకోట గెడ్డ మూడుచోట్ల గండిపడింది. వీరఘట్టం మండలంలో కుంబిడిగెడ్డ, ఒట్టిగెడ్డలు పొంగిపొర్లుతున్నాయి. అలాగే ఒట్టిగెడ్డ వరద నీరు నడుకూరు గ్రామంలోని దిగువ ప్రాంతాల పొలాల్లోకి ప్రవహించడంతో రైతులు కొంతమేర పంటనష్టాలకు గురయ్యారు. అలాగే నాగావళి నది నీటిమట్టం కూడా పెరగడంతో తీర ప్రాంతాల ప్రజలు ఆందోళనకు గురయ్యారు. సోమవారం ముంపు ప్రాంతాలను తహసీల్దార్ ఎంవీ రమణ పరిశీలించారు. తీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చూసించారు. పాలకొండ మండలంలో రావాడగెడ్డ, ఓనిగెడ్డ, తంపరగెడ్డ, జంపరకోట గెడ్డలు ఉగ్రరూపం దాల్చాయి. సీతంపేట మండలంలో కుసిమిగెడ్డ, గొయిదిగెడ్డ, వాబ గెడ్డ, చంద్రగెడ్డల్లో భారీగా వరదనీరు చేరింది. బూర్జ మండలంలో సాయన్నగెడ్డ, ఓనిగెడ్డ, రెల్లిగెడ్డ, గజిలిగెడ్డలు ఉప్పొంగాయి. పలు మండలాల్లో చెరువులకు గండ్లు పడ్డాయి. వీటిని పూడ్చేపనిలో రైతులు నిమగ్నమవుతున్నారు.



జంపరకోటగెడ్డ కోతకు గురైన ప్రాంతాన్ని చూపిస్తున్నరైతులు



అంతరాష్ట్ర రహదారిపై నీటి ప్రవాహం

రహదారుపై వరదనీరు..

పాలకొండ - పార్వతీపురం మీదుగా ఒడిశాకు వెళ్లే అంతరాష్ట్ర రహదారిపై వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద నీరు నదిలో కలిసే క్రమంలో గెడ్డలు పోటెత్తడంతో వంతెనల పక్క నుంచి ప్రధాన రహదారులపై నీరు ప్రవహిస్తోంది. ఫలితంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాలకొండ మండలం వీపీరాజుపేట జంక్షన్ నుంచి తంపటాపల్లి వరకు మూడుచోట్ల ప్రధాన రహదారిపై వరద నీరు ప్రవహిస్తుండటంతో రెండు రోజులుగా రాకపోకలు స్తంభించిపోయాయి. దీంతో రోడ్లు కోతకు గురవుతున్నాయి.

జలదిగ్బంధంలో.. పాతపట్నం

పాతపట్నం: మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణంతో పాటు అనేక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. గుమ్మగెడ్డ, పొగడవిల్లి గెడ్డలు ఉగ్ర రూపం దాల్చడంతో పలుచోట్ల రోడ్లు గండ్లు పడ్డాయి. సమీప పంట పొలాలు నీట మునిగాయి. సీది వంతెన పైనుండి నీరు ప్రవహిస్తుండంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో పాఠశాలలు మూతపడ్డాయి. గుమ్మగెడ్డ, పొగడివిల్లి గెడ్డలు ఉధృతంగా ప్రవహిస్తుండంతో సమీప పంటపొలాల్లో వరినాట్లుకొట్టుకు పోయాయని రైతులు వాపోతున్నారు. దీంతో ప్రజల్లో భయాందోళన మొదలైంది.

జంటపట్టణాలు జలమయం



కంబిరిగాం రహదారి ర్యాంప్‌పై నుంచి ఉధృతంగా ప్రవహిస్తున్న వరద నీరు

పలాస: రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పలాస-కాశీబుగ్గ జంటపట్టణాలు జలమయమయ్యాయి. చెరువులతో పాటు, దేశబట్టి, వరహాలగెడ్డ నీరు ప్రమాదస్థాయికి మించి ప్రవహిస్తుండడంతో సమీప పంట పొలాలన్ని నీటమునిగాయి. వరహాలుగెడ్డ ఉధృత వల్ల కంబిరిగాం రోడ్ కమ్ ర్యాంపు పైనుంచి 3 అడుగుల మేర నీరు ప్రవహిస్తుండడంతో 3 పంచాయతీలకు రాకపోకలు నిలిచిపోయాయి. సోమవారం ఉదయం 9 గంటల నుంచి ఎడతెరిపి లేకుండా సాయంత్రం వరకు కురిసిన వర్షానికి వరహాలుగెడ్డ రిజర్వాయర్ పరుపు మీద నుంచి అడుగు మేర నీరు ప్రవహిస్తోంది. గెడ్డలపై ఉన్న వంతెనలు కొట్టుకుపోయాయి. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. గత ఐదేళ్లలో ఇంతస్థాయిలో వర్షాలు కురవడం ఇదే మొదటిసారి కావడం విశేషం. నీరు-చెట్టులో భాగంగా చెరువులు లోతు చేయడంతో నీరు నిండా ఉండడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. సోమవారం సాయంత్రం టెక్కలి ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కళ్యాణచక్రవర్తి ముంపు ప్రాంతాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీటి ఉధృతి తగ్గేవరకు రాకపోకలు నిలిపివేయాలని ఆదేశించారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాలలోకి చేరిన వర్షపునీరు

టెక్కలిలో వరద బీభత్సం

టెక్కలి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఆదివారం నుంచి సోమవారం వరకు భారీ వర్షాలు కురిశాయి. మండలంలో గల భీంపురంగెడ్డ, దుర్గగెడ్డ, మాలపేట గెడ్డ, బొప్పాయిపురం గెడ్డ, గంగన్నపేట గెడ్డలు పొంగిపొర్లాయి. ఫలితంగా వరదనీరుతో సమీప పంటపొలాలతో కొల్లివలస, నర్సింగపల్లి, లక్ష్మింపురం, నీలాపురం, గూడేం తదితర గ్రామాలు ముంపునకు గురయ్యాయి. కొల్లివలస గ్రామానికి చెందిన వజ్జిల ప్రభావతి వంటగది, పట్టణంలోని మెట్టవీధికి చెందిన పోలాకి పున్నమ్మ ఇంటిగోడలు కూలిపోయాయి. నౌపడా-మెళియాపుట్టి రోడ్డులో డమర, కిట్టాలపాడు మధ్యలో, గూడేం, డమర మధ్యలో వరదనీరు రోడ్డెక్కింది. ఆర్డీవో, రెవెన్యూ సిబ్బంది ఆయా ప్రాంతాలను సందర్శించి వివరాలు నమోదు చేశారు. అన్ని మండల కేంద్రాల్లోనూ కంట్రోల్‌రూంలు ఏర్పాటు చేసి అధికారులతో ఆర్డీవో సమీక్షిస్తున్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా మత్స్యకార గ్రామాల్లో దండోరా వేశారు.



చెరువును తలపిస్తున్న పంటపొలాలు



నౌపడ-మెళియాపుట్టి రోడ్డుపై ప్రవహిస్తున్న వరదనీరు



కొల్లివలసలో కూలిన వంటగది గోడ

వలసలు నివారించేందుకు ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. కేవలం పనులు కల్పించడమే కాకుండా ప్రజలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు... గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ఈ పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. అంత వరకూ బాగానే ఉన్నా... పథకంపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపించింది.. నిధులు ఇష్టానుసారంగా ఖర్చుచేయడం.... లెక్కకు కానరాకపోవడంతో పథకం పక్కదారి పట్టింది. దీన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ రికార్డులన్నింటినీ పక్కాగా నిర్వహించేలా... ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవంటూ ఉత్తర్వులు జారీ చేసింది.



ఇక లెక్క.. పక్కా

- ఉపాధి హామీలో అక్రమాలకు చెక్
- గ్రామ, మండల స్థాయిలో ప్రత్యేక రిజిస్టర్లు
- పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలే బాధ్యులు
- పరిశీలనకు రానున్న కేంద్ర బృందాలు
- 38 మండలాలకు లింక్ అధికారుల నియామకం



ఉపాధి హామీలో భాగంగా మొక్కలు నాటుతున్న దృశ్యం (ఫైల్)

(శ్రీకాకుళం సిటీ)

ఉపాధి హామీ పథకానికి ఏటా ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నా అందులో పారదర్శకత, పర్యవేక్షణ లోపించింది. ఏటా మండల స్థాయిలో జరిగే సామాజిక తనిఖీల్లో రూ.కోట్లలో అవినీతి బయటపడుతూనే ఉంది. ఈ తనిఖీల్లో బయటకు రాని అవినీతి కూడా అంతే ఉంది. పథకంపై పక్కా నిర్వహణ కరువవడంతో పెద్ద ఎత్తున నిధులు వృధా అవుతున్నాయి. మరోపక్క అధికారులు సైతం చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారు. జిల్లాలో ఎంపీడీవోలు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టకుండానే రికార్డుల్లో సంతకాలకే పరిమితమవుతున్నారన్న విమర్శలున్నాయి. ఇక నుంచి వీటన్నింటికీ స్వస్తి పలికి ఉపాధి వివరాలను గ్రామ, మండలస్థాయిలో తప్పనిసరిగా రికార్డులు నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఆదేశాల నేపథ్యంలో ఉపాధి పనులను పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాల్సి ఉంటుంది.

● గ్రామస్థాయిలో ఏడు రికార్డులు....

గ్రామాల్లో ఇప్పటి వరకూ నిర్వహించిన ఉపాధి పనుల వివరాలకు సంబంధించిన ప్రత్యేక రిజిస్టర్లు తయారు చేయడంలో ఉపాధి సిబ్బంది ప్రస్తుతం నిమగ్నమయ్యారు. కేంద్ర ప్రభుత్వ బృందాలు త్వరలో జిల్లాలో చేపట్టిన పనులను పరిశీలనకు వస్తున్నట్టు సమాచారం. దీంతో ఉపాధి సిబ్బంది రాత్రిపగలు దస్త్రాల తయారీలో తలమునకలయ్యారు. గ్రామాల్లో చేపట్టిన పనులు, చేపట్టబోయే పనులకు సంబంధించి ఏడు రిజిస్టర్లు విధిగా నిర్వహించాలని మార్గదర్శకాలు స్పష్టం చేస్తున్నాయి. పంచాయతీ కార్యదర్శి సమక్షంలో వీటిని నిర్వహించాల్సి ఉంది. ఇందులో క్షేత్రసహాయకుడు పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహించేలా ఆదేశాలు వచ్చాయి. ఇప్పటికే ఆయా క్లస్టర్ల పరిధిలో ఏపీడీలు ఎంపీడీవోలతో సమావేశమై రికార్డులు రూపొందిస్తున్నారు.

జిల్లాలో ఉపాధి హామీ పథకం స్థితిగతులు

అమలవుతున్న మొత్తం పంచాయతీలు	: 1099
అమలవుతున్న మొత్తం గ్రామాలు	: 4360
నమోదైన జాబ్ కార్డులు	: 5,62,252
యాక్టివ్‌లో ఉన్న జాబ్‌కార్డులు	: 3,46,267
నమోదైన వేతనదారులు	: 7,45,518
యాక్టివ్‌లో ఉన్న వేతనదారులు	: 5,29, 061
నమోదైన శ్రమశక్తి సంఘాలు	: 42,496
యాక్టివ్‌లో ఉన్న సంఘాలు	: 39,054
వేతనం చెల్లించిన మొత్తం	: రూ.220 కోట్లు
కాంపొనెంట్	: రూ.41 కోట్లు
ఇంకా ఈ సంవత్సరంలో ఖర్చు చేసేందుకు అందుబాటులో ఉన్న మొత్తం	: రూ.108 కోట్లు

● ఫిర్యాదులపై ప్రత్యేక రిజిస్టర్...

ఉపాధి పనులపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తుంటాయి. ఉపాధి కూలీలకు వేతనాలు రావడం లేదని, కొలతలు సక్రమంగా లేవని, మస్తర్లు సరిగా వేయడం లేదని, పనిచేసే స్థలంలో సదుపాయాలు కల్పించడం లేదన్న సమస్యలను పలువురు విన్నవిస్తుంటారు. దీనికి తోడు ఫీల్డ్ అసిస్టెంట్ల అక్రమాలు, మస్తర్ల మాయాజాలంపై పలు ఆరోపణలు వస్తుంటాయి. వీటిపై అధికారులు విచారణ చేసి ఏ చర్యలు తీసుకున్నారో వాటి వివరాలను తెలియజేసేలా ప్రత్యేక రిజిస్టర్‌ను నిర్వహించాల్సి ఉంటుంది. ఉపాధి హామీకి సంబంధించి ఏ పని చేపట్టినా పంచాయతీ కార్యదర్శికి తెలపాల్సి ఉంది. పథకంలో ఎలాంటి లోపాలు చోటుచేసుకున్నా కార్యదర్శులు, ఎంపీడీవోలనే బాధ్యులను చేయనున్నారు.

● నమోదు ఇలా....

కూలీల నివేదికను తయారు చేయాలి. పనికి సంబంధించి ఫోటోతో పాటు పూర్తి వివరాలు నమోదు చేయాలి. పని ప్రతిపాదనలతో మొదలుకొని అంచనా, ఆమోదం, మార్పులు, చేర్పులు, ఎంతమంది కూలీలు పాల్గొన్నారు, చేసిన ఖర్చు, పనులు చేపట్టిన తేదీలు, ఎవరు పర్యవేక్షించారు వంటి వివరాలు పుస్తకాల్లో నమోదు చేసి వాటిని కంప్యూటరీకరించాలి. జాబ్‌కార్డుదారుల వివరాలతో పాటు వారు ఏయే పనులు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారో వివరాలు ఉండాలి. మండల స్థాయి రిజిస్టర్లను ఎంపీడీవోల ఆధ్వర్యంలో నిర్వహించాలి. వేతనదారుల హాజరు, వేతనాల చెల్లింపులు, పనుల నాణ్యతా వివరాలతో పాటు గ్రామసభల్లో లేవనెత్తిన అంశాలను ఇందులో పొందుపరచాలి. ఈ రికార్డులను మూడు నెలలకొకసారి ఉన్నతాధికారులు పర్యవేక్షించాలి.

● 38 మండలాలకు లింక్ అధికారులు

రికార్డుల నిర్వహణ, నూతన విధానాలు అమలు చేసేందుకు మండలానికి ఒకరిని ఉపాధి హామీలో వివిధ హోదాల్లో పని చేస్తున్న అధికారులను 38 మండలాలకు లింక్ అధికారులుగా నియమించారు. పంచాయతీ స్థాయిలో ఏ రిజిస్టర్ ఎవరు నిర్వహించాలో, అడ్వాన్స్‌గా ఇచ్చిన పనుల నిధులను వీరే నిర్ణయిస్తారు. ప్రతి బుధవారం తమకు కేటాయించిన మండలాల్లో రోజంతా అక్కడే ఉండి పనులపై సమగ్రంగా పరిశీలించాల్సి ఉంటుంది. దీని కోసం శని, ఆది, సోమవారాల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.

ఉపాధి పనుల్లో పారదర్శకత..

ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత పెంచేందుకు రిజిస్టర్ల నిర్వహణ, పర్యవేక్షణ పెంపు వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. ఈ క్రమంలోనే గ్రామ, మండల స్థాయి రిజిస్టర్లను తయారు చేస్తున్నాం. ఉపాధి పనుల్లో ఈ కొత్త విధానం వల్ల పనులు పక్కాగా జరగడంతో పాటు వేతనదారులకు న్యాయం చేకూరుతుంది. నిధులు పక్కదారి పట్టే అవకాశం లేదు.

హెచ్.కూర్మారావు,
పథక సంచాలకుడు,
జిల్లా నీటి యాజమాన్య సంస్థ

క్రీడాపోటీలకు... వరుణుడి దెబ్బ

- మూడు కబడ్డీ మ్యాచ్‌లే నిర్వహణ
- నేడు మిగతా పోటీలు



క్రీడాకారుల నిష్క్రమణ ఇలా...



వర్షానికి తడవకుండా ఫ్లెక్సీ రక్షణగా

శ్రీకాకుళం సిటీ : జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న వివిధ రకాల జిల్లాస్థాయి క్రీడాపోటీలకు వరుణిడి దెబ్బ తగిలింది. స్థానిక కోడిరామ్మూర్తి స్టేడియంలో సోమవారం బాలబాలికల కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించాల్సి ఉంది. జిల్లా నలుమూలల నుంచి 250మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఎడతెరిపిలేని వర్షం కారణంగా మ్యాచ్‌ల నిర్వహణ సాధ్యం కాలేదు. కేవలం మూడు బాలుర కబడ్డీ పోటీలే నిర్వహించారు. మిగిలిన పోటీలన్నీ మంగళవారం నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈ పోటీలను జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బడి శ్రీనివాసకుమార్ పర్యవేక్షించగా, కబడ్డీ, వాలీబాల్ సంఘ ప్రతినిధులు రామకృష్ణ, చంటి, హరి సహకరించారు. మంగళవారం జాతీయ క్రీడాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు క్రీడాశాఖ ఏర్పాట్లు పూర్తిచేసింది.



కబడ్డీ పోటీల్లో తలపడుతున్న జట్లు

The new Chairman of Railway Board?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **Who is the winner of World Food Prize for 2017?**
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. **Find the correct statement?**
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above

3. **Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?**
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these

4. **International Day Against Drug Abuse and Illicit Trafficking is observed on…**
1) June 26 2) July 26 3) August 26
4) September 26 5) October 26

5. **Which state government has launched an exclusive 24×7 helpline '181' for women?**
1) Andhra Pradesh 2) Karnataka
3) Kerala 4) Tamil Nadu 5) Telangana

6. **Which state chief minister has been chosen for the National Agriculture Leadership Award-2017 by the Indian Council of Food and Agriculture (ICFA) under the chairmanship of well known agriculture scientist Prof.M.S. Swaminathan?**
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Telangana 4) Maharashtra
5) Andhra Pradesh

7. **The ONGC board recently approved the acquisition (51.11% equity stake) of which of the following public sector companies?**
1) IOC 2) BPCL 3) HPCL 4) OIL 5) None

8. **Who is the author of the book "I am HIV positive, so what"?**
1) Ch.Pradip Kumar Singh
2) Jayanta Kalita 3) Arundhati Roy
4) Chetan Bhagat 5) Salman Rushdie

9. **At present the number of Regional Rural Banks (RRBs) in India?**
1) 36 2) 46 3) 56 4) 66 5) None of these

10. **The winners of Rajiv Gandhi Khel Ratna Award for 2017?**
1) Viswanathan Anand and Karnam Malleswari
2) Sachin Tendulkar and Mahendra Singh Dhoni
3) P.V.Sindhu and Dipa Karmakar
4) Jitu Rai and Sakshi Malik
5) Devendra Jhajharia and Sardara Singh

11. **The first regional office of New Development Bank (NDB) was opened in..**
1) Sao Paulo 2) Moscow 3) Mumbai
4) Shanghai 5) Johannesburg

12. **Who is the Pakistan's new High Commissioner to India?**
1) Shahid Khaqan Abbasi
2) Sohail Mahmood
3) Khawaja Muhammad Asif
4) Mamnoon Hussain
5) Khurram Dastgir Khan

13. **The Government of India's Disin vestment Target for 2017-18?**
1) Rs 42,500 crore 2) Rs 52,500 crore
3) Rs 62,500 crore 4) Rs 72,500 crore
5) None of these

14. **The Andhra Pradesh Grameena Vikas Bank(APGVB) is a regional rural bank sponsored by….**
1) State Bank of India 2) Andhra Bank
3) Syndicate Bank 4) Indian Bank
5) None of these

15. **Which of the following countries is NOT a member of G7 group?**
1) Germany 2) Britain 3) France
4) Italy 5) Sweden

16. **Who is the winner of Men's Singles in 2017 Rogers Cup?**
1) Alexander Zverev 2) Roger Federer
3) Pierre-Hugues Herbert
4) Nicolas Mahut 5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

17. **Match the following?**

Summit	Hosting Place
A. G7 Summit 2017	(i) Taormina, Italy
B. G20 Summit 2017	(ii) Hamburg, Germany
C. SCO Summit 2017	(iii) Astana, Kazakhstan
D. APEC Summit 2017	(iv) Da Nang, Vietnam
E. BRICS Summit 2017	(v) Xiamen, China

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(v)	(i)	(iii)	(ii)	(iv)
3)	(iv)	(ii)	(i)	(v)	(iii)
4)	(iii)	(iv)	(ii)	(i)	(v)
5)	(i)	(ii)	(iii)	(iv)	(v)

18. **Which city will host the Summer Olympics in 2028?**
1) Rio de Janeiro 2) Tokyo 3) Paris
4) Los Angeles 5) None of these

19. **Who is Hun Sen?**
1) The Prime Minister of Singapore
2) The Prime Minister of Australia
3) The Prime Minister of Bhutan
4) The Prime Minister of Cambodia
5) The Prime Minister of China

20. **The new Chairman of Railway Board?**
1) Suresh Prabhu 2) Ashwani Lohani
3) K.K.Venugopa 4) Achal Kumar Jyoti
5) Rajiv Kumar

21. **Which of the following is the Super Regulatory Body and the idea to create was first mooted by the Raghuram Rajan Committee on Financial Sector Reforms in 2008?**
1) Reserve Bank of India (RBI)
2) Securities and Exchange Board of India (SEBI)
3) Insurance Regulatory and Development Authority of India (IRDAI)
4) Pension Fund Regulatory and Development Authority (PFRDA)
5) Financial Stability and Development Council (FSDC)

22. **Who occupies top place in the Forbes' list of highest paid female athletes of 2017, with $27 million in earnings between June 2016 and June 2017?**
1) Serena Williams 2) Maria Sharapova
3) Venus Williams 4) Martina Hingis
5) Garbine Muguruza

23. **World's largest Gold consuming country?**
1) China 2) India 3) USA 4) Turkey
5) None of the above

24. **Who resigns as MD & CEO of Infosys?**
1) Vishal Sikka 2) U.B.Pravin Rao
3) Natarajan Chandrasekaran
4) Rajesh Gopinathan 5) None of these

25. **Which of the following statements is correct regarding 2017 Global Retirement Index?**
1) This Index is published by French asset management company Natixis Global.
2) Norway topped the list followed by Switzerland and Iceland.
3) India was ranked last at 43rd position.
4) The index ranks 43 countries on the basis of four factors viz. the material means to live comfortably in retirement (Material Well-being); access to quality health services (Health); access to quality financial services to help preserve savings value and maximize income (Finances) and a clean and safe environment (Quality of Life).
5) All of the above

26. **Who is the President of Argentina?**
1) Mauricio Macri 2) Michel Temer
3) Raul Castro 4) Michelle Bachelet
5) Enrique Pena Nieto

27. **Which of the following statements is correct about Vice-President of India?**
1) The Vice-President of India (article 63) is the second-highest constitutional office in India after the President of India.
2) The Vice-President of India is also ex officio Chairperson of the Rajya Sabha.
3) The Vice-President is elected indirectly by members of an electoral college consisting of the members of both Houses of Parliament.
4) The Vice-President holds office for five years. 5) All of the above.

28. **As per Census 2011 Final data, India's Literacy Rate?**
1) 72.98% 2) 80.9% 3) 64.6% 4) 94%
5) 61.8%

29. **The day which is celebrated as the Good Governance Day in India is...**
1) 28 February 2) 21 April 3) 29 June
4) 31 October 5) 25 December

30. **Who is the new non-executive Chairman of Infosys?**
1) N.R.Narayana Murthy
2) Nandan Nilekani 3) S. Gopalakrishnan
4) S. D. Shibulal 5) Vishal Sikka

31. **Which of the following novel won the 2017 Man Booker International Prize?**
1) A Horse Walks into a Bar
2) The Vegetarian
3) A Brief History of Seven Killings
4) The Sellout 5) None of the above

32. **The Union government has recently hiked OBC creamy layer ceiling limit to how much for central government jobs?**
1) Rs 6 lakh 2) Rs 8 lakh 3) Rs 10 lakh
4) Rs 12 lakh 5) None of the above

33. **Who is the author of book "I Do What I Do: On Reform, Rhetoric & Resolve"?**
1) Urjit Patel 2) Raghuram Rajan
3) D.Subbarao 4) Y.V.Reddy
5) Bimal Jalan

34. **As per 2017 UNWTO report on least-visited countries, which is the least visited country in 2016?**
1) Tuvalu 2) Kiribati
3) Sao Tome and Principe
4) Montserrat 5) Comoros

35. **As per 2017 UNWTO report on most-visited countries, which is the most visited country in 2016?**
1) France 2) USA 3) Spain
4) China 5) Italy

36. **Who is the new Chairman and Managing Director of Air India?**
1) Rajiv Kumar 2) Rajiv Bansal
3) Shashi Shanker 4) Ashwani Lohani
5) None of the above

37. **The 8th World Renewable Energy Technology Congress summit was held in..**
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

38. **Rural Infrastructure Development Fund (RIDF) was set up by the Government in 1995-96 for financing ongoing rural Infrastructure projects. RIDF is maintained by..**
1) RBI 2) SBI 3) NABARD
4) NHB 5) None of these

39. **The current member countries of Asia Pacific Economic Cooperation (APEC)?**
1) 17 2) 19 3) 21 4) 23 5) None of these

40. **Which of the following countries has topped the sustainable development goals (SDGs) index 2017?**
1) Sweden 2) Denmark 3) Finland
4) Norway 5) None of the above

Answers

			19) 4	27) 5	35) 1
			20) 2	28) 1	36) 2
1) 4	7) 3	13) 4	21) 5	29) 5	37) 1
2) 5	8) 2	14) 1	22) 1	30) 2	38) 3
3) 1	9) 3	15) 5	23) 1	31) 1	39) 3
4) 1	10) 5	16) 1	24) 1	32) 2	40) 1
5) 5	11) 5	17) 5	25) 5	33) 2	
6) 3	12) 2	18) 4	26) 1	34) 1	

స్కాలర్‌షిప్స్

పోస్ట్ మెట్రిక్ స్కీమ్

మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు పిహెచ్‌డి వరకు అన్ని రకాల ఉన్నత విద్య అభ్యసించడానికి వీలు కల్పిస్తూ వారి ప్రతిభ ఆధారంగా ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన **పోస్ట్ - మెట్రిక్ స్కాలర్‌షిప్ స్కీమ్**కు ప్రకటన వెలువడింది. ఈ స్కీమ్‌లో బాలికలకు 30 శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది.

అర్హత: గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఇప్పటివరకు అన్ని తరగతుల్లో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2 లక్షల లోపు ఉండాలి.

రివార్డు: విద్యార్థులు అభ్యసించే కోర్సును అనుసరించి అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, మెయింటెనెన్స్ ఫీజు చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/PMS21

మెరిట్ కం మీన్స్

మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న **మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్**నకు ప్రకటన వెలువడింది. అసమాన ప్రతిభ గల మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పాటు నందించేందుకుగాను ఈ స్కాలర్‌షిప్‌ను ఉద్దేశించారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాలల్లో టెక్నికల్ & ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్/ పన్నెండో తరగతి స్థాయిలో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2.5 లక్షలకు మించరాదు

రివార్డు: హాస్టల్ విద్యార్థులకు మెయింటెనెన్స్ అలవెన్స్ కింద ఏడాదికి రూ.10,000, డే స్కాలర్స్‌కు రూ.5000 ఇస్తారు. కోర్సు ఫీజు కింద రూ.20,000/ కళాశాల ఫీజు రెంటిలో ఏది తక్కువగా ఉంటే ఆ మొత్తాన్ని చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/MCM9

ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?

అయస్కాంతత్వం

1. కిందివాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థాలు కానివి ఏవి ?
ఎ) లోహాలు బి) మన
సి) వాయు డి) మిశ్రమ లోహాలు
2. అయస్కాంతం చుట్టూ అయస్కాంతత్వం-----
ఎ) ఏక మితీయం బి) త్రిమితీయం
సి) ద్విమితీయం డి) పైవేవీకావు
3. ఒక సమదైశిక యానకంలో B, μ_0, H, M ల మధ్య ఉన్న సంబంధం?
ఎ) $H = \mu_0[B+M]$ బి) $M = \mu_0[B+H]$
సి) $B = \mu_0[H+M]$ డి) $B - M = \mu_0 H$
4. అయస్కాంత అభివాహాన్ని ఏ ప్రమాణంలో కొలుస్తారు?
ఎ) ఆంపియర్/ మీటర్ బి) ఆంపియర్ - మీటర్
సి) వెబర్ డి) న్యూటన్ - ఆంపియర్ /మీటర్
5. సర్వ సమానాలైన మూడు దండయస్కాంతాలను ఒక త్రిభుజంగా అమర్చారు. ఒక్కోదానికి M అయస్కాంత భ్రామకం ఉంది. ఒక అయస్కాంత ఉత్తర ధృవాన్ని తరవాతి దాని దక్షిణ ధృవంతో కలిసేటట్లుగా అమరిస్తే ఫలిత అయస్కాంత భ్రామకం?
ఎ) 0 బి) $\sqrt{3}$ M సి) 3 M డి) $\sqrt{2}$ M
6. 400 యూనిట్లు అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని రెండు ముక్కలుగా విభజించారు. అయితే ఇపుడు ఒక్కో ముక్క అయస్కాంత భ్రామకం ఎంత?
ఎ) 100 బి) 200 సి) 300 డి) 400
7. ఒక దండయస్కాంతంలో తటస్థ బిందువులు, దాని మధ్య లంబరేఖ మీద లభించాలంటే దాని ఉత్తర ధృవాన్ని ఉంచాల్సిన భూమి ధృవం?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర
8. రెండు అయస్కాంత బలరేఖలు--------
ఎ) ఒక చోట కలుసుకోవాలి
బి) ఒకదానినొకటి ఖండించుకోవు
సి) ఎప్పుడూ సమాంతరంగా ఉండాలి
డి) లంబంగా ఉండాలి
9. అయస్కాంత ససెప్టిబిలిటీ ఉష్ణోగ్రత మీదగానీ, అనువర్తిత అయస్కాంత క్షేత్రం మీదగానీ ఆధారపడని పదార్థం?
ఎ) పారా అయస్కాంత బి) ఫెర్రో అయస్కాంత
సి) డయా అయస్కాంత డి) అనయస్కాంత
10. M అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని అర్ధ వృత్తాకారంగా వంచినపుడు దాని అయస్కాంత భ్రామకం-------
ఎ) M/π బి) M/ 2π సి) 4M/π డి) 2M/π
11. అయస్కాంతత్వానికి అసలైన పరీక్ష?
ఎ) వికర్షణ బి) ప్రేరణ
సి) ఆకర్షణ డి) ఏకస్పర్శ
12. ఒక సాధారణ ఇనుప ముక్కలో-----
ఎ) అయస్కాంత ద్వి ధృవాలు ఒక నియమిత దిశలో అమరి ఉంటాయి
బి) అయస్కాంత ద్వి ధృవాలు క్రమరహితంగా అమరి ఉంటాయి
సి) అయస్కాంత ద్వి ధృవాలు ఉండవు
డి) పైవేవీకావు
13. అయస్కాంతీకరణ తీవ్రతకు అయస్కాంతీకరణ క్షేత్ర తీవ్రతకు గల నిష్పత్తి?
ఎ) ప్రవేశ్యశీలత బి) అయస్కాంత తీవ్రత
సి) ససెప్టిబిలిటి డి) అయస్కాంత ప్రేరణ
14. దండయస్కాంతం మధ్య లంబరేఖ మీద అయస్కాంత ప్రేరణ-----
ఎ) $B = (\mu_0 /4\pi)(2M/ d^3)$
బి) $B = (\mu_0 /2\pi)(M/ d^3)$
సి) $B = (\mu_0 /2\pi)(2M/ d^3)$
డి) $B = (\mu_0 /4\pi)(M/ d^3)$
15. లోడ్ స్టోన్స్ అంటే?
ఎ) ఇనుప ఖనిజాలు బి) వజ్రాలు
సి) ఆకర్షణ గల పదార్థాలు డి) బొగ్గు
16. విద్యుదయస్కాంతం తయారు చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) మెత్తని ఇనుము బి) గట్టి ఇనుము
సి) నికెల్ డి) ఫాస్ఫర్ బ్రాంజ్
17. కింది వాటిలో భిన్నంగా ఉన్న పదార్థం?
ఎ) నికెల్ బి) కోబాల్ట్
సి) క్రోమియం డి) ఉక్కు
18. ఆకర్షించే స్వభావం గల ఇనుప ఖనిజం?
ఎ) మాగ్నటైట్ బి) మాగ్నసైట్
సి) హెమటైట్ డి) డోలమైట్
19. శూన్యంలో అయస్కాంత ప్రవేశ్య శీలత(μ_0) = ------ హెన్రీ/ మీటర్
ఎ) $4\pi \times 10^{-7}$ బి) $4\pi \times 10^{7}$
సి) $2\pi \times 10^{-7}$ డి) 10^{-7}
20. ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?
ఎ) ప్రవేశ్య శీలత బి) అయస్కాంత సంతృప్తత
సి) రిటెంటివిటి డి) అయస్కాంతత్వం
21. I, V, H ల మధ్య సంబంధం?
ఎ) $H = I + V$ బి) $H^2 = I^2 + V^2$
సి) $I^2 = H^2 + V^2$ డి) $V^2 = I^2 + H^2$

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్


శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

22. ఏదైనా ఒక వైశాల్యంలో ఉన్న అయస్కాంత బలరేఖల సంఖ్య------
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత అభివాహం
సి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
డి) అయస్కాంత అభివాహ సాంద్రత
23. ఒక అయస్కాంత ధృవం, మరో అయస్కాంత ధృవాన్ని ఆకర్షించే లేదా వికర్షించే స్వభావాన్ని ఏమంటారు?
ఎ) ధృవసత్వం బి) అయస్కాంతత్వం
సి) అయస్కాంతీకరణం డి) ప్రవేశ్యశీలత
24. ఒక ధృవం నుంచి ఒక మీటర్ దూరంలో ఉన్న మరో సర్వ సమాన ధృవం 10^{-7} న్యూటన్ల బలంతో వికర్షిస్తే ఆ ధృవం ధృవసత్వం?
ఎ) 10^{-7} ఆంపియర్ - మీటర్
బి) 10^{7} ఆంపియర్ - మీటర్
సి) 1 ఆంపియర్ - మీటర్
డి) $1/ 10^{4}$ ఆంపియర్ - మీటర్
25. శూన్యంలో విలోమ వర్గ నియమం-------
ఎ) $F = (\mu/4\pi) (m_1 m_2/r^2)$
బి) $F = (\mu_0/4\pi) (m_1 m_2/r^2)$
సి) $(4\pi/\mu) (m_1 m_2/r^2)$
డి) $F = m_1 m_2/r^2$
26. ఒక ప్రదేశంలోని భూ అయస్కాంత క్షేత్రాన్ని నిర్ణయించే రాశులు
ఎ) భూ అయస్కాంత అయస్కాంత రాశులు
బి) భూ అయస్కాంత మూల రాశులు
సి) భూ అయస్కాంత దిశా రాశులు
డి) భూ అయస్కాంత ఉప రాశులు
27. భూమి లోపల ఊహించిన దండయస్కాంత ఉత్తర ధృవం ఏ భౌగోళిక దిశ వైపు ఉంటుంది?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర
28. అయస్కాంతంలో అయస్కాంతత్వం ఎక్కువగా ఉండే ప్రదేశం?
ఎ) ధృవాల వద్ద బి) మధ్యలో
సి) కేంద్రం వద్ద డి) పైవన్నీ
29. అయస్కాంత భ్రామకం ఎస్ఐ ప్రమాణం
ఎ) ఆంపియర్- మీటర్ బి) ఆంపియర్ / మీటర్
సి) ఆంపియర్ / మీటర్ ^{2}
డి) ఆంపియర్ - మీటర్ ^{2}
30. ఆంధ్రప్రదేశ్‌లో B_0 విలువ?
ఎ) 0.25×10^{-4} టెస్లా బి) 0.39×10^{-4} టెస్లా
సి) 0.29×10^{-4} టెస్లా డి) 0.35×10^{-4} టెస్లా
31. కింది వానిలో యానకం ఆధారపడనిది?
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
సి) విలోమ వర్గ నియమం డి) పైవేవీకావు
32. ధృవసత్వం m, పొడవు 2l గల దండయస్కాంత భ్రామకం M ?
ఎ) m/2l బి) m x 2l
సి) 2l/m డి) 2m/l
33. భౌగోళిక ఉత్తర ధృవాన్ని చూస్తున్న ఒక దండయస్కాంత దక్షిణ ధృవం వల్ల ఏర్పడే తటస్థ బిందువుల సంఖ్య?
ఎ) 1 బి) 3 సి) 2 డి) 4
34. తటస్థ బిందువులు దండయస్కాంత మధ్య బిందువు 'o' నుంచి అక్షీయ రేఖపై 'd' దూరంలో ఉన్నపుడు అయస్కాంత భ్రామకం-----
ఎ) $M = 390\, d^3$ ఆంపియర్ - మీటర్^{2}
బి) $M = 250\, d^3$ ఆంపియర్ - మీటర్^{2}
సి) $M = 210\, d^3$ ఆంపియర్ - మీటర్^{2}
డి) $M = 195\, d^3$ ఆంపియర్ - మీటర్^{2}
35. స్వేచ్ఛగా వేలాడదీసిన దండయస్కాంతం సూచించే దిక్కులు?
ఎ) తూర్పు- పడమర బి) ఉత్తరం - దక్షిణం
సి) ఉత్తరం - తూర్పు డి) దక్షిణం - పడమర
36. 1 టెస్లా = -------గాస్
ఎ) 10^7 బి) 10^{-7} సి) 10^4 డి) 10^{-4}
37. అయస్కాంత వికర్షణకు లోనయ్యే పదార్థాలు?
ఎ) కాపర్ బి) బిస్మత్ సి) ఇనుము డి) ఎ, బి
38. అయస్కాంత ధృవాల ధృవసత్వాలు ఎలా ఉంటాయి?
ఎ) అసమానంగా
బి) కొన్ని సమానంగా, మరికొన్ని అసమానంగా
సి) సమానంగా డి) ఏదీకాదు
39. సాపేక్ష ప్రవేశ్య శీలత ప్రమాణాలు?
ఎ) హెన్రీ/ మీటర్ బి) హెన్రీ మీటర్
సి) ఉండవు డి) ఏదీకాదు
40. ఇనుప కడ్డీని అయస్కాంతంగా మారిస్తే దాని పొడవు?
ఎ) కొద్దిగా పెరుగుతుంది బి) పెరిగి తగ్గుతుంది
సి) కొద్దిగా తగ్గుతుంది డి) మారదు
41. భూమి భౌగోళిక అక్షానికి, అయస్కాంత అక్షానికి మధ్య గల కోణం?
ఎ) అవపాతం బి) దిక్పాతం
సి) అనుపాతం డి) క్షేత్ర తీవ్రత
42. భూ అయస్కాంత క్షేత్రం భూమి ఉపరితలం నుంచి ఎంత ఎత్తు వరకు విస్తరించి ఉంటుంది?
ఎ) 2,58,000 కి.మీ. బి) 2,85,000 కి.మీ.
సి) 5,28,000 కి.మీ. డి) 8,20,000 కి.మీ.
43. ఒకే అవపాతం గల ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
ఎ) ఐసోబార్లు బి) ఐసోక్లినిక్
సి) ఐసోగోనిక్ డి) ఐసోటోన్
44. పరమ శూన్య ఉష్ణోగ్రతను కొలిచేందుకు ఉపయోగించే అయస్కాంత ఉష్ణోగ్రత మాపకంలో దేనిని వాడతారు?
ఎ) నియాన్ బి) పాదరసం
సి) ద్రవస్థితిలోని హీలియం డి) ఆల్కహాల్
45. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియో మేగ్నటిజం సంస్థ గల ప్రదేశం?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) ఢిల్లీ డి) చెన్నై
46. ఫెర్రైట్స్ అంటే?
ఎ) పారా అయస్కాంత పదార్థాలు
బి) ఫెర్రో అయస్కాంత పదార్థాలు
సి) డయా అయస్కాంత పదార్థాలు డి) ఎ, సి

సమాధానాలు					
			25) బి	34) డి	43) బి
1) సి	9) సి	17) సి	26) బి	35) బి	44) సి
2) బి	10) డి	18) ఎ	27) బి	36) సి	45) బి
3) సి	11) ఎ	19) ఎ	28) ఎ	37) డి	46) బి
4) సి	12) బి	20) బి	29) సి	38) సి	
5) ఎ	13) సి	21) సి	30) బి	39) ఎ	
6) బి	14) డి	22) బి	31) బి	40) ఎ	
7) ఎ	15) సి	23) ఎ	32) బి	41) బి	
8) బి	16) ఎ	24) సి	33) సి	42) సి	

ఉద్యోగాలు

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - **అసిస్టెంట్స్, అసిస్టెంట్ మేనేజర్స్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 264

అసిస్టెంట్ మేనేజర్
ఖాళీలు: 100 **ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వేతనం: నెలకు రూ.49,805

అసిస్టెంట్
ఖాళీలు: 164(తెలంగాణకు 5, ఆంధ్రప్రదేశ్‌కు 11 పోస్టులను కేటాయించారు)
ట్రైనింగ్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ స్కిల్ ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం: నెలకు రూ. 21,236
ఎంపిక: ఆన్‌లైన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఆన్‌లైన్ ఎగ్జామ్‌కు కాల్ లెటర్ డౌన్‌లోడింగ్: సెప్టెంబరు 26 నుంచి
ఆన్‌లైన్ ఎగ్జామ్: అసిస్టెంట్ మేనేజర్‌కు అక్టోబరు 10న, అసిస్టెంట్‌కు అక్టోబరు 12న
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
వెబ్‌సైట్: www.lichousing.com

ఇండియన్ కోస్ట్ గార్డ్

ఇండియన్ కోస్ట్ గార్డ్ - **నావిక్ (జనరల్ డ్యూటీ) 10 + 2** ఎంట్రీ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మేథ్స్, ఫిజిక్స్) లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన పురుషులు దరఖాస్తుకు అర్హులు.
వయసు: 18 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు సికింద్రాబాద్, విశాఖపట్నం కేంద్రాలను కేటాయించారు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: www.joinindiancoastguard.gov.in

సిఎస్ఐఆర్ - సిఇఇఆర్ఐ

సిఎస్ఐఆర్ - సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఇఇఆర్ఐ) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 20
సైంటిస్ట్ **ఖాళీలు:** 16
వయసు: దరఖాస్తు నాటికి 32 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.77178
సీనియర్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 37 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.89832
ప్రిన్సిపల్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 45 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.135090
అర్హత: సంబంధిత విభాగంలో ఎంఇ/ ఎంటెక్/ పీహెచ్‌డీ పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అనుభవం, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఇచ్చిన దరఖాస్తు ఫారం నమూనాను డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: Controller of Administration, CSIR - Central Electronics Engineering Research Institute, Pilani - 333031
వెబ్‌సైట్: www.ceeri.res.in

జాడుపూడిలో వనం-మనం

జాడుపూడి(కంచిలి): మండలంలోని జాడుపూడి గ్రామంలో సోమవారం మాజీ సర్పంచ్ పిలక చినబాబురెడ్డి ఆధ్వర్యంలో వనం-మనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాళీ ప్రదేశాల్లో పలు రకాల మొక్కలు నాటారు. అన్ని వీధుల్లో మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో మహిళలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



సెంటర్ లైటింగ్‌పై ఇంత నిర్లక్ష్యమా!

● నిధులు కేటాయించి ఎందుకు టెండర్లు పిలవడం లేదు

● కోఆప్షన్ సభ్యుడి ఎన్నిక ఎప్పుడు నిర్వహిస్తారు?

● అధికారులను నిలదీసిన కౌన్సిలర్లు

● మున్సిపల్ సాధారణ సమావేశంలో వాగ్వాదం



సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు, మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ రాజలక్ష్మి, కమిషనర్ రవిబాబు

ఇచ్ఛాపురం: బస్టాండ్ కూడలిలోని సెంటర్ లైటింగ్ పనుల కోసం రూ.30లక్షలు కేటాయించి రెండేళ్లవుతున్నా ఎందుకు టెండర్లు పిలవలేదో అర్థంకావడం లేదని, ఇంత నిరక్ష్యం ఏమిటని మున్సిపల్ అధికారులపై 9వ వార్డు కౌన్సిలర్ టి.శ్రీనివాస సాహు, 16వ వార్డు కౌన్సిలర్ నాగరాజుపాత్రో ధ్వజమెత్తారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో కమిషనర్ రవిబాబు అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెంటర్ లైటింగ్ పనులు టెండర్ దశకు వచ్చి కూడా ఎందుకు విస్మరిస్తున్నారో చెప్పాలని 9, 16 వార్డుల కౌన్సిలర్లు అధికారులను నిలదీశారు. ముందుగా ఛైర్‌పర్సన్ రాజలక్ష్మి మాట్లాడుతూ, మున్సిపాల్టీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. జీరో అవర్స్‌లో పలు అంశాలపై కౌన్సిలర్లు, అధికారుల మధ్య వాగ్వాదం జరిగింది. కోఆప్షన్ సభ్యుడు మృతి చెంది ఏడాది దాటినా ఇంతవరకు ఎందుకు ఎన్నిక నిర్వహించలేదో సమాధానం చెప్పాలని కౌన్సిలర్ శ్రీనివాససాహు అధికారులను అడిగారు. కోఆప్షన్ ఎన్నిక అనుమతి కోసం డీఎంవో కార్యాలయానికి సమాచారం ఇచ్చామని ఎటువంటి అనుమతి రాలేదని ఛైర్‌పర్సన్ రాజలక్ష్మి, కమిషనర్ రవిబాబు తెలియజేయడంతో 9, 16 వార్డుల కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. కోప్షన్ ఎన్నిక కమిషనర్ పరిధిలో ఉంటే వేరే కారణాలు చెప్పడం సరికాదన్నారు. వీలైనంత తర్వగా ఎన్నిక నిర్వహించాలని కోరారు.

వాగ్వాదాల నడుమ అంశాలు ఆమోదం

అజెండాలో పొందుపరిచిన 10 అంశాలలో 4 వాయిదా పడగా ఆరింటిని అధికారులు, సభ్యుల స్వల్ప వాగ్వాదం మధ్య ఆమోదించారు. సంతపేట-ఇందిరమ్మ కాలనీ- ఏఎస్‌పేట-పురుషోత్తపురం రిజర్వాయర్ వరకు చేపడుతున్న పైపు లైను పనులను సగంలో వదిలేసిన సంబంధిత కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టకుండా లీగల్ నోటీసులు పంపించి చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు కోరారు. 85శాతం బిల్లులు తీసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. 10వ వార్డు పెద్దాకుల వీధిలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.68వేలు కేటాయించి కౌన్సిల్ ఆమోదం కోరగా సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. 23 వార్డుల్లో ఒక్కో వార్డుకి 10 ఎల్‌ఈడీ బల్బులు చొప్పున వేసేందుకు రూ.1.50 లక్షలు కేటాయించి ఆమోదం కోరగా సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. పదేసి బల్బులు చొప్పున కాకుండా ఏ వార్డులో ఎన్ని దీపాలో అవసరం ఉంటుందో అన్నీ వేయాలని కోరుతూ ఆమోదించారు. 6వ వార్డు నర్మదేశ్వర టెంపుల్ వీధిలో రూ.1.65లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి కౌన్సిల్ ఆమోదం కోరగా అభ్యంతరం వ్యక్తమయ్యింది. 23 వార్డులకు కూడా సాధారణ నిధుల నుంచి రూ.1.50లక్షల చొప్పున కేటాయించాలని కౌన్సిల్ తీర్మానించింది. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆటో బోల్తా... ఇద్దరికి తీవ్ర గాయాలు

కంచిలి: సోంపేట-కంచిలి ఫ్లైఓవర్ వద్ద ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో బూరగాం గ్రామానికి చెందిన చాల్లా శాంతమూర్తి, బాసుబంజిరి గ్రామానికి చెందిన బి.కృష్ణమూర్తి తీవ్రంగా గాయపడ్డారు. సోమవారం జాడుపూడి నుంచి ప్రయాణికులతో సోంపేట వెళ్తుండగా బ్రిడ్జి వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ఆటో బోల్తాపడిందని పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను 108 వాహనంలో సోంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ ప్రసాద్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో రైతుకు....



కంచిలి : ముండ్ల గ్రామానికి చెందిన రైతు కెడ్డుప్రధాన్ సోమవారం సాయంత్రం విద్యుదాఘాతంతో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రధాన్ పొలం పనులకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా గ్రామ సమీపంలో కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగాలు ముఖానికి తగలడంతో తీవ్రగాయాలయ్యాయి. వెంటనే తోటి రైతులు సోంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో బరంపురం ఎంకెజీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. కెడ్డుప్రధాన్ భార్య విలాస్‌ప్రధాన్ ఇచ్చిన ఫిర్యాదుమేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

కొట్లాటకు దిగిన 11 మందిపై కేసు

ఇచ్ఛాపురం: పట్టణంలోని బెల్లుపడ అనపాన వీధిలో ఆదివారం రాత్రి కొట్లాటకు దిగిన ఇరు వర్గాలకు చెందిన 11మందిపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. అనపాన వీధికి చెందిన అనపాన కృష్ణకు, పిలక సంతుకు కొంతకాలంగా మనస్పర్థలు ఉన్నాయి. ఆదివారం రాత్రి గ్రామంలో జరిగిన ప్రవేటు కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తుండగా సాసాన వీధిలో వీరిద్దరూ ఎదురుపడ్డారు. ఇద్దరూ వాగ్వాదానికి దిగి కొట్లాడుకున్నారు. తన కుమారుడ్ని ఎందుకు కొడుతున్నావని అడగ్గా కృష్ణతో పాటు మరో ఆరుగురు తనను నెట్టేశారని సంతు తల్లి జగదాంబ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు చెప్పారు. అలాగే, కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంతుతో పాటు మరో నలుగురిపై కేసు పెట్టినట్టు తెలిపారు.

క్విజ్ పోటీ విజేత నెలవంక



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్ : ఈదుపురం బేతాళ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం క్విజ్ పోటీ నిర్వహించారు. 24 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. నెలవంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం పొందారు. కవిటి ఎస్‌వీజె ద్వితీయ, సోంపేట ఎస్‌వీడీటీ విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. చేసుకున్నారు. వ్యాసరచన పోటీల్లో 60మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇంగ్లీష్ మీడియంలో మొదటి బహుమతిని పి.ప్రణతి (సత్యసాయి స్కూల్), తెలుగు మీడియంలో పి.తిరుపతి (జడ్పీ ఉన్నత పాఠశాల, డొంకూరు) కైవసం చేసుకున్నారు. విజేతలకు ఉపసర్పంచ్ నర్తు ప్రసాద్ బహుమతులు అందజేశారు. కమిటీ సభ్యులు మోహన్, యాదవ్, రామ్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి



రిలే నిరాహార దీక్ష చేస్తున్న వీఆర్‌ఏలు

ఇచ్ఛాపురం : గ్రామరెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం చేస్తామని వీఆర్‌ఏ సంఘ అధ్యక్షుడు బి.సింహాద్రి అన్నారు. తహసీల్దార్ కార్యాలయం సమీపంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష సోమవారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. కనీస వేతనం రూ.18వేలు చేయాలని, నాల్గో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు.

ఘనంగా వినాయకుని నిమజ్జనం



నిమజ్జనానికి తరలుతున్న ఈదుపురం, స్వర్ణభారతి పాఠశాల గణనాథులు

ఇచ్ఛాపురంరూరల్: మండలంలోని ఈదుపురం, కొఠారి, ధర్మపురంలో వినాయకుని నిమజ్జనాలు ఘనంగా నిర్వహించారు. యువకులు రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ గణనాథులను వీధుల్లో ఊరేగించారు. డొంకూరు సముద్రతీరంలో విగ్రహాలను నిమజ్జనం చేశారు.

ఇచ్ఛాపురం: స్థానిక స్వర్ణభారతి పాఠశాలలో కొలువుదీర్చిన వినాయకుడ్ని సోమవారం నిమజ్జనం చేశారు. డప్పువాయిద్యాలు, బాణసంచా పేలుళ్లతో భారీ ఊరేగింపు నిర్వహించి బహుదానదిలో నిమజ్జనం చేశారు



దూగానపుట్టుగలో నృత్యాలు చేస్తున్న యువకులు

గొల్లవీధిలో కుంకుమ పూజలు

● గొల్లవీధిలో వినాయక మండపం వద్ద సామూహిక కుంకుమ పూజలు చేపట్టారు. 35మంది మహిళలు పాల్గొన్నారు. చిదంబరేశ్వర ఆలయ వీధిలో ఏర్పాటు చేసిన మార్బుల్ గణేష్ ఆకట్టుకుంది.

● అచ్చంపేటలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సోమవారం రాత్రి మహాలింగార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భారీ ధరకు లడ్డూ

కవిటి రూరల్: దూగానపుట్టుగ, ప్రగడపుట్టుగలో వినాయకుడి లడ్డూ భారీ ధర పలికాయి. దూగానపుట్టుగలో పెద్ద తాత సేవల సంఘం ఏర్పాటు చేసిన లడ్డూని అదే గ్రామానికి చెందిన దూగాన బాబూరావు రూ.32,150కు దక్కించుకున్నాడు. ప్రడపుట్టుగలో సిద్ధివినాయక కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లడ్డూ ప్రసాదం అదే గ్రామానికి చెందిన చందాన తేజేశ్వరరావు రూ.25,400కు కైవసం చేసుకున్నాడు. అనంతరం నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.

వైద్య సమాచారం

● కవిటి మండలం మాణిక్యపురం పీహెచ్‌సీ పరిధిలోని ఇసకలపాలెం, రామయ్యపట్టణం, రుషికుడ్డ గ్రామాల్లో మంగళవారం చంద్రన్న సంచార వైద్య సేవలు అందించనున్నట్టు వైద్యాధికారులు తెలిపారు.

గ్యాస్ సమాచారం

● సోంపేట శ్రీ సాయి ఏజెన్సీలో ఈ నెల 29న గ్యాస్ బుకింగ్ చేసుకునే పట్టణ వినియోగదారులకు 30న, రూరల్ ప్రాంత వినియోగదారులకు 31న సిలిండర్లు పంపిణీ చేస్తామని ఏజెన్సీప్రతినిధులు తెలిపారు.

● ఇచ్ఛాపురం సిద్ధభైరవి గ్యాస్ ఏజెన్సీ ద్వారా మండలంలోని అరకభద్ర,శాసనాం, టి.బరంపురం, జగన్నాథపురం, లొద్దపుట్టి, అయ్యవారిపేట, మశాఖపురం గ్రామాల్లో మంగళవారం గ్యాస్ సరఫరా చేస్తామని ఏజెన్సీ ప్రతినిధి వెంకటేష్ తెలిపారు.

సినిమాలు

సోంపేట
శ్రీనివాస.. జై జానకీ నాయక
శివ...... వీఐపీ-2

ఇచ్ఛాపురం
పూర్ణ ... నేనే రాజు నేనే మంత్రి
శ్రీమణికంఠ.. జయ జానకి నాయక

కవిటి
మహాలక్ష్మి.. నేనే రాజు నేనే మంత్రి
అశోక్..... లై

వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టండి

ఇచ్ఛాపురం రూరల్: వర్షాకాలంలో గ్రామాల్లో వ్యాధులు ప్రబల కుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో పి.రామకృష్ణ తెలిపారు. సోమ వారం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. పంచాయతీల్లో పారిశుధ్యం మెరుగుపర చాలని సూచించారు. అన్ని పంచాయతీలు విద్యుత్ బకాయిలు చెల్లించాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. 14వ ఆర్థిక సంఘం ని ధులు ఎంతమేర ఖర్చు చేశారు? ఎన్ని పనులు పెండిం గ్‌లో ఉన్నాయని ఆరా తీశారు. సర్పంచ్‌ల అనుమతితో సీసీరోడ్లు నిర్మించి బిల్లులు చెల్లించామని పంచాయతీరాజ్ జేఈ దొళాయి తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

అగ్గితెగులుపై జాగ్రత్తగా ఉండండి

ఇచ్ఛాపురం రూరల్ : వరికి ఆశించే అగ్గి తెగులుపై రైతులు జాగ్రత్తగా ఉండాలని ఏవో నరసింహామూర్తి తెలిపారు. బాలకృష్ణాపురం, మండపల్లిలో స్వర్ణ చేలకు అగ్గితెలుగు ఆశించిందని, నివారణకు 2గ్రాముల కార్బండైజిమ్‌ను లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. మంగళవారం అవగాహనసదస్సు నిర్వహిస్తామని, రైతులందరూ విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

గ్రీవెన్స్‌కు రెండు వినతులు



వినతులు తీసుకుంటున్న ఎంపీడీవో రామకృష్ణ

ఇచ్ఛాపురం రూరల్: మండల పరిషత్ కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు రెండు వినతులు వచ్చినట్టు ఎంపీడీవో పి.రామకృష్ణ తెలిపారు. వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని మండలపల్లి పంచాయతీ భవానీపురం కాలనీ నుంచి పి.కనకమ్మ, అభయహస్తం పింఛన్ పునరుద్ధరించాలని బూర్జపాడు పంచాయతీ డొంకూరు కు కోడ జానకమ్మ వినతిపత్రాలు అందజేశారు.

వెలవెలబోయిన ఫిర్యాదుల విభాగం

కవిటి : స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ విభాగం వెలవెల బోయింది. ఓ పక్క వర్షం మరో పక్క వినాయక నిమజ్జనాలు జరగడంతో ఒక్క ఫిర్యాదు కూడా అందలేదు. పంచాయతీ కార్యాదర్శులతో ఎంపీడీవో ఎస్.చిరంజీవి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి ఒకశాతం డీపీఆర్‌సీకి చెల్లించాలని తెలిపారు. సీసీ చార్జీలు (విద్యుత్ బిల్లులు) చెల్లించాలని సూచించా రు. ప్రస్తుతం 70శాతం పూర్తి చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రమేష్, ఈవోపీఆర్‌డీ డి.సుదర్శనరావు పాల్గొన్నారు.

డీజీ'పూర్' కాలనీ

- కనీస మౌలిక సదుపాయాలు కరువు
- కానరాని సీసీ రోడ్లు
- తాగునీటికి తీవ్ర ఇబ్బందులు
- ఇదీ డోలగోవిందపురం కాలనీ దుస్థితి





పిచ్చిమొక్కలు, ముళ్లకంపలతో నిండిపోయిన కాలనీకి వెళ్లే ప్రధాన మార్గం

డీజీపురం(కంచిలి): మండలంలోని డోలగోవింద పురం కాలనీలో సమస్యలు తిష్టవేశాయి. కాలనీ ఏర్పడి 38 ఏళ్లు కావస్తున్నా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. సీసీ రోడ్లుకాని కాలువలుగాని లేవు. తాగునీటి సమస్య వేధిస్తోంది. పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు తమ కాలనీపై నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ఈ కాలనీలో సుమారు వెయ్యి మంది జనాభా నివాసం ఉంటున్నారు. ఏళ్లుగా కనీస మౌలిక సౌకర్యాలు లేక నానా అవస్థలు పడుతున్నారు. కాలనీలో ఐదు వీధులకు సీసీ రోడ్లు కరువయ్యాయి. అలాగే, ఆర్అండ్‌బీ రహదారి నుంచి చిట్టిమాస్టర్ ఇంటి మీదుగా పోలేరు రోడ్డు వరకు సీసీ రహదారిని నిర్మించాలని కాలనీవాసులతో పాటు సర్పంచ్ ఊర్మిళపాత్రో కోరుతున్నా పట్టించుకున్న నాథులే కరువయ్యారు. ప్రతిపాదనలు పంపిస్తున్నా బుట్టదాఖలే అవుతున్నాయని సర్పంచ్ ఊర్మిళపాత్రో వాపోతున్నారు. కాలనీకి సంబంధించి సీసీ రోడ్లు, తాగునీటి సరఫరా, అంగన్‌వాడీ కేంద్రం, మహిళా సామాజిక భవనం, అంబేద్కర్ సా మాజిక భవనం నిర్మాణం చేపడతామని గతంలో అధికార పార్టీ నా యకులు హామీ ఇచ్చారని, అయి నా ఇంతవరకు ఎలాంటి పను లు ప్రారంభించలేదని తెలిపారు.



అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లే వీధిలో కానరాని రోడ్డు

ఎక్కడ సమస్యలు అక్కడే



కాలనీ ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. సుమారు వెయ్యి మందికి పైగా జనాభా ఉన్నప్పటికీ బోర్లు లేవు. అయినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా తాగునీటి సమస్య పరిష్కరించాలి.

-రమేష్, విద్యార్థి, డీజీపురం కాలనీ

అధ్వానంగా కాలనీ



మా కాలనీలో ఏ వీధికి కూడా సీసీరోడ్డు లేదు. దీంతో వర్షాకాలంలో అపరిశుభ్రత నెలకొంటుంది. దోమల బెడద అధికంగా ఉంది. అంటు వ్యాధులు ప్రబలుతున్నాయి. సీసీరోడ్లు వేయాలని అధికారులను కోరినా ఎటువంటి ప్రయోజనం లేదు.

-డి.జగన్, యూత్ లీడర్.

మౌలిక వసతులు కల్పించాలి



కాలనీలో సరైన మౌలిక వసతులు లేకపోవడంతో దుర్భరమైన జీవితం గడపాల్సి వస్తోంది. ప్రధానంగా తాగునీటి సమస్య ఉంది. పారిశుద్ధ్యం సక్రమంగా లేకపోవడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

-త్రినాథ్‌నాయక్, యూత్‌లీడర్.

'భూమా' గెలుపుతో టీడీపీ సంబరాలు



ఎంపీపీకి కేక్ తినిపిస్తున్న నాయకులు



రామయ్యపుట్టుగలో..

ఇచ్ఛాపురం రూరల్ : నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంతో స్థానిక టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఎంపీపీ దక్కత ఢిల్లీరావు ఆధ్వర్యంలో మిఠాయిలు తినిపిం చుకొని ఆనందం వ్యక్తం చే శారు. ఇవే ఫలితాలు రానున్న ఎన్నికల్లో పునరావృతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఎంపీ చైర్మన్ ఎస్.సహ దేవ్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు ఆశి లింగరాజు పాల్గొన్నారు.

సోంపేట: చంద్రబాబుపై ప్రజలకు పూర్తి స్థాయిలో నమ్మకం ఉందనడానికి నంద్యాల ఉప ఎన్నికే నిదర్శనమని ఎంపీపీ చిత్రాడ శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు సూరడ చంద్రమోహన్ అన్నారు. భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపొందడంతో కేక్‌కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు జుత్తు పురుషోత్తం, బిన్నల జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు.

కంచిలి: నంద్యాల ఉపఎన్నికల్లో పార్టీ అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి ఘనవిజయం సాధించడంతో కంచి లి తెలుగుదేశం నాయకులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బంగారు కురయ్య, ఎంపీటీసీ సభ్యుడు మురళీమోహన్ పట్నాయక్, జన్మభూమి కమిటీసభ్యులు బి.కామేష్‌రెడ్డి, జగదీష్‌పట్నాయక్, సనపల కామేశ్వరరావు, పి.పురుషోత్తం రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామయ్యపుట్టుగ(కవిటి రూరల్): భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపుతో రామయ్య పుట్టుగలోని ఎమ్మెల్యే అశోక్ నివాసం వద్ద టీడీపీ నాయకులు కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు.చంద్రబాబు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వల్లే నంద్యాలలో టీడీపీ భారీ విజయం సాధించిందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రమేష్, మాజీ ఎంపీపీ బెందాళంప్రకాష్, మణిచంద్రప్రకాష్, పొందల కృష్ణారావు, హత్తిభీమారావు, చిన్నబాబు, పురుషోత్తం, శ్రీను, రంగా, ఈశ్వర్ శ్యాం, రంగారౌళో, అప్పారావు పాల్గొన్నారు.





ఎంపీపీ ఢిల్లీరావుకు మిఠాయి తినిపిస్తున్న టీడీపీ నాయకులు, కవిటిలో టీడీపీ నేతల ఆనందం

ఇచ్ఛాపురం : నంద్యాల ఉప ఎన్నికల్లో భూమా భారీ మెజార్టీతో విజయం సాధించడంపై టీడీపీ పట్టణ అధ్యక్షుడు కాళ్ల ధర్మారావు, జిల్లా ప్రధానకార్యదర్శి చాట్ల తులసీదాస్ రెడ్డి, తదితరులు హర్షం వ్యక్తం చేశారు. 2019 ఎన్నికల్లో కూడా ఇదే ఫలితం పునరావృతమై చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు గుజ్జు జగన్నాథ్‌రెడ్డి, కొండ శంకర్‌రెడ్డి, ఆశి చిరంజీవిరెడ్డి, చాట్ల లోహిదాస్, టి.శ్రీనివాస సాహు, నాగరాజు పాత్రో, ఎన్.కోటి, కె.ధర్మరాజు, నందికి జాని, బి.జగన్, డి.విశ్వనాథం, ఎ. బాలయ్య, సుభాష్ రౌళో, లీలారాణి పాల్గొన్నారు.



కంచిలిలో సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నాయకులు

కవిటి: భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడంతో జడ్పీటీసీ సభ్యుడు బి.రమేష్, బొరివంక ఎంపీటీసీ సభ్యుడు బి.విజయకృష్ణ, వై.బాసు, తదితరులు మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఈశ్వరచంద్ర రౌళో పాల్గొన్నారు.

అధికారుల ఫోన్‌నెంబర్లు

తహసీల్దార్:	
డి.రామ్మోహన్ రావు	9492726038
ఎంపీడీవో	
సీహెచ్ శ్రీనివాసరెడ్డి	8790007115
ఈవోపీఆర్‌డీ	
పి.వసంతకుమారి	7382242950
ఎంఈవో(ఇంజినీరింగ్)	
ప్రవీణ్ కుమార్	9914334858
ఎంఈవో(ఎడ్యుకేషన్)	
ఉదయభాస్కర్	7680070739
ఏఈ (హౌసింగ్)	
దుర్గాప్రసాద్	7093930230
ఏఈ (విద్యుత్‌శాఖ)	
పి.దుర్గాప్రసాద్	9440812437
ఏఈ (ఇరిగేషన్)	
పాణిగ్రాహీ	8985236846
ఏవో (వ్యవసాయం)	
పి.కిరణ్‌వాణి	9908777355
ఏవో (ఉద్యానవనశాఖ)	
లలితాకుమారి	9666241308
పశు వైద్యాధికారి	
బి.శ్రీకాంత్	7680815777
ఏఈ (తాగునీటిశాఖ)	
మురళీ కిషోర్	7702113335
సబ్ ఇన్‌స్పెక్టర్	
ఎం.వేణుగోపాలరావు	9440795840

- కంచిలి

దినఫలాలు



అదృష్టసంఖ్యలు : 2, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదరయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.



మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగా వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వ మిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త అవసరం.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతాయి. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

వర్షబీభత్సం

- జిల్లా అంతటా భారీవర్షం
- పలాస, హిరమండలంలో అత్యధిక వర్షపాతం

(శ్రీకాకుళం,ఆంధ్రజ్యోతి/సంతకవిటి)

బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం, రుతుపవన ద్రోణి కారణంగా జిల్లా అంతటా సోమవారం ఏకధాటిగా కుండపోత వర్షపాతం కురిసింది. అత్యధికంగా పలాస, హిరమండలంలో 115.6మిల్లీమీటర్ల వర్షపాతం, రణస్థలం, ఎచ్చెర్ల మండలాల్లో అత్యల్పంగా -2.8 మి.మి, 2.4 మి.మి. వర్షపాతం నమోదైంది. వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా అటు ఒడిశాలోనూ వర్షాలు కురిశాయి. తోటపల్లి ప్రాజెక్టులోకి వరదనీరు చేరడంతో ముందుజాగ్రత్తగా 39,833 క్యూసెక్కుల నీటిని నాగావళి నదిలోకి విడిచిపెట్టారు. దీంతో శ్రీకాకుళంలో మధ్యాహ్నం నుంచి నాగావళి ఉప్పొంగి ప్రవహించింది. వరద ఉధృతికి శ్రీకాకుళంతో పాటు, పలాస, హిరమండలం, సీతంపేట, పాలకొండ, టెక్కలి, ఇచ్ఛాపురం, కొత్తూరు, సారవకోట మండలాల్లో పంటపొలాలు నీట మునిగిపోయాయి. సాగునీటి కాలువల్లో నీరు.. గట్లపై నుంచి ప్రవహించడంతో రోడ్లు ముంపునకు గురయ్యాయి. జిల్లాలో జనం అవస్థలకు గురయ్యారు. నారాయణపురం ఆనకట్ట వద్ద 35 తలుపులు వాలిపోయాయి. నదీ పరివాహక ప్రాంతాల్లో ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. సంతకవిటి తహసీల్దారు జి.సురేష్ డిప్యూటీ తహసీల్దారు యూకే గౌడ్‌లు కేఆర్ పురం, తమరాం, బూరాడపేట, హొంజరాం, చిత్తారిపురం గ్రామాల్లో పర్యటించారు. నీటిప్రవాహం పెరిగే ప్రమాదం ఉందని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరో మూడురోజుల పాటు మోస్తారు నుంచి భారీవర్షాలు కురవనున్నాయని శాస్త్రవేత్తలు ప్రకటించారు. అలాగే పాలకొండ- సీతంపేట ప్రధాన మార్గంలో గెడ్డలు పొంగిపొర్లడంతో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన సీతంపేటకు చెందిన శీమల కృష్ణారావు సోమవారం మృతిచెందాడు.



నాగావళికి మళ్లీ వరద ముప్పు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, శ్రీకాకుళం)

నాగావళికి మళ్లీ వరద పోటెత్తింది. గత నెలలో ఒడిశాలో కురిసిన భారీ వర్షాలకు నది ఉగ్రరూపం దాల్చింది. మళ్లీ ఇప్పుడు అదే స్థాయిలో నీటిమట్టం పెరిగి నదీ తీర ప్రాంత మండలాల ప్రజలకు కునుకు లేకుండా చేస్తోంది. ప్రస్తుతం శ్రీకాకుళంతోపాటు ఒడిశాకు తుఫాను ముప్పు పొంచి ఉంది. ఫలితంగా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఒడిశాలో ముమ్మరంగా వర్షాలు కురుస్తుండటంతో నాగావళిలోకి వరద నీటి ప్రవాహం అంతకంతకు పెరుగుతోంది. సోమవారం ఉదయం 4వేల క్యూసెక్కుల వరకు ఉన్న ఇన్‌ఫ్లో మధ్యాహ్నం దాటేసరికి ఏకంగా 40వేల క్యూసెక్కులకు పెరిగింది. దీంతో నదిలోకి వరద పోటెత్తింది. ఎగువ నుంచి పెద్ద ఎత్తున మట్టి, చెట్లు కొట్టుకువచ్చాయి. ఒడిశాకు తుఫాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఏ క్షణమైనా వరద తీవ్రత పెరిగే ప్రమాదం ఉందని తోటపల్లి అధికారులు అప్రమత్తమయ్యారు. సాయంత్రానికి 40వేల క్యూసెక్కుల నుంచి 10వేల క్యూసెక్కులకు పడిపోయింది. ఏ క్షణాన్నైనా వరద పెరిగే ప్రమాదం ఉండడంతో తోటపల్లి ప్రాజెక్టు నుంచి ముందస్తు జాగ్రత్తలో భాగంగా నీటిని కిందకు వదిలేస్తున్నారు. సోమవారం సాయంత్రానికి వరద స్థాయి 15వేల క్యూసెక్కులకు తగ్గినా ప్రాజెక్టు నుంచి మాత్రం 38 వేల క్యూ సెక్కుల వరకు నీటిని దిగువకు విడిచి పెట్టారు. రానున్న రెండు రోజుల్లో తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ఇంకా నీరు చేరే ప్రమాదం ఉంది. ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటినిల్వ 105 అడుగులకుగాను ఇప్పటికే 104.98కి చేరుకుంది. దీంతో మూడడుగుల వరకు నీటిని ఇంకా తగ్గించి రిజర్వాయర్‌ను కొంత ఖాళీ చేయాలని నిర్ణయించారు. మరో పక్క జిల్లాకు భారీ వర్షసూచన, నాగావళిలోకి ప్రవాహం పెరిగే అవకాశం ఉండడంతో నదీ తీర ప్రాంత మండలాల ప్రజలను రెవెన్యూ అధికారులు హెచ్చరించారు. అప్రమత్తంగా ఉండాలని దండోరా వేయించారు. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీచేశారు.

కూలిన గోడ

రెండు, మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సంతకవిటికి చెందిన గురాల త్రినాథరావు పూరిల్లు గోడ సోమవారం కూలింది. గోడ కూలిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. తమకు ఇల్లు మంజూరు చేయాలని త్రినాథరావు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.



కూలిన గోడను చూపిస్తున్న త్రినాథరావు..

ఉధృతంగా వంశధార

(హిరమండలం)

వరద ఉధృతితో వంశధార ఉరకలెత్తుతోంది. ఎగువ ప్రాంతాలతోపాటు నదీ పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో నదిలో నీటి ప్రవాహం పెరిగింది. సోమవారం సాయంత్రానికి గొట్టాబ్యారేజీ వద్దకు 28,128 క్యూసెక్కుల నీరు వస్తుండగా 22 గేట్లు 50 సెంటీమీటర్ల మీదకు ఎత్తి 27,563 క్యూసెక్కుల నీటిని విడిచిపెడుతున్నారు. సోమవారం రాత్రికి 40 వేల క్యూసెక్కుల వరకూ వరదనీరు పెరిగే అవకాశముందని డీఈ ప్రభాకరరావు తెలిపారు.

మడ్డువలసకు జలకళ

మడ్డువలస(వంగర): వేగావతి, సువర్ణముఖి జలకళతో కళకళలాడుతుండటంతో మడ్డువలస రిజర్వాయర్ నీటిమట్టం పెరిగింది. సోమవారం ఉదయం వరకు డెడ్‌స్టోరేజీ లెవెల్‌లో ఉన్న నీటిమట్టం మధ్యాహ్నానికి ఒక్కసారిగా 63.80 మీటర్లకు చేరింది. రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం 64.50 మీటర్లు స్థిరీకరించాల్సి ఉన్నప్పటికి, నదిలో నీటి ప్రవాహం లేకపోవడంతోపాటు కుడి, ఎడమ కాలువల ద్వారా 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. దీంతో నీటిమట్టం కనిష్ట స్థాయి 61.75కు పడిపోయింది. ఇన్‌ఫ్లో కూడా గణనీయంగా తగ్గడంతో ఇంజనీరింగ్ అధికారులు ఖరీఫ్‌కు నీరు ఇవ్వలేమని చేతులెత్తిన సమయంలో ఒక్కసారిగా ఇన్‌ఫ్లో రావడంతో ఇంజనీరింగ్ సిబ్బంది ఊపిరిపీల్చుకున్నారు. ఖరీఫ్‌లో పూర్తిస్థాయిలో 30 వేల ఎకరాలకు నీరందించడానికి ఢోకా లేదని చెబుతున్నారు. రెండు నదుల ద్వారా 14 వేల క్యూసెక్కుల నీరు రావడంతో రిజర్వాయిర్ నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతుందని ఇన్‌ఫ్లో ఇలా వచ్చినట్లయితే పూర్తిస్థాయి నీటిమట్టం చేరుతుందని డీఈ గణేష్ తెలిపారు.

కిడ్నీ బాధితుల పింఛన్‌కు ఉత్తర్వులు

(శ్రీకాకుళం సిటీ)

కిడ్నీ బాధితులకు శుభవార్త. జిల్లాలోని దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నవారికి జీఓ 418 ప్రకారం నెలకు రూ. 2,500లు పింఛను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకుడు డా.కిషోర్‌కుమార్ సోమవారం తెలిపారు. జిల్లాలో దీర్ఘకాలిక కిడ్నీవ్యాధితో స్టేజ్-3, 4, 5లో ఉండి ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ చేయించుకున్నవారికి పింఛను వర్తిస్తుందన్నారు. ఇందు కోసం శ్రీకాకుళం రిమ్స్, టెక్కలి, పాలకొండ ఏరియా ఆసుపత్రులు, పలా స, సోంపేట సామాజిక ఆసుపత్రులలో సూపరింటిండెంట్‌లకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుతో పాటు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంటు వివరాలు జత చేయాలని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల వెబ్‌సైట్ ద్వారా పర్యవేక్షణ చేస్తూ పింఛన్ల పంపిణీ చేపడతామని వివరించారు.

కదంతొక్కిన విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులు

సీతమ్మధార (విశాఖపట్నం): ఏళ్లతరబడి వేధిస్తున్న తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులు కదంతొక్కారు. రాష్ట్ర వ్యాప్తంగా జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కమ్‌లలో విద్యుత్ సంస్థలలో గత ఇరవై ఏళ్లుగా పాతిక వేల మంది విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరందరికీ తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా సంస్థలో విలీనం చేసి, మూడో పార్టీ కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేసి రెగ్యులరైజ్ చేయాలని విద్యుత్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (ఐక్య కార్యాచరణ కమిటీ) రాష్ట్ర చైర్మన్ పి.కాశీమధుబాబు డిమాండ్ చేశారు. ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఏపీ ఈపీడీసీఎల్ పరిధిలోని ఐదు జిల్లాల కాంట్రాక్టు ఉద్యోగులు సుమారు 1,200 మందితో విశాఖలోని కళాభారతి ఆడిటోరియంలో భారీ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాశీ మధుబాబు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో కాంట్రాక్టు ఉద్యోగులు అతి తక్కువ వేతనాలతో, ఉద్యోగ భద్రత లేకుండా అత్యంత ప్రమాదరకర ప్రదేశాలలో పనిచేస్తున్నారని, విధి నిర్వహణలో విద్యుదాఘాతానికి గురై మరణిస్తే ఆ కార్మిక కుటుంబం జీవనాధారాన్ని కోల్పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి... అధికారంలోకి వచ్చాక దీని గురించి పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలన్నారు. అనంతరం కార్మికులంతా ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయానికి చేరుకుని బైఠాయించారు. ఈలోగా ఈపీడీసీఎల్ డైరెక్టర్లు శేషకుమార్, టీవీఎస్ చంద్రశేఖర్ కార్మికుల వద్దకు వచ్చి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి.. పరిష్కరిస్తామని భరోసా ఇవ్వడంతో శాంతించారు.



వేదికపై సంఘీభావం తెలుపుతున్న నాయకులు

చిట్టీల్స్

దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

1. LBIL ▶ ....
2. DEIS ▶ ....
3. WLLA ▶ ....
4. DERI ▶ ....

జంతర్ మంతర్

1. బనుఅధం ▶ ....
2. తరంనిరం ▶ ....
3. లపాపొడి ▶ ....
4. చపందార ▶ ....

మీకు తెలుసా?



ఇంగ్లాండ్‌కు 600 ఏళ్లపాటు 'ఫ్రెంచ్' అధికార భాషగా కొనసాగింది.

టంగ్ ట్విస్టర్స్

1. A big black bug bit a big black bear and made the big black bear bleed blood.
2. Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.
3. The king would sing, about a ring that would go ding.
4. National Sheepshire Sheep Association

ఔనా!



కవలలకు కూడా వేలిముద్రలు ఒకేలా ఉండవు.

సూక్తి

ఏ పనిలోనైనా అత్యుత్తమ ప్రదర్శన చూపించు. అప్పుడు ఒక విజయం మరో విజయానికి పునాదిగా నిలుస్తుంది.

ఆకాశమే హద్దుగా..





నిండైన ఆత్మవిశ్వాసంతో.. ఏదైనా చేయగలను.. ఎప్పటికైనా సాధించగలను అని అడుగు ముందుకు వేస్తే... విధి వెక్కిరించినా.. సంకల్పంతో అనుకున్నది సాధిస్తే.. ఈ ప్రపంచమే నీకు సలామ్ చేస్తుంది. సమాజం కీర్తిస్తుంది. ప్రతి ఒక్కరూ నిన్ను చూసి స్ఫూర్తి పొందుతారు. పుట్టుకతోనే రెండు చేతులు లేకపోయినా ఏనాడూ అధైర్యపడలేదా చిన్నారి. వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఐదేళ్లకే సైకిల్ నేర్చుకుని ఔరా అనిపించుకుంది రూత్ ఎవ్లిన్ ప్రాంకే.

ఆమె పేరు రూత్ ఎవ్లిన్ ప్రాంకే. పుట్టుకతోనే చేతులు లేవు. కానీ ఆ చిన్నారిలో పట్టుదల మాత్రం కొండంత ఉంది. ఏదైనా చేయగలను అనే ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. అందరిలానే తాను అన్ని పనులు చేసుకోగలదు. బ్రష్ చేసుకుంటుంది, బొమ్మలకు రంగులేస్తుంది, హోంవర్క్ అయితే సరేసరి! అన్నం కూడా తింటుంది. ఇటీవలే తాను సైకిల్ రైడ్ చేయడం కూడా నేర్చుకుంది. వైద్యులు ప్రత్యేకంగా రూపొందించిన 'బ్రేసెస్' ఆధారంగా రూత్ సైకిల్ హ్యాండిల్ చేస్తుంది. అమెరికాలోని మిన్నసోటాలో రూత్ కుటుంబం ఉంటుంది.

రూత్ సంకల్పానికి ఆమే కారణం

జెస్సికా కాక్స్‌కు కూడా పుట్టుకతోనే రెండు చేతులు లేవు. జీవితంలో ఎన్నో అవరోధాలు దాటి తనకంటూ ఓ స్థానం సంపాదించుకున్న ధీర వనిత ఆమె. ప్రపంచంలోనే తొలి 'ఆర్మ్‌లెస్ ఎయిరోప్లేన్ పైలట్'గా చరిత్ర సృష్టించింది. గ్రాడ్యుయేట్ డిగ్రీతో పాటు, తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ సాధించింది. మోటివేషన్ స్పీకర్‌గా ఎంతోమందిలో స్ఫూర్తినింపుతోంది. 'దివ్యాంగుల'కు మెంటర్‌గా వ్యవహరిస్తోంది. పియానో అద్భుతంగా ప్లే చేస్తుంది. జెస్సికా జీవితకథ 'రైట్ ఫుటెడ్' పేరుతో డాక్యుమెంటరీగా వచ్చింది. రూత్ తల్లి కర్లీన్ 'జెస్సికా' గురించి చెప్పడంతో రూత్ ఆలోచనల్లో ఎంతో మార్పు వచ్చింది. ఆ చిన్నారి ఆ రోజు నుంచి జెస్సికాను కలవాలని ఉవ్విళ్లూరింది.

కల ఫలించింది.



కర్లీన్ తన కూతురు కోరిక తీర్చడానికి జెస్సికా గురించి గూగుల్‌లో ఎంతో శోధించింది. జెస్సికా ఫేస్‌బుక్ అకౌంట్ తెలుసుకుని తనతో మాట కలిపింది. తన కూతురు పరిస్థితి గురించి జెస్సికాకు వివరించింది. ఆ చిన్నారి కోరికనూ తెలియజేసింది. రూత్‌ను కలవడానికి జెస్సికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతే కూతురిని తీసుకుని కర్లీన్ అరిజోనాకు బయలుదేరింది. రూత్ కల ఫలించే సమయం రానే వచ్చింది. రూత్‌కు వంద అడుగుల దూరంలో జెస్సికా నిలుచుంది. ఒకరినొకరు చూసుకున్న ఆ ఇద్దరూ కొన్ని సెకన్ల పాటు నిశ్శబ్దంగా ఉండిపోయారు. రూత్, జెస్సికా దగ్గరికి ఆప్యాయంగా పరుగెత్తింది. చేతులు లేకపోతేనేం.. ప్రేమతో ఇద్దరూ ఆలింగనం చేసుకున్నారు. ఈ ఫొటో నెట్‌లో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

'రూత్‌ను చూడగానే నా చిన్నతనం గుర్తుకు వచ్చింది. నన్ను నేను మరోసారి తనలో చూసుకున్నాను. ఎంతో దూరం ప్రయాణించి నన్ను కలవడానికి వచ్చారు. ఆ ప్రేమను మాటల్లో చెప్పలేను. రూత్‌ను నాతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడింది. "నువ్వు నడిపే ఎయిర్‌ప్లేన్ ఏదీ" అని అడిగింది. వెంటనే తనను అక్కడికి తీసుకువెళ్లాను. అది చూసి రూత్ ఎంతో ఆనందించింది.'

- జెస్సికా కాక్స్



నవ్వుల్ నవ్వుల్

శ్రీధర్ : అలా వర్షంలో తడిసి వచ్చేకంటే ఓ గొడుగు కొనుక్కొని రావచ్చు కదా!

మిస్టర్ మేధావి : కొన్నాను. కొత్తది కదా.. తీస్తే తడిసిపోతుందని... వాడలేదు.

శ్రీధర్ : !!!!!!!!

చెప్పగలరా?

చీరలో ఉన్నా కానీ
మూరలో లేను
కరువులో ఉన్నా కానీ
ఎరువులో లేను
తాటిలో ఉన్నా కానీ
తారులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : చీకటి

జంతర్‌మంతర్:
1. అనుబంధం 2. నిరంతరం
3. పాలపొడి 4. పంచదార

జంబ్లింగ్ వర్డ్స్:
1. BILL 2. SIDE
3. WALL 4. RIDE

చుక్కలు కలపండి



నంద్యాల తీర్పు చరిత్రాత్మకం



విక్టరీ సంకేతం చూపుతున్న ఎంపీ రామ్మోహన్‌నాయుడు తదితరులు

● అభివృద్ధికి పట్టం కట్టిన ప్రజలు ● ఎంపీ రామ్మోహన్
● శ్రీకాకుళంలో టీడీపీ సంబరాలు

శ్రీకాకుళం సిటీ : నంద్యాల ఉప ఎన్నికలో ప్రజల తీర్పు చరిత్రాత్మకమని, అభివృద్ధికి ప్రజలు ఓటు వేశారని ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో ఫలితం వచ్చిన వెంటనే ఏడు రోడ్ల జంక్షన్‌లో జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. ఒక పక్క వర్షం కురుస్తున్నా లెక్కచేయలేదు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ చంద్రబాబు దక్షతకు ఈ ఎన్నికల ఫలితాలు అద్దం పట్టాయన్నారు. బాధ్యతను విసర్మించినందునే ప్రజలు ప్రతిపక్షాన్ని తిరస్కరించారన్నారు. తొలుత ఎన్టీఆర్, ఎర్రంనాయుడు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాణసంచా కాల్చి సందడి చేశారు. జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గౌతు శిరీష, ఇతర నాయకులు మిఠాయిలు తినిపించుకున్నారు. కార్యక్రమాల్లో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు మెట్ట సుజాత, టీడీపీ నేతలు జామి భీమశంకర్, కోరాడ హరగోపాల్, గుమ్మా నాగరాజు, ఎస్వీ రమణమాదిగ తదితరులు పాల్గొన్నారు.



బాణసంచా కాలుస్తున్న టీడీపీ శ్రేణులు

పాఠశాలల అభివృద్ధిలో పీఈటీలది కీలకపాత్ర

●డీఈవో ప్రభాకరరావు
●ప్రారంభమైన జిల్లా సెమినార్

(శ్రీకాకుళం సిటీ)

విద్యార్థుల్లో శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదపడతాయని డీఈవో ఆబోతుల ప్రభాకరరావు అన్నారు. జిల్లా వ్యాయామోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల సెమినార్ శ్రీకాకుళం అంబేద్కర్ ఆడిటోరియంలో సోమవారం ప్రారంభమైంది. ఈ సెమినార్‌ను డీఈవో.. జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం డీఈవో మాట్లాడుతూ క్రీడలు మనిషి శారీరక, మానసిక వికాసానికి తోడ్పడతాయన్నారు. దీంతోనే ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. పాఠశాలల అభివృద్ధిలో వ్యాయామోపాధ్యాయులది కీలక పాత్ర అన్నారు. పీఈటీలు విధిగా వ్యాయామ విద్యను విద్యార్థులకు అందించాలని సూచించారు. వర్క్‌షాప్‌లో సబ్జెక్టుల వారీగా చేపట్టాల్సిన విషయాలు నేర్చుకోవాలన్నారు. జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో జిల్లాను క్రీడల్లో ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీఈవో, డీఎస్‌డీవో, కృష్ణదాస్ , హాజరైన పీఈటీలు

జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బడి శ్రీనివాసకుమార్ మాట్లాడుతూ జిల్లాలోని 379 ఉన్నత పాఠశాలల్లో ప్లే ఫీల్డ్స్ ఏర్పాటుకు ప్రభుత్వం రూ.5లక్షల వంతున మంజూరు చేసినట్టు తెలిపారు. వ్యాయామోపాధ్యాయులు వీటిపై దృష్టి సారించాలన్నారు. ఇప్పటివరకూ జిల్లాలో 10 మినీ స్టేడియంలు నిర్మించామన్నారు. కొత్తగా రెండు స్టేడియంలను కలెక్టర్ మంజూరు చేశారని వెల్లడించారు. ఒకటి కొత్తూరు, మరొకటి నైర వ్యవసాయ కళాశాల వద్ద నిర్మించనున్నట్టు చెప్పారు.

పీహెచ్‌డీ గ్రహీతకు సత్కారం..

వ్యాయామ విద్యలో పీహెచ్‌డీ పొందిన శ్రీకాకుళం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల పీఈటీ కె.సుజాతకు సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంఘం కార్యదర్శి పి.సుందరరావు, జిల్లా వ్యాయామోపాధ్యాయుల సంఘ అధ్యక్షుడు వై.శేఖర్‌బాబు, ఉపాధ్యక్షుడు వై.పోలినాయుడు, రాష్ట్ర వ్యాయామోపాధ్యాయుల సంఘ కార్యదర్శి ఎం.రామకృష్ణ, జిల్లాలోని పాఠశాలల పీఈటీలు, పీడీలు పాల్గొన్నారు.

నవంబరు 5న జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్ ప్రవేశపరీక్ష

శ్రీకాకుళం సిటీ : నేషనల్ మీన్స్‌కం మెరిట్ స్కాలర్‌షిప్ ప్రవేశపరీక్ష నవంబరు 5న నిర్వహించనున్నారని డీఈవో ఎ.ప్రభాకరరావు సోమవారం తెలిపారు. ఈ పరీక్ష రాసేందుకు ఎనిమిదో తరగతి విద్యార్థులు అర్హులన్నారు. ఫీజు సెప్టెంబరు 20లోగా చెల్లించాలని చెప్పారు.

కరాటేలో రాజాం విద్యార్థుల ప్రతిభ

రాజాం అర్బన్: అనకాపల్లి రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో ఈనెల 27న నిర్వహించిన మొదటి ఓపెన్ నేషనల్ లెవెల్ కరాటే మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్(అవంతి కప్పు-2017) పోటీలో రాజాం ప్రాంతానికి చెందిన విద్యార్థులు ప్రతిభ చూపారని కోచ్ ఆర్.అనురాధ తెలిపారు. కుమితి భాగంలో శ్రీ విద్యానికేతన్ పాఠశాలకు చెందిన డి.సాయిగణేష్ ప్రథమస్థానాన్ని సాధించారు.

కాటా విభాగంలో సన్ స్కూల్‌కు చెందిన ఎస్.అమ్నితి ద్వితీయ స్థానాన్ని, శ్రీను తృతీయస్థానాన్ని, గణేష్ నాలుగోస్థానాన్ని సాధించారన్నారు. వీరికి హైదరాబాద్‌కు చెందిన కరాటే మాస్టర్ గు జాల్ సంస్థ జనరల్ సెక్రటరీ జావిద్‌ఖాన్ మాస్టర్ పతకాలను అందజేశారని చెప్పారు.



ప్రతిభ చూపిన విద్యార్థులతో కోచ్ అనురాధ



మాతృభాషను ఎన్నటికీ మరువలేమని లక్ష్మీనర్సుపేటకు చెందిన సైకత శిల్పి తరణిప్రసాద్ మిశ్రా అన్నారు. గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా సోమవారం వంశధార నదీ తీరంలో ఆయన వేసిన సైకత శిల్పం అందరినీ ఆకట్టుకుంది. గిడుగు తెలుగు భాషకు ఎనలేని కృషి చేశారని, ఆ మహానుభావుడిని గుర్తు చేసుకోవడం తెలుగుప్రజల బాధ్యతని ఆయన తెలిపారు.

-ఎల్.ఎన్.పేట

బాలల హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించిన ప్రసాద్

ఆమదాలవలస రూరల్ : బాలల హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర సభ్యుడిగా అమరావతిలో సోమవారం ఏపీ సెక్రటరీ సమక్షంలో పీవీవీ ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఉత్తమ పౌరుడిగా తీర్చిదిద్దాలంటే హక్కులు కాలరాయరాదని అన్నారు.


బాధ్యతలు స్వీకరిస్తున్న పీవీవీ ప్రసాద్

తోటపల్లి కాలువకు గండి

● నీట మునిగిన పంట పొలాలు ● ఆందోళనలో రైతులు

బూర్జ: మండలానికి సాగునీరు అందించే తోటపల్లి పిల్ల కాలువకు గండిపడింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో భారీగా చేరిన వరదనీటి కారణంగా మర్రిపాడు - తుడ్డలి గ్రామాల మధ్య తోటపల్లి కాలువ గట్టుకు గండిపడింది. దీంతో పంటపొలాల్లోకి కాలువ నీరు ప్రవహించింది. పొలాల్లోకి వరదనీరు చేరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కాలువ పనులు చేపట్టకపోవడం తోనే ఈ పరిస్థితి దాపురించిందని రైతులు వాపోతున్నారు. అధికారులు స్పందించి గండిని పూడ్చాలని రైతులు కోరుతున్నారు.


నారాయణపురం వద్ద నాగావళి ప్రవాహం


గండి కారణంగా నీటమునిగిన పంటపొలాలు

● నారాయణపురం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న నాగావళి

మండలంలో నారాయణపురం ఆనకట్ట వద్ద నాగావళి నది ఉధృతంగా ప్రవహిస్తుంది. తోటపల్లి కాలువల నుంచి విడిచిపెట్టిన నీటి ప్రవాహంతో ప్రస్తుతం నారాయణపురం వద్ద 47,900 క్యూసెక్కుల మేర నీటి ప్రవాహం ఉన్నట్టు జేఈ శివాజీ తెలిపారు. తోటపల్లి ఆనకట్ట వద్ద నీటిమట్టం ఎక్కువ కావడంతో అక్కడ గేట్లు ఎత్తి నీటిని విడిచిపెట్టడంతో నారాయణపురం వద్ద నీటి ప్రవాహం పెరిగిందన్నారు. మంగళవారం నాటికి నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టే అవకాశం ఉందన్నారు. బూర్జ - అల్లెన గ్రామాల మధ్య వరదనీరు పంటపొలాల్లోకి చేరింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

న్యాయవాదుల హక్కులు కాలరాయొద్దు


నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

ఆమదాలవలస : న్యాయవాదుల హక్కులను కాలరాయొద్దని ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బొడ్డేపల్లి మోహనరావు అన్నారు. సోమవారం ఆమదాలవలస బార్ అసోసియేషన్ ఎదుట లా కమిషన్ ఇచ్చిన 266 రిపోర్టు ప్రకారం అడ్వకేట్ చట్టం 1961 సవరణ చేస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని న్యాయవాదులు నిరసన తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సవరణలో న్యాయవాదులను కించపర్చడమే కాకుండా బార్ అసోసియేషన్ విషయాలలో కూడా జోక్యం చేసుకోవడానికి ఆస్కారం కలుగుతుందన్నారు. క్రమ శిక్షణ కమిటీలో వృత్తితో సంబంధంలేని వ్యక్తుల నియామకాన్ని ఖండించారు. ఈ సమావేశంలో కె.వి.రమణమూర్తి, వి.రమణ, సనపలప్రసాదరావు, ఎ.విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి


సమావేశంలో పాల్గొన్న న్యాయవాదులు, పోలీసులు

ఆమదాలవలస : వచ్చే నెల 9న శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని ఇన్‌చార్జి జడ్జి, జూనియర్ సివిల్ జడ్జి షేక్ మీరా ఖాసిమ్ సాహెబ్ అన్నారు. సోమవారం కోర్టు వద్ద న్యాయవాదులు స్థానిక పోలీసులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసుల పరిష్కారానికి న్యాయవాదులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు చాపర రమేష్, సాధు ధనుంజయరావు, హనుమంతు ప్రసాదరావు,న్యాయవాదులు తమ్మినేని అన్నంనాయుడు, సనపల ప్రసాదరావు , కెవి రమణమూర్తి, బి.సీతారాం, పి.వరహానర్సింహులు, చాపర ఉమామహేశ్వరీ, బార్‌అధ్యక్షుడు చింతాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలతో కాలనీలో నిలిచిన నీరు

● కలెక్టర్‌కు కాలనీవాసుల ఫిర్యాదు
● ఆగమేఘాలపై అధికారులు చర్యలు


కాలనీలో నిలిచిన నీరు

పొందూరు : మండలం తోలాపి గ్రామంలో కాలనీలో వర్షానికి భారీగా నీరు చేరింది. మూడురోజులుగా రెండడుగుల నీటిలో కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. కాలనీ నుంచి నీరు పక్కనే ఉన్న నారాయణపురం కాలువలోకి ఏర్పాటుచేసిన పిల్లకాలువ ఆక్రమణకు గురై మూసివేయడమే కారణం. దీంతో ఈ దుస్థితిపై కాలనీ వాసులు కలెక్టరుకు ఫిర్యాదు చేసారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సమస్యను పరిష్కించాలని అధికారులను ఆదేశించారు. దీంతో ఈఓఆర్‌డీ సత్యనారాయణ, సర్పంచ్ పి.సత్యవతి, పంచాయతీ కార్యదర్శులు ఆక్రమణ తొలగించి పిల్లకాలువను పునరుద్దరించి కాలనీ నుంచి నీటిని మళ్లించారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

అభివృద్ధికే పట్టం కట్టారు

● ప్రభుత్వ విప్ రవికుమార్

పొందూరు : అభివృద్ధికే నంద్యాం ప్రజలు పట్టం కట్టారని ప్రభుత్వ విప్ కూన రవికుమార్ అన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలలో మండల నాయకులతో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న రవికుమార్ ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. అభివృద్ధికి ఆటంకంగా ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించరని అన్నారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయఢంకా మోగిస్తుందన్నారు. ఈయనతో పాటు పొందూరు జడ్పీటీసీ లోలుగు శ్రీరాములనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు సీహెచ్ రామ్మోహన్, లైదాం సర్పంచ్ అనంత రామకృష్ణ, రాపాక ఎంపీటీసీ బలగ శంకరభాస్కర్ తదితరులున్నారు.


రవికుమార్ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

●ప్రతిపక్షనేతకు గుణపాఠం కావాలి


ఆమదాలవలసలో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

ఆమదాలవలస రూరల్ : నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి గెలుపు ప్రతిపక్షనేత జగన్‌కు గుణపాఠం కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రధాన రహదారిపై విజయోత్సవ ర్యాలీ నిర్వంచారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి-చెడు, ధర్మం- అధర్మానికి యుద్ధం చెప్పిన జగన్‌కు ఝలక్ తగిలిందని అన్నారు. బాణాసంచా పేల్చి పసుపు దండు సంబరాలు జరుపుకున్నారు. ఈ ర్యాలీలో మొదలవలస రమేష్, మెట్ట సుజాత, బోయిన బాల, కౌన్సిలర్లు గుడ్ల రాజ్యలక్ష్మి, సనపల డిల్లేశ్వరరావు, బోర గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

బూర్జ: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడం పట్ల మండలంలో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల కారణంగానే టీడీపీకి ప్రజలు పట్టం కట్టారని టీడీపీ నాయకులు స్పష్టం చేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు లంక జగన్నాధంనాయుడు, మజ్జి శ్రీరాములునాయుడు, వావిలపల్లి గౌరీశ్వరరావు, కె.కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

యస్‌డబ్ల్యూపీసీ నిర్మాణాలు వేగవంతం చేయండి

● డీపీఆర్‌సీ టీమ్ శ్రీకాకుళం కన్వీనర్ హేమసుందరరావు

సరుబుజ్జిలి : గ్రామాల్లో యస్‌డబ్ల్యూపీసీ (చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల) నిర్మాణాల త్వరితగతిన పూర్తి చేసేందుకు సిబ్బంది కృషి చేయాలని డీపీఆర్‌సీ టీమ్ శ్రీకాకుళం కన్వీనర్ హేమసుందరరావు అన్నారు. మండలంలోగల మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో యం.పావని ఆధ్వర్యంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో చెత్తనుంచి సంపద తయారీ కేంద్రాలను త్వరగా పూర్తిచేసేందుకు సిబ్బంది ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుతానికి ఐదు గ్రామ పంచాయతీలలో యస్‌డబ్ల్యు పీసీ నిర్మాణాలు కోసం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో స్థలాలను గుర్తించామన్నారు. మిగిలిన 11 పంచాయతీలలో త్వరలో నిర్మాణాలకు స్థలాలు గుర్తిస్తామని అన్నారు. ఎంపీడీవో యం.పావని మాట్లాడుతూ ఇప్పటి వరకూ మూడు యస్‌డబ్ల్యూపీసీ నిర్మాణాలు పూర్తి చేశామని తెలియజేశారు. ప్రభుత్వ లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో డిపిఆర్‌సి టీమ్ మెంబరు రాజు, సింహాచలం, స్థానిక ఈవోపీఆర్‌డి ఎం.విజయ భాస్కర్, ఎన్‌ఆర్ ఈజీయస్ ఏపీవో ఎ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

లింకు తెగిన గూడ్స్

ఆమదాలవలస : పలాస నుంచి విశాఖపట్నం వైపు వెళ్తున్న గూడ్స్ రైలు ఆమదాలవలస(శ్రీకాకుళం రోడ్) ఉత్తర క్యాబిన్ ఊసవానిపేట రైల్వే గేటు వద్ద కప్లింగ్ జారిపోవడంతో సోమవారం గూడ్స్ పెట్టెతో పాటు మరో రైలుపెట్టె ఇంజిన్‌తో వేరై గేటు సమీపంలో నిలిచిపోయింది. గార్డు ఇంజిన్ డ్రైవర్‌కు సమాచారం అందించడంతో సకాలంలో స్పందించి గూడ్స్‌తో వేరైన పెట్టెలను అనుసంధానం చేశారు. ఇది సర్వసాధారణమేనని పెద్దలోపమేమి కాదని అధికారులు చెబుతున్నారు.

300 పశువులకు టీకాలు

బూర్జ: మండలం చీడివలస గ్రామంలో కొల్లివలస పశువైద్యాధికారి జ్యోత్స్న ఆధ్వర్యంలో సోమవారం పశువులకు గాలికుంటువ్యాధి టీకాలను వేశారు. గ్రామంలో 300 పశువులకు గాలికుంటువ్యాధి టీకాలు వేసినట్టు ఆమె చెప్పారు. వర్షాకాలంలో వ్యాధులు సోకే అవకాశం ఉన్నందున టీకాలు వేస్తున్నామని తెలిపారు. పాడి పశువులకు గర్భస్థ మందులను అందజేసినట్లు చెప్పారు. సీజనల్ వ్యాధులపై రైతులకు అవగాహన కల్పించారు.

మాతృభాషాదినోత్సవంపై వ్యాసరచన పోటీలు

పొందూరు : మాతృభాషా దినోత్సవం సందర్భంగా మండలం తోలాపి జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పాఠశాలలో మంగళవారం మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. హెచ్‌ఎం కె.భూలక్ష్మీ, ఉపాధ్యాయులు ఎస్.రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు.

మిలియన్ మార్చ్‌ని విజయవంతం చేయండి

పొందూరు: సీపీఎస్ విధానాన్ని ప్రభుత్వం రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబరు 1 న నిర్వహించ తలపెట్టిన మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు కోరారు. మండలకేంద్రంలో మిలియన్‌మార్చ్ పోస్టరును విడుదల చేశారు. సీపీఎస్ విధానం రద్దు చేసేవరకు పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆర్.రామ్మోహనరావు, సీపీఎస్ ఉద్యోగ ప్రతినిధులు ఈశ్వరరావు, శ్రీనివాసరావు, కె.వెంకట రావు, అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరంలో 2న ఉచిత వైద్య శిబిరం

ధర్మవరం(ఎచ్చెర్ల): మండలంలోని ధర్మవరం గ్రామంలో జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో స్థానిక అసిరితల్లి యువజన సంఘం నేతృత్వంలో వచ్చే నెల 2వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ధర్మవరం పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. బీపీ, షుగరు, ఇతర వ్యాధులను పరీక్షించి మందులను ఉచితంగా అందజేస్తారు. వైద్యుల సలహా మేరకు శస్త్ర చికిత్సకు అవసరమైన రోగులను ఎంపిక చేసి వారికి చికిత్స అందజేస్తారని ఈ సందర్భంగా తెలిపారు.

గ్రంథాలయ పూర్వ అధ్యక్షుడి మృతికి సంతాపం

ఎచ్చెర్ల: జిల్లా గ్రంథాలయ సంస్థ పూర్వ అధ్యక్షుడు నటుకుల వెంకట సుబ్బారావు మృతికి రోటరీ క్లబ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సీవీ రాజులు, డి.శివశంకర్ సోమవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో కూడా శాఖా గ్రంథాలయాల ఏర్పాటుకు నటుకులు చొరవ చూపారన్నారు. సుబ్బారావు రెండో కుమారుడు, శ్రీకాకుళం సెంట్రల్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు నటుకుల మోహన్‌ను కలసి సంతాపం వ్యక్తం చేశారు.

వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించండి

రణస్థలం: చాలీచాలని వేతనాలతో దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నా వీఆర్‌ఏల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని ఆ సంఘనాయకులు సీతప్పడు, లక్ష్మీ కోరారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఈ మేరకు ధర్నా చేశారు. కనీస వేతనం రూ.18 వేలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.

జేఆర్‌పురంలో వెలగని వీధి దీపాలు

రణస్థలం: జేఆర్‌పురం పంచాయతీ పరిధి పలు వీధుల్లో విద్యుత్ దీపాలు లేక అంధకారం అలముకుంది. గత నెల రోజులుగా విద్యుత్ దీపాలు లేక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాపువీధి, ఎస్సీ కాలనీ, ఫ్రెండ్స్ కాలనీ, గిరికి పాలేం వీధుల్లో విద్యుత్ దీపాలు లేక రాత్రి పూట విషపురుగుల భారి పడే ప్రమాదం ఉందని భయపడుతున్నారు. అధికారులు స్పందించి విద్యుత్ దీపాలు వేయాలని కోరుతున్నారు.

ఉత్తమ విద్యను అందించాలి



పాఠశాలను పరిశీలిస్తున్న ఎంఈవో

పెద్దరావుపల్లి (లావేరు): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉత్తమవిద్యను అందించాలని ఎంఈవో ఎల్.ఈశ్వరరావు ఉపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం పెద్దరావుపల్లి ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీచేసారు. విద్యార్థుల స్థాయిని పరీక్షించారు. పాఠశాలలోని పలు రికార్డులను తనిఖీ చేశారు.

ఘనంగా అన్నదానం

రణస్థలం: మండల కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీ యూత్ ఆధ్వర్యంలో సోమవారం వినాయక నవరాత్రుల సందర్భంగా అన్నదానం చేశారు. యువత ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ముందుండం మంచి పరిణామమని ఎంపీపీ గొర్లె విజయ్‌కుమార్, డీజీఎం ఆనందరావు అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరిన్ని చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆక్రమణల తొలగింపునకు చర్యలు



ఆక్రమణలను గుర్తిస్తున్న తహసీల్దార్ తదితరులు

అజ్జరాం(ఎచ్చెర్ల): మండలంలోని అజ్జరాం రెవెన్యూ గ్రామ పరిధిలో ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపడుతున్నట్టు తహసీల్దార్ కిమిడి రామ్మోహనరావు తెలిపారు. అజ్జరాంలో పలు నీటి బందలను ఆక్రమించి నీలగిరి మొక్కలను పెంచుతున్నారని ఇటీవల గ్రీవెన్స్‌లో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారుల బృందం పరిశీలించింది. ఈ రెవెన్యూ గ్రామం పరిధిలో పలు బందల్లో కొన్నేళ్ల క్రితం ఆక్రమించుకొని నీలగిరి మొక్కలను పెంచుతున్నట్టు రెవెన్యూ అధికారులు గుర్తించారు. నీరు చెట్టులో భాగంగా మొక్కలను పెంచామని స్థానికులు రెవెన్యూ అధికారుల దృష్టికి తెచ్చారు. ఆక్రమణలను గుర్తించి తొలగిస్తామని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ ఎస్.రవి, రెవెన్యూ పరిశీలకులు కె.వైకుంఠరావు, వీఆర్వో అసిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

● ఎచ్చెర్ల మండల సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి



మండల సమావేశంలో పాల్గొన్న జడ్పీ చైర్ పర్సన్, ఎంపీపీ తదితరులు

ఎచ్చెర్ల: ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటం వల్ల అంటువ్యాధులు ప్రబలకుండా అప్రమత్తం కావాలని జడ్పీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ బీవీ రమణారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముందని, అప్రమత్తంగా ఉండాలన్నారు. కాలువలు శుభ్రం చేయడం, తాగునీటిని అందించడంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. కేంద్రాల పనితీరు మరింత మెరుగుపర్చి అన్న అమృతహస్తం పథకాన్ని సక్రమంగా అమలుచేయాలన్నారు. గర్భిణులు బాలింతలకు, పిల్లలకు సక్రమంగా అన్న అందించాలన్నారు. వేసవి కానుకలో భాగంగా పాఠశాల విద్యార్థులకు కందిపప్పు పంపిణీ కాలేదని కేశవరావుపేట సర్పంచ్ పొందూరు భీమారావు సభ దృష్టికి తీసుకురాగా, సమస్యను పరిష్కరిస్తామని ఎంఈవో కారు పున్నయ్య వివరించారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులు, పంట సంజీవని, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను ఈసీ ఎ.నరేంద్ర వివరించారు. ఈవో పీఆర్డీమోహన్‌కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో జియోట్యాగింగ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. నారాయణపురం కుడి కాలువ ద్వారా శివారు గ్రామాలకు సాగునీరందించే చర్యలు చేపట్టాలని పలువురు సభ్యులు కోరారు. ఆగస్టు పూర్తవుతున్నా నేటికీ ఉబాలు పూర్తికాలేదని, దీంతో రైతులు ఆందోళనలో ఉన్నారని సభ్యులు వివరించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో బీబీ మిశ్రో, డిప్యూటీ తహసీల్దార్ బలివాడ శ్రీహరిబాబు, ఏవో బాడాన ఉషారాణి, పీహెచ్‌సీ వైద్యులు ఎస్.శ్రీనివాసరావు, సీహెచ్.బాలసుందర్, ట్రాన్స్‌కో ఏడీఈ మధుకుమార్, వివిధ శాఖల ఏఈలు శ్రీవల్లి, అప్పలనాయుడు, ఈశ్వరరావు, గోవిందరావు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ డాక్టర్ అనుపమ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సుగుణ, శోభారాణి వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రన్న బీమా చెక్కులను అందజేశారు.

నంద్యాలలో విజయంపై టీడీపీ శ్రేణుల సంబరాలు



రణస్థలంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం



వెంకటాపురంలో బాణసంచా కాలుస్తున్న కార్యకర్తలు

రణస్థలం: నంద్యాల ఉప ఎన్నికలో భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపొందడంతో టీడీపీ శ్రేణుల్లో సందడి వాతావరణం కనిపించింది. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీపీ కార్యాలయం ప్రాంగణంలో యువనేత నడుకుదిటి ఈశ్వరరావు, ఎంపీపీ గొర్లె విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధిని చూసి అక్కడ ప్రజలు టీడీపీకి పట్టం కట్టారన్నారు. జగన్‌కి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. కాకినాడ ఎన్నికల్లో సైకిల్ దూసుకుపోవడం తథ్యమని జోస్యం చెప్పారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ గెలుపు ప్రతి కార్యకర్తలోను ఉత్సాహాన్ని నింపిందని, ఇదే స్ఫూర్తితో 2019 ఎన్నికల్లో టీడీపీ గెలుస్తుందన్నారు. అనంతరం జాతీయరహదారిపై ర్యాలీ తీశారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం ఆనందరావు, కలిశెట్టి సహదేవుడు, లంక శ్యామలరావు, కనకారావు, కెళ్ళ హేమంతుకుమార్, దుర్గాసి రామారావు, లెంక అప్పలనాయుడు, పైడియ్యరెడ్డి, మైలపల్లి పోలీసు, మైలపల్లి వెంకటేష్, కోరాడ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

లావేరు: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం పట్ల ఆ పార్టీశ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మండల టీడీపీ అధ్యక్షుడు ముప్పిడి సురేష్, ప్రధాన కార్యదర్శి పిన్నింటి మధుబాబు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ నంద్యాల ఎన్నికల ఫలితం వైసీపీకి చెంపదెబ్బలా తగిలిందన్నారు. ఇదే స్ఫూర్తితో మండలంలోని నాయకులు, కార్యకర్తలు పనిచేసి టీడీపీ నిబలోపేతం చేయాలని కోరారు. వెంకటాపురం, పెద్దలింగాలవలస, తాళ్లవలస తదితర గ్రామాల్లో కార్యకర్తలు బాణసంచా కాల్చారు. మండలవిప్ లంక రాంబాబు, తాళ్లవలస సర్పంచ్ ముప్పిడి మురళీమోహన్, టి.శ్రీరాములనాయుడు, మీసాల వెంకటరమణ, నడిమింటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పనిచేసే ప్రభుత్వాన్ని కోరుకున్నారు



విలేఖరులతో మాట్లాడుతున్న కలిశెట్టి

రణస్థలం: పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారని టీడీపీ శిక్షణ శిబిరం డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. సోమవారం విలేఖర్లతో మాట్లాడుతూ ధర్మం గెలిచిందని, ప్రతేపక్షనేత జగన్మోహన్‌రెడ్డి పనితీరు మార్చుకోవాలన్నారు. మంచి పరిపాలనాదక్షుడిగా పేరున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. నంద్యాలలో జగన్ గారడీలు పనికిరాలేదని, అభివృద్ధిని చూసి ప్రజలు టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించారన్నారు. జగన్ పరుషమైన మాటలు, ప్రవర్తన దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసిందని, హద్దులు మీరి మాట్లాడటంతో ఈసీ నోటీసులిచ్చిందన్నారు. ఈ విజయం నేతలు, కార్యకర్తలకు మరింత బాధ్యత పెంచిందన్నారు. దుర్గాసి రామారావు, దన్నాన సత్తిబాబు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన ఉండాలి



అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రణస్థలం: అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని ఎస్ఎఫ్ఎం వి.సోమేశ్వరరావు అన్నారు. సోమవారం చేతనా స్కూల్ విద్యార్థులకు ఈ మేరకు అవగహన కల్పించారు. ఆయిల్‌తో కూడిన మంటలు వచ్చినపుడు ఏవిధంగా నివారించవచ్చునో పలువిన్యాసాల ద్వారా విద్యార్థులకు తెలియజేశారు. ప్రమాదంలో మనుషులు చిక్కుకుంటే రక్షించే చర్యలను వివరించారు. ఫైర్ సిబ్బంది వి. భాస్కరరావు, సత్యనారాయణ, టి.జనార్దనరావు, టి.మోహనరావు, ఎస్.మోహనరావు పాల్గొన్నారు.

జ్ఞానజ్యోతి కళాశాలలో వ్యాసరచన పోటీలు

నరసన్నపేట: వ్యవహారిక భాషోద్యమ మూలపురుషుడు గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని సోమవారం స్థానిక జ్ఞానజ్యోతి డిగ్రీ కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మాతృభాష మృత కాకుండా విద్యార్థులు, ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలు అనే అంశంపై ఈ పోటీలను చేపట్టారు. సుమారు 230 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చింతు కృష్ణారావు, ఏవో అప్పారావు, తెలుగు అధ్యాపకులు రుగడ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

నీతివంతమైన పాలనకు నంద్యాల ఫలితాలే నిదర్శనం

● సంబరాల్లో టీడీపీ శ్రేణులు

నరసన్నపేట: నీతివంతమైన పాలనకు నంద్యాల ఉపఎన్నిక ఫలితాలే నిదర్శనమని స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించే చంద్రబాబు నాయకత్వానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. ఈ ఫలితాలను ఆదర్శంగా తీసుకొని బాధ్యతాయుతంగా పనిచేస్తామని ఆయన తెలిపారు. వైసీపీ నాయకులు ఇప్పటికైనా తమ తీరు మార్చుకోకపోతే 2019 ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా స్థానం కూడా దక్కదని హితవుపలికారు. చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చాలని జగన్ చేసిన వాఖ్యలు ఇప్పుడు ఎవర్ని నంద్యాల ప్రజలు కాల్చారో చెప్పాలని టీడీపీ నాయకులు ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్య విధానానికి ప్రజలు పట్టం కట్టారన్నారు. ఫలితాలను దృష్టిలో ఉంచుకుని గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి సమష్టి కృషి చేస్తామని మండల ప్రత్యేక ఆహ్వానితుడు శిమ్మ పాపినాయుడు, జడ్పీటీసీ ప్రతినిధి చింతు పాపారావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ చిట్టిబాబు అన్నారు. అనంతరం టీడీపీ కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ టౌన్ అధ్యక్షుడు కింజరాపు రామారావు, ఎంపీటీసీ సభ్యుడు పీస కృష్ణ, జామి వెంకట్రావు, తాళాభక్తుల గోవిందరావు వార్డు సభ్యులు పాల్గొన్నారు.




నరసన్నపేట : బాణాసంచా కాల్చుతున్న టీడీపీ నాయకులుపోలాకి : మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

● సంక్షేమ పథకాలే గెలిపించాయి

పోలాకి: టీడీపీ అమలు చేసిన సంక్షేమ పథకాలే నంద్యాల ఉప ఎన్నికలో పార్టీ అభ్యర్థిని గెలిపించాయని పోలాకి టీడీపీ నాయకులు తమ్మినా భూషణరావు, మిరియప్పల్లి వెంకట అప్పలనాయుడు, కిల్లివేణు, బైరిభాస్కరరావు, లుకలాపు రాంబాబు వెల్లడించారు. సోమవారం మండల పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ తమ పార్టీ అధినేత చంద్రబాబుపై ప్రతిపక్ష నేత జగన్ అసభ్య పదజాలంతో దూషించినందుకే ఓటమి పాలయ్యారన్నారు. రానున్న ఎన్నికల్లో ఇదేస్ఫూర్తితో టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వైసీపీకి ప్రజలు తగిన బుద్ధిచెప్పారని తెలిపారు.

క్రీడల్లో రాణిస్తే గుర్తింపు



వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న డా. గొలివి మోహనరావు

నరసన్నపేట : క్రీడల్లో రాణిస్తే తక్కువ సమయంలో తగిన గుర్తింపు లభిస్తుందని ప్రముఖ వైద్యులు గొలివి మోహనరావు అన్నారు. సోమవారం స్థానిక ఎంఎల్ఆర్ నాయుడు డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మనోల్లాసంతోపాటు శారీరక, మానసిక వికాసానికి దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ముద్దాడ రఘు పతి నాయుడు, కరస్పాండెంట్ ముద్దాడ బాలభూపాలనాయుడు, ప్రిన్సిపాల్ మెండ దాసునాయుడు, చిట్టి మెహనరావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గణేష్ పట్నాయక్, నీలం తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్ జేఈగా నాగభూషణ్

సారవకోట : మండలం ఆర్‌డబ్ల్యూఎస్ జేఈగా ఎ. నాగభూషణ్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన విజయనగరం జిల్లా సాలూరు నుంచి బదిలీపై సారవకోట వచ్చారు. ఇక్కడ పనిచేసిన జేఈ గోపాలకృష్ణను పోలాకికి బదిలీ చేశారు.

సరఫరాకు జింకు సిద్ధం

సారవకోట : మండలానికి జింకు సరఫరా చేసేందుకు 10టన్నుల జింకు వచ్చిందని ఏవో ఎల్.మురళీధర్ తెలిపారు. వంద శాతం సబ్సిడీపై రైతులకు జింకు సల్ఫేట్ సరఫరా చేయనున్నట్లు చెప్పారు.

చెరువును తలపిస్తున్న వీధి



గోపాలపురం వీధిలో చేరిన వరద నీరు

సారవకోట : మండలం గోపాలపురం గ్రామ వీధి రోడ్డు చెరువును తలపిస్తోంది. అల్పపీడనం కారణంగా కురుస్తున్న వర్షాలకు రోడ్డుపై, ఇళ్లలోకి నీరు చేరుతుందని పొన్నాన చిన్నమ్ముడు తెలిపారు. ఈ గ్రామానికి భూగర్భ కాలువలు మంజూరయ్యాయని అయితే పనులు చేపట్టకపోవడంతో అవస్థలు పడుతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. అధికారులు దృష్టిసారించి వీధిలో నీరునిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై సర్వే

సారవకోట : మండలంలో మరుగుదొడ్లపై సర్వే 77శాతం పూర్తయిందని ఎంపీడీవో ఎం. ఈశ్వరరావు తెలిపారు. మండలంలో 5,500 కుటుంబాలకు మరుగుదొడ్లు లేవని స్పష్టమవుతోందని అన్నారు. 7వేల కుటుంబాలకు సర్వే నిర్వహించి 5వేల మందికి ఆన్‌లైన్‌లో నమోదు చేశామని చెప్పారు. మరుగుదొడ్లు లేని వారికి నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

వంశధార నదికి నక్షత్ర హారతి

శ్రీముఖలింగం (జలుమూరు): శ్రీముఖలింగం వద్దగల వంశధారనదికి సోమవారం అర్చకులు నక్షత్రహారతిని అందించి దీవించారు. తొలుత నదికి సంకల్పం చెప్పి గణపతిపూజ నిర్వహించి పుణ్యాహవచనం చేసిన అనంతరం నక్షత్ర హారతిని అందించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నారాయణమూర్తి, అప్పారావు, సింహాచలం, శ్రీకృష్ణ, చైతన్య, పలువురు భక్తులు పాల్గొన్నారు.

అర్హులందరికీ బీసీ రుణాలు

పోలాకి: అర్హులైనవారందరికీ బీసీ రుణాలు మంజూరు చేస్తామని మండల పరిషత్ సలహాదారు తమ్మినాన భూషణరావు అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల బీసీ రుణాలకు దరఖాస్తుదారులకు మౌఖికపరీక్షలు నిర్వహించామన్నారు. గతంలో రుణబకాయి లేకుండా ఉన్నవారికి రుణాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అభ్యర్థుల నిజ ధ్రువపత్రాలు పరిశీలించి బ్యాంక్ అనుమతి పొందిన అభ్యర్థులకు యూనిట్ల రుణం మంజూరుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఆయన వెంట టీడీపీ నాయకులు ఎం.వి.నాయుడు, కే.వేణు, బైరిబాస్కరరావు, రాంబాబు తదితరులున్నారు.

అరుణ సేవలు శ్లాఘనీయం

నరసన్నపేట: మహిళా హక్కుల సాధనకు అట్టాడ అరుణ చేసిన సేవలు శ్లాఘనీయమని ప్రముఖ కథారచయిత అట్లాడ అప్పలనాయుడు అన్నారు. సోమవారం కోమర్తి గ్రామంలో రైతాంగ పోరాట నాయకురాలు, మహిళ హక్కుల సాధనకు పోరాటం చేసిన అట్టాడ అరుణ వర్ధంతి సందర్భంగా సంస్మరణ సభను నిర్వహించారు. మహిళల్లో అరుణోదయం నింపిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. అనంతరం ఆమె స్మారకార్థం జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు నేతింటి నీలంరాజు, మామిడి క్రాంతి, సర్పంచ్ శిమ్మ జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

నరసన్నపేట: స్థానిక గ్యాస్ ఏజెన్సీ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. జాతీయ రహదారిపై నరసన్నపేట నుంచి కోమర్తి వైపు వెళ్తున్న గ్యాస్‌దిమ్మలను పంపిణీ చేసే ఆటోను వెనుక నుంచి బొలెరా వాహనం ఢీకొంది. దీంతో ఆటో అదుపు తప్పింది. ఈప్రమాదంలో గ్యాస్ డెలివరీ చేసే బాయ్స్‌కు గాయాలయ్యాయి.

బుడితిలో అన్నదాన కార్యక్రమం

సారవకోట : బుడితి మొర్రివీధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెయ్యి మంది వరకు భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

గ్యాస్ సమాచారం

నరసన్నపేట: స్థానిక హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు ఈనెల 27న బుక్‌చేసిన వారికి, ఈనెల 26న బుక్ చేసిన ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు మంగళవారం గ్యాస్ పంపిణీ చేయనున్నారు.

నరసన్నపేటలో సినిమాలు

శ్రీదేవి	-	ఆనందో బ్రహ్మ
రాజేశ్వరి	-	వివేకం
శ్రీవెంకటేశ్వర	-	జయ జానకి నాయక

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయండి

●యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్

జలుమూరు: ప్రభుత్వ పాఠశాలల్లో క్రమశిక్షణతో కూడిన గుణాత్మకమైన విద్యను అందించి పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు పాటుపడాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ పిలుపునిచ్చారు. మండలం శ్రీముఖలింగం, అచ్యుతాపురం, యలమంచిలి, ఉన్నతపాఠశాలలను సోమవారం సందర్శించి ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడానికి తగు సూచనలను ఉపాధ్యాయులకు వవరించారు. ఈ సందర్భంగా కలసిన విలేకర్లుతో మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దు కోరుతూ విజయవాడలో వచ్చేనేల 1న మిలియన్ మార్చ్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

● వచ్చేనెల 9 నుంచి రాష్ట్ర మహాసభలు

ఉత్తరాంధ్రలోనే తొలిసారిగా వచ్చేనెల 9, 10, 11, తేదీల్లో శ్రీకాకుళంలో యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు గిరిధర్ తెలిపారు. ఈ మహాసభలకు ఉపాధ్యాయులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు ఉమ్మడి రూల్స్ అమలుచేసి పదోన్నతులు కల్పించాలని సీనియర్ ఉపాధ్యాయులకు జేఎల్, డైట్ లెక్చరర్స్, డిప్యూటీ డీఈవలో పదోన్నతి కల్పించాలని ఆయన డిమాండు చేశారు. ఈ సమావేశంలో యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు కుప్పిలి కామేశ్వరరావు, జిల్లా కార్యదర్శి కోరాడ వైకుంఠరావు, మండలశాఖ అధ్యక్ష కార్యదర్శులు జి.రాము, లక్ష్మణరావు, పురుషోత్తం, గిరి, రాజారావు తదితరులు పాల్గొన్నారు.



బుడితి ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న గిరిధర్

ఫిర్యాదుల విభాగానికి వినతుల వెల్లువ

నరసన్నపేట: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఫిర్యాదుల విభాగానికి పలువురు తమ సమస్యలను పరిష్కరించాలని వినతులను అందజేశారు. రేషన్ కార్డులో పేరు నమోదు చేయాలని, అలాగే పింఛన్లు మంజూరు చేయాలని, ఇళ్ల నిర్మాణంకు పట్టాలు ఇవ్వాలని పలువురు వినతులు సమర్పించారు. రెవెన్యూశాఖకు చెందిన పలు వినతులను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ జల్లేపల్లి రామారావు, ఎంపీడీవో విద్యాసాగర్, ఏఈ చంద్రమౌళి వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

పోలాకి: సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఫిర్యాదుల విభాగంలో పలు వినతులు వచ్చాయి. ఇందులో ఉపాధి హామీ వేతనదారులకు బకాయి బిల్లులు చెల్లించాలని, నిర్మించిన మరుగుదొడ్లకు నిధులు విడుదల చేయాలని, వికలాంగులకు పింఛన్ మంజూరు చేయాలని, కాలనీ ఇళ్లు మంజూరు చేయాలని దరఖాస్తులు అందాయి. ఎంపీడీవో టి.అలివేలు మంగమ్మ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ అధికారి రవికుమార్, సూపరింటెండెంట్ బలగ ప్రకాష్, వెలుగు ఏపీఎం సాయిబాబా, ఏపీవో సీతారాం, హౌసింగ్ ఏఈ రమేష్ తదితరులున్నారు.

ఎం.ఆర్. యాప్‌తో టీకా వేసుకోని చిన్నారులు గుర్తింపు

జలుమూరు: కొత్తగా వచ్చిన ఎం.ఆర్. యాప్‌తో తట్టు, పొంగు వ్యాధి నివారణకు ఎంతమంది పిల్లలకు టీకాలు వేసాము మరి ఎంతమంది పిల్లలకు టీకాలు వేయాల్సి ఉందనేది గుర్తించవచ్చునని జలుమూరు, అచ్యుతాపురం వైద్యాధికారులు ఆర్.నిహారిక, వి.విజయలక్ష్మిలు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నూతనంగా వచ్చిన యాప్ వివరాలను అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ యాప్‌లో 4 అంశాలను పొందుపరుస్తున్నట్లు వారు తెలిపారు. మండలంలోగల పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు, అంగన్‌వాడీల్లో, బడిబయట పిల్లల వివరాలు, ఇతర వివరాలు పొందుపరుస్తున్నట్లు వివరించారు. శతశాతం చిన్నారు లకు ఎం.ఆర్ టీకా వేసుకునేలా తోడ్పాటునం దించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో పి.వాసుదేవరావు, ఎంఈవో బమ్మిడి మాధవరావు, ఆరోగ్యవిస్తరణాధికారి చిన్నరాజులు, అంగన్‌వాడీ సూపరువైజర్లు ప్రియంవద, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష బిల్వార్చన

పాలకొండ రూరల్: పట్టణంలోని కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో సోమవారం లక్ష బిల్వార్చన ఘనంగా నిర్వ హించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అర్చకుడు జోస్యుల ఆంజనేయశర్మ ఆధ్వర్యంలో మహిళ లతో సామూహిక కుంకుమ పూజలు చేయించారు. కార్య క్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


లక్ష బిల్వార్చన చేస్తున్న మహిళలు

నీట మునిగిన పొలాలు

● పరిశీలించిన ఆర్డీవో
● వరదనీరు మరింత పెరిగితే పునరావాసం


రావాడ గెడ్డ వరద ఉధృతిని పరిశీలిస్తున్న ఆర్డీవో

పాలకొండ టౌన్: నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలకు వాగులు, వంకలు, నదుల్లో నీరు ఎక్కువై ప్రవహిస్తూ వేలాది ఎకరాల పంట పొలాల్లో చేరింది. పాలకొండ మండలం వీపీరాజు పేట, పాలకొండ, తుమరాడ, తంపటాపల్లి, గోపాలపురం తదితర ప్రాంతాల్లో నీట మునిగిన పొలాలను సోమవారం ఆర్డీవో ఆర్.గున్నయ్య పరిశీలించారు. వెంటనే నష్ట వివరాలను అంచనా వేయాలని తహసీల్దార్ జి.మంగును ఆదేశించారు. వీపీరాజుపేట వద్ద జంపరకోట గెడ్డకు మూడు చోట్ల గండి పడడంతో గ్రామంలోకి వరదనీరు చొచ్చుకు వచ్చే ప్రమాదం ఉందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకురాగా వరదనీరు గ్రామంలోకి వస్తే పునరావాసం కల్పించాలని తహసీల్దార్ కు సూచించారు. గెడ్డకు పడిన గండ్లు పూ డ్చేందుకు చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులతో ఫోన్‌లో మాటాడారు. పాలకొండ- పార్వతీ పురం రహదారిపై వరదనీరు తగ్గేంతవరకు పోలీస్, రెవెన్యూ యంత్రాంగం అందుబాటులో ఉండాలన్నా రు. రావాడగెడ్డ, ఓనిగెడ్డ, జంపరకోటలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని రైతులు ఎవరూ గెడ్డలు దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. పాలకొండలోని నీటమునిగిన గారమ్మ కాలనీని సందర్శించారు. వరదనీరు కాలనీలోకి మరింత చేరితే పునరావాసం కల్పించాలని తహసీల్దార్‌కు సూచించారు. వరద తగ్గుముఖం పట్టేంతవరకు రెవెన్యూ అధికారులు కాలనీలోనే ఉండాలన్నారు. స్థానికులకు ఎటువంటి ఇబ్బంది తలెత్త కుండా చర్యలు చేపట్టాలని నగరపంచాయతీ కమిషనర్ బాలాజీప్రసాద్‌కు సూచించారు. ఈ సందర్భంగా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వారాడ సుమంత్‌నాయుడు మా ట్లాడుతూ గెడ్డల వల్ల తరచూ రైతులు పం ట నష్టపోతున్నారని, బలహీనంగా ఉన్న గెడ్డ గట్లను పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకో వాలని ఆర్డీవోను కోరారు. డీఎస్‌వో లిల్లీ పుష్పనాథం, ఆర్ఐలు తిరుపతిరావు, రమేష్, వీఆర్వో శ్రీను తదితరులు ఉన్నారు.

గారమ్మ కాలనీలోకి వరద నీరు..

భారీ వర్షాలకు గారమ్మ కాలనీ, గాయత్రీనగర్ కాలనీల్లోకి భారీగా వరదనీరు చేరింది. ఓనిగెడ్డ, పోతులగెడ్డలకు మధ్యలో గారమ్మకాలనీ ఉంది. ఆ రెండు గెడ్డలు పోటెత్తడంతో వరదనీరంతా కాలనీలోకి చేరిం ది. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. కొన్ని ఇళ్లల్లోకి వరదనీరు ప్రవేశించడంతో ఇళ్లల్లో కూడా ఉండలేని పరిస్థితి నెలకొంది. వరద నీటితో విషస ర్పాలు ఇళ్లల్లోకి వచ్చే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.


గారమ్మ కాలనీని పరిశీలిస్తున్న ఆర్డీవో గున్నయ్య


గారమ్మకాలనీ చుట్టూ చేరిన వరద నీరు

అసంపూర్తిగా వంతెనల నిర్మాణం


గొయిదిగెడ్డ వద్ద వంతెన నిర్మాణం (ఇన్‌సెట్‌లో) కృష్ణారావు(ఫైల్)

● పొంగిపొర్లుతున్న గెడ్డలు
● వెళ్లేందుకు అవకాశం లేక వ్యక్తి మృతి

సీతంపేట: కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పాలకొండ- సీతం పేట ప్రధాన మార్గంలో ఉన్న గెడ్డలు ఆది వారం రాత్రి ఒక్కసారిగా పొంగి ప్రవహిం చడంతో సీతంపేటకు చెందిన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆసుపత్రికి తీసు కువెళ్లేందుకు అవకాశం లేక మార్గమధ్యంలో ప్రాణాలు కోల్పోయిన సంఘటన జరిగింది. ప్రభుత్వం రెండేళ్ల కిందట సీతంపేట, పాలకొండ ప్రధాన రహదారిలో పలుచోట్ల నాలుగు బ్రిడ్జిల నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేసింది. గత ఏడాది బ్రిడ్జి పనులు ప్రారంభమైనా నేటికీ పూర్తి కాలే దు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ఏజెన్సీలో వర్షాలు ముమ్మరంగా కురుస్తున్నాయి. వాబగెడ్డ, గొయిదిగెడ్డ, అడ్డాకులగూడ వద్ద ఉన్న గెడ్డలు పొంగడంతో ఆదివారం రాత్రి తొమ్మిది గంటల తరువాత పాలకొండ నుంచి సీతంపేట, కొత్తూరు వైపు రాకపో కలు నిలిచిపోయాయి. పాలకొండ నుంచి కొత్తూరు, కొత్తూరు నుంచి పాలకొండ వైపు వెళ్లే వాహనచోదకులు, ఇబ్బందిపడ్డారు. సో మవారం తెల్లవారుజామున ఐదు గంటల వరకు గెడ్డల ఉధృతి తగ్గుముఖం పట్టలేదు. సీతంపేటకు చెందిన శీమల కృష్ణారావు (50) ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదానికి గురై తలకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలిం చేందుకు ప్రయత్నించగా గెడ్డలు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో ఈమార్గం గుండా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీంతో కృష్ణారావు మార్గమధ్యంలోనే మృత్యువాత పడ్డాడు. అసంపూర్తి గా ఉన్న వంతెన కారణంగా తమ ఇంటి ఆధారమైన కృష్ణా రావు మృతి చెందినట్లు భార్య రమణమ్మ, కుమార్తె మణిమాల, ఇతర కుటుంబ సభ్యు లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ ఆధారం కోల్పోవడంతో వారంతా కన్నీరు మున్నీరవుతున్నారు.


కుసిమిగెడ్డ వద్ద నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి


పొంగి ప్రవహిస్తున్న వాబగెడ్డ

190 రోజులకు చేరిన రిలే దీక్షలు

వాల్తేరు(సంతకవిటి): వాల్తేరు- ఇసు కలపేట గ్రామాల మధ్య నాగావళి నదిపై వంతెన నిర్మాణం చేపట్టాలని కోరుతూ పోరాట సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు సోమవారం నాటికి 190 రోజులకు చేరుకున్నాయి. ఈసంద ర్భంగా పోరాట కమిటీ కన్వీనర్ జి.నారా యణరావుస్వామి మాట్లాడుతూ ఉద్య మాన్ని శాంతియుతంగా, గాంధేయమా ర్గంలో చేపడుతున్నామని, అయితే ఇంత వరకు ప్రభుత్వం స్పందించలేదన్నారు. వంతెన సాధించేవరకూ పోరాటం సాగు తుందన్నారు.

సినిమాలు

పాలకొండ
శ్రీరామ-నేనే రాజు నేనే మంత్రి
శ్రీవెంకటగౌరి- జయ జానకి నాయక

వీరఘట్టం
బీఎంఆర్- జయ జానకి నాయక

నంద్యాలలో టీడీపీ విజయంతో సంబరాలు



పాలకొండ, వీరఘట్టం పట్టణాల్లో స్వీట్లు పంచుకుంటున్న టీడీపీ నాయకులు


వీరఘట్టంలో డప్పులు వాయిస్తూ కార్యకర్తల సంబరం

పాలకొండ రూరల్: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో ఇక్కడి టీడీపీ శ్రేణులు సోమవారం సంబరాలు నిర్వహించాయి. ఫలితాలు వెలు వడి న వెంటనే టీడీపీ పట్టణ అధ్యక్షుడు గంటా సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలుకోటదుర్గమ్మ ఆలయ కూ డలి వద్ద బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి పెట్టారు. అం తకు ముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. ఇవే ఫలితాలు కాకినాడ కార్పొరేషన్ ఎన్నిక ల్లోనూ వస్తాయని, అక్కడ కూడా టీడీపీ విజ యం సాధిస్తుం దని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కోటదుర్గమ్మ ఆల య కమిటీ చైర్మన్ దుప్పాడ పాపినాయుడు, ఆసుపత్రి కమిటీ చైర్మన్ వెన్నపు శ్రీనివాసరావు, నాయకులు కర్నేన అప్పల నాయుడు, దుప్పాడ వెంకటరమణ, శంకరరావు, వావిలపల్లి రాజారావు పాల్గొన్నారు.

అదేవిధంగా టీడీపీ గెలుపుపై జడ్పీటీసీ సభ్యుడు సామంతుల దామోదరరావు, గుమ్మిడి సింహాద్రి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

వీరఘట్టం: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూ మా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడంతో ఇక్కడి టీడీపీ నాయకులు సోమవారం విజయోత్సవ సంబరం నిర్వహిం చారు. డప్పులు, డ్యాన్స్‌లతో ర్యాలీ నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టారు.

కార్యక్రమంలో టీడీపీ మండల, పట్టణ అధ్య క్షులు రౌతు దామోదరరావు, జామి లక్ష్మీనారాయణ, నీ టి సంఘం అధ్యక్షుడు పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, నాయకులు బల్లా హరిబాబు, ఉదయాన హరిబాబు, ఉప సర్పంచ్ పిన్నింటి దుర్గారావు, మోటార్ యూనియన్ నాయ కులు చుక్కా శ్రీనివాసరావు, సాధు నారాయణరావు, కోడారు శ్రీనివాసరావు, సతివాడ రామమూర్తి, నిర్మల, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

'జనం ఎవరివైపో తేలిపోయింది'

మెళియాపుట్టి: ప్రజలు ఎవరికి బట్టలు ఊడదీశారో నంద్యాలలో తేలిపోయిందని పాతపట్నం ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి అన్నారు. సోమవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ తమ కష్టాన్ని గుర్తించి ప్రజలు టీడీపీ అభ్యర్థికి ఓట్లు వేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వంటి నాయకులను నోటికొచ్చినట్టు తిట్టడం ప్రజలకు బాధ కలగడం తోనే ఇంత మెజార్టీ ఇచ్చారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో సైతం మళ్లీ ప్రజలు టీడీపీ వైపే ఉంటారని చెప్పడానికి నంద్యాల ఫలితమే నిదర్శనమని పేర్కొన్నారు. జగన్‌కు వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా సైతం రాకపోయినా ఆశ్చర్య పోనక్కర్లేదని తెలిపారు.

నీట మునిగిన పంట పొలాలు


పంట పొలాల్లో చేరిన వర్షం నీరు

హిరమండలం: మండలంలో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పలు గ్రామాల్లో పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. కాలువలు, గెడ్డలు పొంగిపొర్లుతుండడంతో చెరువుల్లో భారీగా వరద నీరు చేరుతోంది. దీంతో ధనుపురం, తంప, దుర్బలాపురం, కల్లట, అవలంగి, కోరాడ తదితర గ్రామాల్లో సుమారు 400 ఎకరాల్లో వరి నాట్లు నీట మునిగాయి. ఉబాలు పూర్తయిన కొద్దిరోజులకే వరద నీరు పోటెత్తడంతో నారు కుళ్లిపోతుందేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. గొట్టలక్ష్మీపురంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి నీరు ఇళ్లల్లోకి వచ్చేసింది. దీంతో ఇళ్లలో దాచుకున్న ధాన్యం, బియ్యం తడిసి ముద్దయ్యాయి. గోడలు నాని కిందకు పడుతుండడంతో ఆందోళన చెందుతున్నారు. రాత్రంతా కంటిమీద కునుకు లేకుండా గడిపామని గ్రామస్థులు తెలిపారు.

దేశాభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర


ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న గ్రామస్థులు

ఎల్.ఎన్.పేట: దేశాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని సర్పంచ్ శివ్వాల ఇందమ్మ అన్నారు. మండల పరిధి పూశాం జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఎస్.వెంకటరమణను సోమవారం గ్రామస్థులు సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి వెంకటరమణ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. అలాగే ఈ పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన తాతన్నాయుడు, ఎస్.పావని, విజయకుమార్, కె.అప్పారావును కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు ఎస్.కిశోర్‌బాబు, ఎంపీటీసీ సభ్యురాలు ఎస్.పావని ఎస్ఎంసీ ఛైర్మన్ కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు కె.తేజేశ్వరరావు, ఎస్.శేఖర్, షణ్ముఖరావు, సుదర్శనరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా తక్షణ సాయం అందజేత


బీమా సాయం అందజేస్తున్న దృశ్యం

తంగిని(మెళియాపుట్టి): మెళియాపుట్టి మండల పరిధి తంగిని గ్రామానికి చెందిన సవర అప్పోజి ఇటీవల మృతిచెందడంతో ఆయన కుటుంబానికి చంద్రన్న బీమా కింద తక్షణ సాయంగా రూ.5 వేల నగదును సోమవారం సర్పంచ్ సవర లావణ్య చేతుల మీదుగా అందజేశారు. ఈమె వెంట ఉపసర్పంచ్ బమ్మిడి లావణ్య, సవర ఆనందరావు, బీమామిత్ర విమోచిని ఉన్నారు.

నకిలీ సర్టిఫికెట్లపై దర్యాప్తునకు డిమాండ్

హిరమండలం: బెంతు ఒరియాల పేరుతో కొంతమంది నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాల్లో చేరారని, దీనిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఆదివాసీ ఐక్య వేదిక ప్రతినిధులు సవర బాపన్న, వైకుంఠరావు, పెద్దింటి రామారావు, ప్రభావతి, మాణిక్యం డిమాండ్ చేశారు. సోమవారం వారు స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. జిల్లాలో అసలైన బెంతు ఒరియాలు లేరని, కానీ కొంతమంది అగ్రవర్ణాల వారు దొంగ సర్టిఫికెట్లు సృష్టించారని ఆరోపించారు.

చెరువు కాదు... నిర్వాసితులకు కేటాయించిన స్థలం

హిరమండలం: అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. వెంటనే వంశధార ముంపు గ్రామాలు ఖాళీచేసి వెళ్లిపోండి. మీకు కేటాయించిన స్థలాల్లో ఇళ్లు కట్టుకోండి. ఇది తరచూ వంశధార నిర్వాసితులకు అధికారులు చెప్పే మాటలు. అయితే వారికి కేటాయించిన స్థలాన్ని చూస్తే ఇళ్లు కట్టుకోవడం సాధ్యమా అన్న సందేహం తలెత్తుతోంది. వివరాల్లోకి వెళితే... వంశధార రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా గార్లపాడు, హిరమండలంలోని నిర్వాసితుల ఇళ్ల కోసం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుక స్థలం కేటాయించారు. కానీ ఆ స్థలం ఇళ్లు కట్టుకోవడానికి అనుకూలంగా లేదు. తమకు పట్టాలిచ్చినప్పటికీ ఇళ్లు కట్టుకోలేమని నిర్వాసితులు చెబుతున్నారు. భారీగా మట్టివేసి చదునుచేస్తే కానీ ఇక్కడ నిర్మాణాలు చేపట్టలేమని అంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు వరద నీరు చేరి ఆ స్థలం ఇలా చెరువులా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కేటాయించిన స్థలాన్ని బాగు చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.


హిరమండలంలో నిర్వాసితులకు కేటాయించిన స్థలంలో నిలిచిన నీరు

గుంతలు కప్పి కాలువ తీశారు

మెళియాపుట్టి: ఎట్టకేలకు నౌపడ-మెళియాపుట్టి రోడ్డులో ఆర్అండ్‌బీ అధికారులు గుంతలు కప్పి కాలువ తీశారు. సోమవారం 'ఆంధ్రజ్యోతి'లో 'ఏడాదిన్నరకే...' శీర్షికన ప్రచురించిన కథనంపై అధికారులు స్పందించారు. మర్రిపాడు, లింగుపురం గ్రామాల పరిధిలో ఉన్న గుంతలను కప్పి రోడ్డుకు ఇరువైపులా రోడ్డుపై నీరు రాకుండా కాలువలు తీసి కల్వర్టు ద్వారా వెళ్లేలా మార్గం చూపించారు. దీంతో రాకపోకలకు ఇబ్బంది తొలగిందంటూ వాహనదారులు ఆనందాన్ని వ్యక్తపరిచారు.


రోడ్డుకు ఇరువైపులా తవ్విన కాలువలు

'నెలాఖరులోగా విద్యుత్ బిల్లులు చెల్లించండి'


మాట్లాడుతున్న పంచాయతీ అధికారి

ఎల్.ఎన్.పేట: పంచాయతీల విద్యుత్ బిల్లులు ఈ నెలాఖరులోగా చెల్లించాలని పంచాయతీ అధికారి డి.విశ్వేశ్వరరావు అన్నారు. సోమవారం ఆయన పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి జూలై వరకు విద్యుత్ బిల్లుల బకాయి ఉన్నట్టు చెప్పారు. గ్రామాల్లోని వ్యర్థపదార్థాల నుంచి ఎరువులు తయారు చేసేందుకు అవసరమైన స్థలాలను గుర్తించాలని సూచించారు. గ్రామాల్లో డ్రైనేజీలు ఎన్ని కిలోమీటర్ల మేర ఉన్నాయి, ఇంకా ఎక్కడ నిర్మించాలి తదితర వివరాలను ఈ నెలాఖరులోగా అందజేయాలన్నారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు అజయ్‌కుమార్, శేఖర్, ఊర్వశి, ఉష తదితరులు పాల్గొన్నారు.

నష్టంపై అంచనా

మెళియాపుట్టి: మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పొలాల్లో నీరు నిల్వ ఉండడంతో సోమవారం వ్యవసాయాధికారి వై.విద్యతో పాటు వ్యవసాయాధికారులు పంటనష్టాన్ని అంచనా వేశారు. నీరు ఎక్కువగా నిల్వవుంటే వరి నారు కుళ్లిపోతుందని, నీరు వెళ్లే మార్గాలను చూడాలని రైతులను సూచించారు. జోడూరు, పెద్దలక్ష్మీపురం, జాడుపల్లి, కరజాడ, సంతలక్ష్మీపురం, వసుంధర, రట్టిణి, శేఖరాపురం తదిరత ప్రాంతాల్లో ఎక్కువగా నీరు పొలాల్లో నిల్వవున్నట్లు గుర్తించినట్లు తెలిపారు.

'భూమా విజయం టీడీపీ ప్రజాదరణకు నిదర్శనం'

పాతపట్నం: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ సాధించిన విజయం రాష్ట్ర ప్రభుత్వ పాలనపై ప్రజాదరణకు నిదర్శనమని తెలుగు తమ్ముళ్లు వ్యాఖ్యానించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీడీపీ శ్రేణులు విజయోత్సవాన్ని నిర్వహించారు. మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు పైల లక్ష్మయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గుర్తించారన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు మిరియాబిల్లి శ్యాంసుందరరావు, శాసనపురి మధుబాబు, శివాల చిన్నయ్య, పైల బాబ్జీ, నల్లి లక్ష్మణరావు, ఎస్.బుల్లిబాబు, బి.వసంతరావు, జోల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

మెళియాపుట్టిలో సంబరాలు

మెళియాపుట్టి: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీకి భారీ మెజార్టీ రావడంతో ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షు అనపాన రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సైతం టీడీపీకి ప్రజలు పట్టం కడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాస్కర్‌గౌడ్, సయ్యద్ సిలార్, పొట్నూరు రాజు, గోపి, కదంబాల పైడిరాజు, కోదండ, సురేష్, బూర్లె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే గెలిపించాయి

ఎల్.ఎన్.పేట: ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే నంద్యాలలో భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాయని టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు శివ్వాల కిశోర్‌బాబు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో స్థానిక టీడీపీ నేతలు విజయోత్సవాన్ని జరుపుకున్నారు. బాణసంచా కాల్చి, మిఠాయి తినిపించుకున్నారు. ఈ ఫలితం వైసీపీకి గుణపాఠంగా నిలుస్తుందని నేతలు అన్నారు. కార్యక్రమంలో కె.కృష్ణమాచారి, కె.మన్మథరావు, చింతాడ శ్రీనివాసరావు, ఎం.సూర్యనారాయణ, జి.రాము పాల్గొన్నారు.

టీడీపీ నేతల హర్షం

హిరమండలం: నంద్యాలలో టీడీపీ అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడంపై స్థానిక టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. హిరమండలంలో విజయోత్సవాన్ని జరుపుకున్నారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జడ్పీటీసీ సభ్యుడు లోలుగు లక్ష్మణరావు, గవర చిట్టిబాబు, గేదెల జగన్మోహనరావు, లాడె శ్రీకృష్ణ, ఎ.వి.సురేష్, యాళ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కొత్తూరులో విజయోత్సవం

కొత్తూరు: నంద్యాలలో టీడీపీ విజయం సాధించడంతో తెలుగు తమ్ముళ్లు సంబరాలు జరుపుకున్నారు. మందుగుండు సామగ్రి కాల్చి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాతల గాంధీ, పొత్రకొండ మోహన్‌రావు, కృష్ణ పాల్గొన్నారు.


పాతపట్నం: మిఠాయి తినిపించుకుంటున్న టీడీపీ నేతలు


కొత్తూరు: మిఠాయి తినిపించుకుంటున్న తెలుగు తమ్ముళ్లు

నేడు కవి సమ్మేళనం

పాతపట్నం: స్థానిక బీహెచ్‌పీ కళ్యాణ మండపంలో మహేంద్ర కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు కళాశాల డైరెక్టర్ శాసనపురి మధుబాబు తెలిపారు. గిడుగు రామ్మూర్తి పంతులు జయంతోత్సవ సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి తెలుగు భాషాభిమానులు, సాహితీ ప్రియులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పాతపట్నంలో సినిమాలు

ఉమామహల్: వివేకం

హిరమండలంలో..

వరలక్ష్మి : లై

కొత్తూరులో..

గౌరీశంకర : జయ జానకి నాయక

ఉమాశంకర: అర్జున్‌రెడ్డి

స్తంభించిన ట్రాఫిక్

రాజాంఅర్బన్: పాలకొండ కూడలిలో సోమవారం సాయంత్రం ట్రాఫిక్ స్తంభించింది. సినిమా థియేటర్లు, పాఠశాలలు విడిచిపెట్టే సమయం కావడంతో పాటు గ్రామాల నుంచి వివిధ అవసరాల నిమిత్తం వచ్చిన ప్రజలు తిరిగివెళ్లేందుకు సిద్ధమవుతుండడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. ఇదే సమయంలో టీడీపీ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించడంతో ప్రధాన మార్గాలలో వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది.

రాజాంలో ట్రాఫిక్ కష్టాలిలా...



తహసీల్దార్ కార్యాలయం లీక్!

- తడుస్తున్న రికార్డులు
- ఇబ్బందిపడుతున్న సిబ్బంది

రేగిడి: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తహసీల్దార్ కార్యాలయం కారుతోంది. శ్లాబు శిథిలావస్థకు చేరుకోవడంతో నీరు కారిపోయి రికార్డులు తడిచి ముద్దయిపోతోంది. గదులు కారిపోవడంతో సిబ్బంది, అధికారులు ఇబ్బందులు పడ్డారు. సోమవారం ఉదయం పడిన వర్షానికి పూర్తిగా కార్యాలయం తడిసిముద్దయింది. వివిధ గ్రామాల నుంచి రెవెన్యూ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు కూర్చునేందుకు కూడా అవకాశం లేకుండా బురదమయంగా తయారైంది. 1984లో ఈ భవనం కట్టగా ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. గోడలు బీటలు వారి, శ్లాబు నుంచి ఇనుప చువ్వలు బయటకు కనిపిస్తున్నాయి. ఎప్పుడు కూలిపోయి ఏ ప్రమాదం జరుగుతుందోనని సిబ్బంది, ప్రజలు భయాందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదం జరగకముందే తగు చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.



కార్యాలయం వరండాలో వర్షపునీరు



గోడలు తడిసిన దృశ్యం
(ఇన్‌సెట్‌లో) పాడైన శ్లాబ్

రోడ్లపై వర్షపు నీరు..!

- ఇబ్బందులు పడుతున్న పట్టణ వాసులు

రాజాంరూరల్: రాజాం పట్టణంఠ సోమవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి రోడ్లన్నీ చెరువులను తలపించాయి. గంటల తరబడి నీరు నిలిచిపోవడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఆనుకొని వర్షపు నీరు పెద్ద ఎత్తున ప్రవహిస్తుండడంతో విద్యార్థులు పాఠశాల నుంచి బయటకు వెళ్లేందుకు భయపడ్డారు. రోడ్డుకు రెండు వైపులా కాలువలు పాడవడం, సిల్ట్‌తో నిండిపోవడంతో వర్షపునీరు ప్రవహించేందుకు అవకాశం లేకపోవడంతో ఇబ్బందులు తప్పలేవు. పాలకొండ రోడ్డు అంబేద్కర్ జంక్షన్ వద్ద నీరు నిలిచిపో వడంతో వాహన చోదకులు పడిన ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు.





రోడ్లపై ప్రవహిస్తున్న నీరు





మిలియన్ మార్చ్ విజయవంతం చేయండి

రాజాంరూరల్: సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ ఒకటిన విజయవాడలో నిర్వహించనున్న మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని సీపీఎస్ నియోజకవర్గ నాయకులు కుమరాపు చంద్రినాయుడు, డోల వాసుదేవరావు, పి.నేతాజీ తదితరులు కోరారు. తహసీల్దార్ వై.శ్రీనివాసరావు, ఎంపీడీవో బి.వెంకటేశ్వరరావు, సీటీవో కార్యాలయం ఏసీటీవో ఉమామహేశ్వరరావు, సీహెచ్‌సీ, పోలీసు స్టేషన్, పంచాయతీరాజ్ శాఖ, ఇరిగేషన్ శాఖ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖాధికారులను సోమవారం కలిశారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి బిషప్ అదరయ్య బాలికోన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహిస్తున్నారన్నారు. అధికారులతో పాటు సిబ్బంది కూడా ఈ ర్యాలీలో పాల్గొని సహకరించాలని కోరారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సీపీఎస్ నాయకులు

'కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించండి'



ఎస్ఈకి వినతిపత్రం ఇస్తున్న సిబ్బంది

శ్రీకాకుళం సిటీ: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ క్రమబద్ధీకరించాలి.. లేకుంటే విలీనం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధులు డిమాం డ్ చేశారు. ఈమేరకు సో మవారం జిల్లాలోని విద్యుత్ కార్మిక సంఘాలన్నీ నగరంలో సమావేశమయ్యాయి. తమ సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 30 తర్వాత ఏ రోజైనా నిరవధిక సమ్మెలోకి వెళ్లాలని తీర్మానించాయి. ఈ క్రమంలోనే సోమవారం ముందస్తుగా సమ్మె నోటీసును తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పర్యవేక్షక ఇంజనీర్ డి.సత్యనారాయణకు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు డి.గోవిందరావు మాట్లాడుతూ... సుప్రీంకోర్టు తీర్పుప్రకారం సమానపనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు సమావేశంలో వివిధ సంఘాలు, రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు ఎస్.వెంకటరావు, కేవీ కృష్ణారావు, పీవీ రమణమూర్తి, జి.సుదర్శనరావు, స్పాట్ బిల్లింగ్ రీడర్స్ తరుపున పి.దేవి వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఇ-క్రాప్ నమోదుతో లాభదాయకం

రేగిడి: ఆరుగాలం శ్రమించి పండించే పంటకు ఇ-క్రాప్ నమోదు చేయడం ద్వారా అతివృష్టి, అనావృష్టి సమయాల్లో రైతుకు మేలు చేకూరుతుందని వ్యవసాయ శాఖ ఉపసంచాలకుడు సీహెచ్ వెంకటరావు అన్నారు. సోమవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ.. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు నాశనమైతే ఇ-క్రాప్ నమోదు చేసుకున్న పంటలకు పరిహారం అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి రైతు పంటల బీమా చేసుకో వాలని, దీనివల్ల ప్రభుత్వం నుంచి పరిహారం అందుతుందన్నారు. రాజాం నియోజకవర్గంలో 20,023 హెక్టార్లలో వరి నాట్లు లక్ష్యం కాగా ఇంతవరకు 17 వేల హెక్టార్లలో వేసినట్లు చెప్పారు. కాలువలు, చెరువులు వర్షాలకు నిండడంతో లక్ష్యానికి మించి 22,023 హెక్టార్లలో వరి నాట్లు వేసే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నామన్నారు. మొక్కజొన్న 2,400 హెక్టార్లు, చెరకు 1,800 హెక్టార్లు, వేరుశనగ 340 హెక్టార్లు, గోగు పంట 800 హెక్టార్లలో పండిస్తున్నారని వివరించారు.

ఇప్పటికే పీఏసీఎస్‌ల ద్వారా రాయితీపై 5 వేల క్వింటాళ్ల వరి విత్తనాలు అందించామన్నారు. 75 శాతం రాయితీపై విత్తన శుద్ధికి సుడోమోనో పౌడర్ తెగులు సోకకుండా ఉండేందుకు అందించామని చెప్పారు. ఆయనతోపాటు వ్యవసాయాధి కారి ఎం.మధుసూదనరావు, ఏఈవోలు కంబాల జగదీష్, దమయంతి, ఎంపీఈవో హరిప్రసాద్, చాందిని, వినీత తదితరులున్నారు.



మాట్లాడుతున్న ఏడీఏ వెంకటరావు

ఉపాధి కల్పించాలని వినతి

- గిరిజన దర్బార్‌లో అన్నీ వ్యక్తిగత సమస్యలే..
- వినతిపత్రాలు స్వీకరించిన ఏపీవో

సీతంపేట: ఉద్యోగ, ఉపాధి అవకాశం కల్పించాలని రేగిడి మండలం సంకిలికి చెందిన బి.అనిల్‌కుమార్ తదితరులు కోరారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏపీవో కసవయ్య గిరిజన దర్బార్ నిర్వహించారు. ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వలంటీర్‌గా నియమించాలని మందస మండలం చినకోస్తాకి చెందిన పి.కృపాసింధు కోరారు. గ్రూప్-2 కోచింగ్ ఇప్పించాలని పోలాకి మండలం జాడూరుకు చెందిన ఎ.జగన్నాథం, సీఆర్టీ పోస్టు కేటాయించాలని మెళియాపుట్టి మండలం పెద్దమడి కాలనీకి చెంది న రామారావు వినతిపత్రాలు అందించారు. అదే గ్రామానికి చెందిన ఎం.విశాలాక్షి డెప్యూటేషన్ రద్దు చేయాలని కోరారు. కిరాణా దుకాణం ఏర్పాటుకు రుణం మంజూరు చేయాలని సామరెల్లి పంచాయతీ జల్లారి గ్రామానికి చెందిన బి.హయగ్రీవరావు కోరారు. ట్రైసైకిల్ మంజూరు చేయాలని మెళియాపుట్టి మండలం దీనబంధుపురానికి చెందిన బంకి లక్ష్మయ్య కోరగా, కొండాడ పంచాయతీ పాండ్ర బాపన్నగూడకు చెందిన సవర ముకుందు గ్రామంలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసేందుకు అనుమతివ్వాలని కోరారు. కార్యక్రమంలో ఐటీడీఏ డిప్యూటీ డీఈవో జి.రామ్మోహన్‌రావు, పరిపాలనాధికారి ఆనందరావు, ఏపీడీలు గార రమణమ్మ, డోల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



దర్బార్‌లో వినతులు స్వీకరిస్తున్న ఐటీడీఏ ఏపీవో కసవయ్య

అలరించిన నృత్య ప్రదర్శన

పాత శ్రీకాకుళం: విశాఖ-బీ కాలనీలోని షిర్డీసాయి ఆలయంలో నిర్వహించిన వినాయక ఉత్సవాల్లో భాగంగా సోమవారం చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. మెహర్‌ప్రభాకర్ ఆధ్వర్యంలో సంధ్యశ్రీ, ప్రణీత, సన్నిహిత తదితరులు భరతనాట్యం, కూచిపూడి నృత్యాలతో అహూతులను అలరిం చారు. ఈ సందర్భంఆ అర్చకుడు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో గణనాథుడికి పుష్పాభిషేకం, మండప పూజలు నిర్వహించారు.

నేత్రదానంపై అవగాహన

శ్రీకాకుళం సిటీ: నేత్రదాన పక్షోత్సవాలు పురస్కరించుకుని శ్రీకాకుళం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లాశాఖ ఆధ్వర్యంలో నగరంలోని బలగ జంక్షన్‌లోని బాలభాను విద్యాలయంలో సోమవారం అవగాహన కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు చేతుల శుభ్రత, పరిసరాల శుభ్రత, ఆరోగ్య నియమాలు, గ్లోబల్ వార్మింగ్, నీటి సంరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ అధ్యక్ష, కార్యదర్శులు పి.జగన్మోహనరావు, బి.మల్లేశ్వరరావు, హెచ్‌ఎం పి.సుగుణ తదితరులు పాల్గొన్నారు.

'కశ్యప' పథకానికి గడువు పెంపు

రాజాంఅర్బన్: బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా అర్హులైన వారికి అందిస్తున్న 'కశ్యప' పింఛను పథకంలో చేరేందుకు సెప్టెంబర్ 15 వరకు గడువు పెంచినట్టు కార్పొరేషన్ జిల్లా కోఆర్డినేటర్ కేవీఎస్‌కేజే శర్మ, సొసైటీ డైరెక్టర్ కె.తిరుమలేశ్వరరావు, గాయత్రీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రంప జగదీశ్వరరావు తెలిపారు. ఈ మేరకు గడువు పెంచుతూ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనందసూర్య నిర్ణయం తీసుకున్నారని, ఈ అవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 60 ఏళ్లు దాటిన వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులు, భర్తలతో సంబంధం లేకుండా ఉన్నవారు పెన్షన్ సౌకర్యం కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అర్హులకు నెలకు రూ.1000 చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో జమచేస్తారని చెప్పారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

20 ఓడీఎఫ్ గ్రామాల ఎంపిక



వెంకటేశ్వరరావు, ఎంపీడీవో, రాజాం

రాజాంరూరల్: స్వచ్ఛభారత్‌లో భాగంగా మండలంలో 20 పంచాయతీలను ఓడీఎఫ్ గ్రామాలుగా ఎంపిక చేసినట్టు ఎంపీడీవో బి.వెంకటేశ్వరరావు 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ పేర్కొన్నారు.

ప్రశ్న: మండలంలో ఎన్ని పంచాయతీలు, ఎన్ని గ్రామాలు ఉన్నాయి?

జవాబు: మండలంలో 20 పంచాయతీల పరిధిలో 32 గ్రామాలున్నాయి.

ప్ర: మరుగుదొడ్ల నిమిత్తం ఎన్ని దరఖాస్తులిచ్చాయి? ఎన్ని మంజూరుచేశారు?

జ: మరుగుదొడ్ల మంజూరు చేయాలని 7,052 దరఖాస్తులు రాగా, 6,991 మంజూరు చేశాం. వీటి నిర్మాణం పనులు సెప్టెంబర్ ఒకటి నుంచి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

ప్ర: 'వనం-మనం' కార్యక్రమంలో ఎన్ని మొక్కలు నాటడం లక్ష్యం, ఎన్ని నాటారు?

జ: మండలంలోని అన్ని పంచాయతీల్లో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణల్లో మూడు వేల మొక్కలు నాటాలన్నది లక్ష్యం. ఇంతవరకు 1,500 మొక్కల వరకు నాటడం జరిగింది.

ప్ర: రోడ్లకిరువైపులా మొక్కలు నాటేందుకు ఎన్ని పంచాయతీలను ఎంపిక చేశారు?

జ: పర్యావరణ పరిరక్షణలో భాగంగా అన్ని పంచాయతీల్లో రోడ్లకిరువైపులా మొక్కలు నాటాల్సి ఉంది. ఒక్కో పంచాయతీ పరిధిలో ఒక కిలోమీటరు మేర 400 మొక్కలు నాటేందుకు నిర్ణయించాం.

ప్ర: మొక్కలు నాటడంపై గ్రామాల్లో అవగాహన కలిగించారా?

జ: గ్రామాల్లో ప్రజలకు, అధికారులు, ప్రజాప్రతినిధులకు అవగాహన కలిగించాం. దీనిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయి. రోడ్ల కిరువైపులా మొక్కలు నాటి పెంచిన మహిళా సంఘాలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నాం.

టీడీపీ శ్రేణుల విజయోత్సవం





రాజాంలో బాణసంచా కాలుస్తున్న కార్యకర్తలు, మాట్లాడుతున్న టీడీపీ మండలాధ్యక్షుడు విష్ణు

రాజాంఅర్బన్: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడంతో స్థానిక టీడీపీ క్యాడర్ సోమవారం విజయోత్సవం నిర్వహించింది.. పట్టణంలోని మాజీ ఎమ్మెల్సీ కావలి ప్రతిభాభారతి క్యాంపు కార్యాలయం నుంచి ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా బయల్దేరి పాలకొండ కూడలి వద్ద అంబేద్కర్ కూడలికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున బాణసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తంచేశారు. ఈసందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు, పొగిరి సర్పంచ్ జడ్డ విష్ణు మాట్లాడుతూ.. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం వైసీపీ అధినేత జగన్‌కి గుణపాఠమన్నారు. ఎన్నికల ప్రచారంలో టీడీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబును జగన్ ఒక గూండాలా ప్రవర్తించి విమర్శించడం, ఆ పార్టీ ఎమ్మెల్యే రోజా పార్టీ నాయకులను దుర్భాషలాడడాన్ని ప్రజలు గమనించి సరైన తీర్పు ఇచ్చారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వంగా వెంకటరావు, పొన్నాడ పురుషోత్తంనాయుడు, గార గున్నంనాయుడు, చిగురకోట రంగారావు, బి.సూర్యనారాయణ, శాసపు రాజేష్, టంకాల కన్నంనాయుడు, సామంతుల తవిటినాయుడు, నంది సూర్యప్రకాశరావు, మాడుగుల జయరాం, రౌతు చిన్నలక్ష్మం. కరణం శివశంకరరావు, అద్దంకి గోపి, తెర్లి నర్సింహులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రేగిడి: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి 27 వైచిలుకు మెజార్టీతో విజయం సాధించిన విషయం తెలుసుకుని సోమవారం రేగిడిలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు తినిపించుకొని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించి బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు కిమిడి విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. 2019 ఎన్నికల్లో టీడీపీ విజయదుందుభి మోగిస్తుందని, దీనికి ఈ ఉప ఎన్నికే నిదర్శనమన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు అభివృద్ధి, పలు సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేయడంతో ప్రజలు టీడీపీ వైపే మొగ్గుచూపుతున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కె.మహేశ్వరరావు, బొత్స సుశీల రమేష్‌నాయుడు, తెంటు కృష్ణ, కొమ్ము శ్రీరాములు, మన్మధరావు పాల్గొన్నారు.



రేగిడిలో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

వంగర: ప్రజాదరణ పూర్తిస్థాయిలో టీడీపీకే ఉందనేందుకు నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలే ఉదాహరణ అని జడ్పీటీసీ సభ్యుడు బొత్స వాసుదేవరావునాయుడు, ఎంపీపీ వై. అమ్మడమ్మ అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో వారు విలేఖరులతో మాట్లాడుతూ.. ప్రతిపక్ష పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా టీడీపీ విజయం సాధించడంపై చంద్ర బాబు అమలు చేస్తున్న పథకాలే కారణమన్నారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ టీడీపీ ఘన విజయం సాధిస్తుందన్నారు. వీరి వెంట టీడీపీ మండల అధ్యక్షుడు బి.త్రినాథ, వై.రమేష్, పిన్నింటి మోహన్, పైల వెంకటరమణ ఉన్నారు.

అవగాహన లేకే పిల్లల భవిష్యత్ నాశనం

రాజాంరూరల్: బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన లేకపోవడం వల్లే పిల్లలకు పెళ్లిళ్లు చేసి వారి భవిష్యత్ నాశనం చేస్తున్నారని సీనియర్ సివిల్‌జడ్జి బి.శోభాకుమారి అన్నారు. జీఎంఆర్ఐటీలో సోమవారం ర్యాగింగ్ నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. కొందరు ఆకతాయిలు ప్రేమిస్తామని చెప్పి అమాయకులైన బాలికలను మోసగిస్తున్నారని, ఈ విషయంలో విద్యార్థినులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గృహహింస చట్టాలపై అవగాహన చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీఎల్‌వీఆర్ఎస్‌వీ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ జె.మురుగుదాస్ మాట్లాడుతూ.. విద్యార్థులు సోదరభావంతో మెలగాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు రెడ్డి విజయ్‌కుమార్, కె.కృష్ణారావు, శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ సివిల్‌జడ్జికి జ్ఞాపిక అందిస్తున్న ప్రిన్సిపాల్

జింకు కోసం రైతుల పాట్లు

రేగిడి: రాష్ట్ర ప్రభుత్వం శతశాతం రాయితీపై జింకు సరఫరా చేస్తుండడంతో దానిని పొందేందుకు రైతులు పాట్లు పడ్డారు. అందరి రైతులకు అవసరం మేరకు కాకుండా మండలానికి 27 టన్నుల జింకు మాత్రమే వచ్చింది. అరకొరగా రావడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. పలు గ్రామాల నుంచి జింకు కోసం రైతులు గోదాంలోకి చొచ్చుకుపోయారు. విషయం తెలుసుకున్న వ్యవసాయాధికారి మధుసూదనరావు అక్కడికి వచ్చి క్యూ ఏర్పాటు చేసి రూ. 450 విలువ గల 10 కేజీల జింకు ప్యాకెట్‌ను ఒక్కో రైతుకు అందించారు.



జింకు కోసం గిడ్డంగిలోకి వెళుతున్న రైతులు

అన్ని ఇళ్లలో మరుగుదొడ్లు ఉండాల్సిందే..

● లక్ష్యం చేరకుంటే సిబ్బందికి నోటీసులు

రేగిడి: స్వచ్ఛభారత్‌లో భాగంగా అక్టోబర్ 2 నాటికి మరుగుదొడ్ల లక్ష్యాలు సాధించకుంటే సంబంధిత సిబ్బందికి నోటీసులు జారీ చేస్తామని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో బి.శంకరరావు హెచ్చరించారు. సోమవారం మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో 59 వేలకు పైగా ఇళ్లు ఉన్నాయని, ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించడం లక్ష్యమని, ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని లేకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. మరుగుదొడ్లు లేని ఇళ్లకు సంక్షేమ పథకాలు మంజూరు చేయవద్దని సూచించారు. వర్షాకాలం కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అందువల్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీటి పథకాల్లో క్లోరినేషన్ చేసి సురక్షిత నీరు అందించాలన్నారు. సమావేశంలో ఈవోపీఆర్డీ రామకృష్ణారావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ జి. శ్రీచరణ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దుర్గా రజనీ, ఎం.సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో బాసూరి శంకరరావు

బదిలీ ఉపాధ్యాయులకు సత్కారం



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న హెచ్‌ఎం

పెనుబాక(రాజాంఅర్బన్): పెనుబాక పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఎస్.కొండలరావు, జి.స్రవంతిలను సోమవారం హెచ్ఎం నారాయణమూర్తి ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా విద్యాభివృద్ధికి వారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు హేమసుందర్, భారతి, విజయలక్ష్మి, ఉమామహేష్, నారాయణరావు, రామారావు, రాజేశ్వరి, మధు, శ్రీనివాసరావు, కామేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఉన్న వినియోగదారులు ఈనెల 28 వరకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి మంగళవారం గ్యాస్ సరఫరా చేస్తామని నిర్వాహకుడు సాయి ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఏదైనా గ్యాస్ సమస్యలుంటే 08941- 251016, 251160, 94905 96519 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

పక్కాగా 'అన్న అమృతహస్తం' అమలు

రేగిడి: 'అన్న అమృతహస్తం' పథకాన్ని పక్కాగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని రేగిడి సెక్టార్ సూపర్‌వైజర్ రజనీదుర్గ అన్నారు. సోమవారం ఇంక్రిమెంటల్ అప్రోచ్ కార్యక్రమంలో భాగంగా ఉంగరాడ మెట్ట వద్ద సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను గర్భిణులు, బాలింతలకు అందించాలన్నారు. చిన్నారుల బరువును రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. పౌష్టికాహారం అమలు, వైవిధ్యం, అనుబంధం అనే అంశాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు.

వంగరలో వర్షం

వంగర: నెల రోజులుగా వర్షాలు లేక బీడువారుతున్న పంట భూములకు సోమవారం కురిసిన వర్షం కొంత ఊరటనిచ్చింది. ఒక్కసారిగా కురిసిన వర్షానికి రైతులు వ్యవసాయ పనులకు సమాయత్తమయ్యారు. ప్రస్తుత వర్షం దమ్ములకు ఉపయోగపడడంతో నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు.

సినిమాలు

రాజాం

అప్సర (ఎ.సి)- ఆనందోబ్రహ్మ
సీతారామా (ఎ.సి)- వివేకం-2
సీతారామా (మినీ)- వివేకం

ప్రశాంతంగా ఉపాధి హామీ ప్రజావేదిక

శ్రీకాకుళం రూరల్ : మండలంలో గతేడాది సెప్టెంబర్ నుంచి ఈ ఏడాది ఆగస్టు వరకు జరిగిన ఉపాధిహామీ పనులకు సంబంధించి సోషల్ ఆడిట్‌పై సోమవారం ప్రజావేదిక నిర్వహించారు. డ్వామా పీడీ కూర్మనాథ్, ఉపాధి హామీ జిల్లా విజిలెన్స్ అధికారి వెంకటరామన్, ఎంపీపీ గొండు జగన్నాధరావుల ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఈ ఏడాదిలో 1809 పనులకు రూ. 10కోట్లు పైబడి జమలకు ప్రజావేదికలో చర్చించడం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో బొడ్డేపల్లి శైలజ, ఏపీడీలు శైలజ, డీఎస్ఆర్ఎస్ మూర్తి, వైస్ ఎంపీపీ అసిరప్పుడు ఉన్నారు.



కొత్తపేట- కలెక్టరేట్‌కు వెళ్లే రహదారి దుస్థితి



చల్లవీధిలో రోడ్డుపై మురుగునీరు

రహదారుణాలు

ఆంధ్రజ్యోతి ఫోకస్

శ్రీకాకుళం నగరంలో రహదారులు అధ్వానంగా ఉన్నా యి. నగరవాసులకు తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తున్నా యి. గోతులమయంగా మారడంతో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిపడుతున్నారు. ప్రధానంగా కొత్తపేట నుంచి కలెక్టరేట్‌కు వెళ్లే రహదారి అడుగుకో గొయ్యి దర్శనమిస్తోంది. కలెక్టర్ బంగ్లా రోడ్డు పూర్తిగా పాడైంది. జ డ్పీకి వెళ్లే రోడ్డు గోతులమయంగా మారడంతో వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు. కిన్నెర జంక్షన్‌లో రోడ్డు పాడవడంతో పలువురు ప్రమాదానికి గురవుతున్నారు. చల్లవీధిలో రోడ్డులో మ్యాన్ హోల్ నుంచి ము రుగునీరు రహదారిపై నిలుస్తోంది. ఇకనైనా రహదారుల మరమ్మతులకు సంబంధిత అధికారులు స్పందించాల్సి ఉంది.

-శ్రీకాకుళం సిటీ



ఆదివారంపేటలో రహదారిపై గొయ్యి



కిన్నెర జంక్షన్‌లో..



బొందిలీపురంలో..

తెలుగుభాషా దినోత్సవ కార్యక్రమాలు నేడు

పాత శ్రీకాకుళం: నగరంలో పురుషుల డిగ్రీ కళాశాలలో మంగళవారం ఉదయం 10గంటలకు తెలుగుభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. కార్యక్రమంలో గిడుగు వెంకటరామమూర్తి మనవడు గిడుగు సూర్యనారాయణ, మునిమనవరాలు గిడుగు సరస్వతి , మునిమనవడు గిడుగు గణేష్‌కార్తీక్, ప్రత్యేక ఆహ్వానితులుగా డా. జి.లచ్చన్న, ఏయూ ప్రొ. కేవీ సుబ్బారావు తదితరులు హాజరుకానున్నారు.

ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో..

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ భవనంలో మంగళవారం సాయంత్రం 5 గంటలకు తెలుగుభాషాదినోత్సవం నిర్వహించనున్నట్టు ఏపీటీఎఫ్ ప్రతి నిధి చావలి శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఏపీటీఎఫ్- జనసాహితీ ఆధ్వర్యం లో తెలుగుభాషలో విద్యాపరిపాలన అంశంపై చర్చ జరుగనుందని పేర్కొ న్నారు. కార్యక్రమంలో ప్రజాసాహితీ ప్రతినిధి పీఎస్ నాగరాజు, ఏపీ టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు భానుమూర్తి తదితరులు హాజరవుతారని వివరించారు.

'కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించండి'



పర్యవేక్షక ఇంజినీర్‌కు సమ్మెనోటీసు అందజేత

శ్రీకాకుళం సిటీ: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ క్రమబద్ధీకరించాలి.. లేకుంటే విలీనం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం జిల్లాలోని విద్యుత్ కార్మిక సంఘాలన్నీ నగరంలో సమావేశమయ్యాయి. తమ సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 30 తర్వాత ఏ రోజైనా నిరవధిక సమ్మెలోకి వెళ్లాలని తీర్మానించాయి. ఈ క్రమంలోనే సోమవారం ముందస్తుగా సమ్మె నోటీసును తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పర్యవేక్షక ఇంజనీర్ డి.సత్యనారాయణకు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.గోవిందరావు మాట్లాడుతూ... సుప్రీం కోర్టు తీర్పుప్రకారం సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సమావేశంలో వివిధ సంఘాలు, రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు ఎస్.వెంకటరావు, కేవీ కృష్ణారావు, పీవీ రమణమూర్తి, జి.సుదర్శనరావు, స్పాట్ బిల్లింగ్ రీడర్స్ తరుపున పి.దేవి వరప్రసాద్, బి.ఆనంద్, కె.శివ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

విజయగణపతికి తమలపాకులతో అర్చన



పొందరవీధిలో గణనాథుడు.. విజయగణపతి ఆలయంలో తమలపాకులతో...

పాతశ్రీకాకుళం: స్థానిక పాలకొండరోడ్డులోని విజయగణపతి ఆలయంలో అర్చకుడు తెన్నేటి విక్రమ్‌శర్మ ఆధ్వర్యంలో సోమవారం స్వామివారికి పుష్పాలంకరణ సేవ, తమలపాకులతో అర్చన, గణపతిహోమం, సహస్రనామార్చన, పంచామృతాభిషేకం తదితర పూజాకార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.● బలగ పొందరవీధిలోని వినాయక మండపంలో నిర్వాహకులు పారశెల్లి తిరుపతిరావు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన చేశారు. ●జీటీరోడ్డులో ఏర్పాటైన మండపంలో రుద్రాక్ష వినాయకుడికి వస్త్ర వ్యాపారస్థుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.● పాతశ్రీకాకుళంలోని ధర్మశాస్త ఆలయంలో ఆలయ కమిటీసభ్యులు మిమిక్రీ శ్రీనివాస్, నందికేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటైన వినాయకమండపం, మొండేటి వీధిలోని వినాయకమండపాల్లో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ●మహలక్ష్మీనగర్ కాలనీలోని కాత్యాయని అమ్మవారి ఆలయంలో ఏర్పాటైన వినాయక మండపంలో అర్చకుడు ప్రదీప్‌శర్మ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి.

నేత్రదానంపై రెడ్‌క్రాస్ అవగాహన

శ్రీకాకుళం సిటీ: నేత్రదాన పక్షోత్సవాలు పురస్కరించుకుని శ్రీకాకుళం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లాశాఖ ఆధ్వర్యంలో నగరంలోని బలగ జంక్షన్‌లోని బాలభాను విద్యాలయంలో సోమవారం అవగాహన కార్యక్రమం జరిగింది. అలాగే.. విద్యార్థులకు చేతుల శుభ్రత, పరిసరాల శుభ్రత, ఆరోగ్య నియమాలు, గ్లోబల్ వార్మింగ్, నీటి సంరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ పి.జగన్మోహనరావు, బి.మల్లేశ్వరరావు విద్యార్థులను చైతన్యపర్చారు. హెచ్ఎం పి.సుగుణ, రెడ్‌క్రాస్ సభ్యులు సీహెచ్.జగన్నాథరావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో విద్యార్థులు, రెడ్‌క్రాస్ ప్రతినిధులు

'నంద్యాల ఎన్నిక అప్రజాస్వామికం'



మాట్లాడుతున్న తమ్మినేని

శ్రీకాకుళం సిటీ: నంద్యాల ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకం సృష్టించిందని వైసీపీ రాష్ట్ర హైపవర్ కమిటీ సభ్యుడు తమ్మినేని సీతారాం ఆరోపించారు. ఈమేరకు సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నంద్యాల ఎన్నికల్లో టీడీపీ సానుభూతితో గెలిచిందే తప్ప అభివృద్ధి చేసి కాదని విశ్లేషించారు. భూమా దంపతులు చనిపోయిన నేపథ్యంలో ప్రజలు ఆకుటుంబం పట్ల సానుభూతి చూపారని గుర్తుచేశారు. జగన్ ఇచ్చిన హామీలకు భయపడి కేవలం 2లక్షల మంది ఓటర్ల కోసం రాష్ట్రంలో పాలన స్తంభింపజేసి మంత్రులను, ఎమ్మెల్యేలను నంద్యాల ప్రచారం పేరిట అక్కడే తిష్ట వేయించారన్నారు. వైసీపీ నుంచి చేర్చుకున్న 21 మంది ఎమ్మెల్యేలను రాజీనామ చేయించి ఎన్నికలకు సిద్ధం కావాలని చంద్రబాబుకు సవాల్ విసిరారు. సమావేశంలో పార్టీ నాయకులు సిమ్మ రాజశేఖర్, మండవిల్లి రవి, ఎన్ని ధనుంజయ, కోరాడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం మండల సర్వసభ్య సమావేశం నేడు

శ్రీకాకుళం రూరల్ : శ్రీకాకుళం మండల పరిషత్ సర్వసభ్యసమావేశం మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బొడ్డేపల్లి శైలజ తెలిపారు. ఎంపీపీ గొండు జగన్నాథరావు అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి గౌరవ సభ్యులంతా హాజరుకావాలని కోరారు. మండలస్థాయి అధికారులు వారిశాఖలకు సంబంధించిన పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆమె సూచించారు.



ఆడిట్ నిర్వహిస్తున్న అధికారుల బృందం

'హుద్‌హుద్' పంట నష్టాలపై ఆడిట్

గార : మండలంలో హుద్ హుద్ తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన రైతులకు అందించిన పంటనష్ట వివరాలు జాబితాలను శ్రీకాకుళం నుంచి వచ్చిన అధికారుల బృందం సోమవారం ఆడిట్ నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆడిట్ అధికారులు గురురాజు, వేణుగోపాల్ పాల్గొన్నారు. రెవెన్యూ గ్రామాల పరిధిలో పంట నష్టపరిహారం పొందిన రైతులు జాబితాల వివరాలను సంబంధింత వీఆర్వోల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆడిట్ అధికారి గురురాజ్ విలేఖరులతో మాట్లాడుతూ.. మండలంలో తుఫాన్ కారణంగా వరి పంట నష్టపోయిన 10890 మంది రైతులకు అలాగే ఉద్యానవన పంటలకు నష్టపోయిన 408 మంది రైతులకు అందించిన పంట నష్ట పరిహారం వివరాలను ఆడిట్ చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు ఉన్నారు.

భారీవర్షంతో రైతులకు ఊరట



గారలో కురుస్తున్న వర్షం

బోరవానిపేట(గార) : మండలంలో సోమవారం ఉదయం కురిసిన భారీ వర్షం ఖరీఫ్ రైతులకు ఎంతో ఊరటనిచ్చింది. ముఖ్యంగా భైరిదేశీగెడ్డ శివార భూముల్లో బాగుచేస్తున్న ఖరీప్ వరి పొలాలకు ఈ వర్షం ఎంతగానో ఉపకరించిందని రైతులు పేర్కొన్నారు. ఇప్పటికే మండలంలో నారాయణపురం కాలువ, వంశధార కుడి కాలువ, భైరిదేశీగెడ్డ సాగునీటి కాలువలతోపాటు వ్యవసాయ పంపుసెట్లు ఆధారంగా వేలాది ఎకరాల్లో రైతులు ఖరీప్ వరినాట్లు వేశారు. ఇటీవల వర్షాలు కూడా బాగా అనుకూలిస్తుండడంతో మండలంలోని సాగునీటి కాలువలు, చెరువులు జలకళతో ఉట్టిపడుతున్నాయి. ఇదిలా ఉండగా.. వర్షాల వల్ల తోణంగి , వమరవెల్లి, ఆరంగిపేట, అంబళ్లవలస, కొల్లివలస, తాళ్లవలస, యాళ్లపేట, మంగళవారం పేట, చిన్నతూలుగు మొదలైన గ్రామాలకు వెళ్లే రోడ్లపై గోతుల్లో నీరుచేరడంతో స్థానికుల రాకపోకలకు అసౌకర్యం కలిగింది. వివిధ పనుల కోసం రెవెన్యూ కార్యాలయానికి వచ్చిన వారు అవస్థలు పడ్డారు.

నగరపాలక సంస్థ అధికారుల ఫోన్ నంబర్లు

పీఏ శోభ ఐఏఎస్	కమిషనర్	9849905787
నూకేశ్వరరావు	సహాయ కమిషనర్	9849908099
డి.భాస్కరరావు	ప్రజారోగ్య అధికారి	9849906972
జి.వేంకటేశ్వరరావు	ఇంజనీర్	9000902338
దేవకుమార్	సహాయ సిటీ ప్లానర్	9949996081
కిశోర్‌కుమార్	ప్రణాళిక అధికారి	8897626999
జగన్మోహనరావు	మెప్మా అధికారి	9701385743
అప్పలస్వామి	పట్టణ సర్వేయర్	9849906967
డి.గణేష్	శానిటరీ ఇన్‌స్పెక్టర్	8919228847
ప్రకాష్	శానిటరీ ఇన్‌స్పెక్టర్	9849908966

సిక్కోలులో 'నంద్యాల' విజయోత్సవాలు

●విశ్వసనీయత, అభివృద్ధికి ప్రజల మద్దతు: మాజీమంత్రి గుండ ● టీడీపీ నగరశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం







ఎన్టీఆర్, ఎర్రన్న విగ్రహాలకు పూలమాల వేస్తున్న మాజీ మంత్రి గుండ.. కేక్ తినిపిస్తున్న దృశ్యం.. బాణసంచా కాలుస్తున్న టీడీపీ శ్రేణులు

శ్రీకాకుళం సిటీ: నంద్యాల ఉప ఎన్నికల ఫలితాల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడంపై సోమవారం శ్రీకాకుళం నగరంలో టీడీపీ నగరశాఖ విజయోత్సవాలు నిర్వహించింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ విచ్చేశారు. తొలుత నగరంలోని ఎన్టీఆర్, ఎర్రన్నాయుడు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీడీపీ అధినేత చంద్రబాబు విశ్వసనీయతకు మారుపేరు అని కొనియాడారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమం రెండు కళ్లుగా భావించి చంద్రబాబు అందిస్తున్న సుపరిపాలనకు నంద్యాల ఉప ఎన్నిక ఫలితాలు ప్రత్యక్ష నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గుండ విజయోత్సవ కేక్ కట్ చేశారు. కార్యకర్తలకు తినిపించారు. కార్యక్రమంలో నగర టీడీపీ అధ్యక్షుడు మాదారపు వెంకటేష్, నాయకులు చిట్టి నాగభూషణం, గుమ్మా నాగరాజు,ఎస్వీ రమణమాదిగ, పార్టీ నాయకులు, అధికసంఖ్యలో కార్యకర్తలు సందడి చేశారు.

నంద్యాల ప్రజలది మంచి తీర్పు..

కలెక్టరేట్ : నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలు మంచి తీర్పు ఇచ్చారని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.నరేంద్రకుమార్, సూర పాపారావు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సుపరిపాలనకు ఈ విజయం నిదర్శనమన్నారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు వారు అభినందనలు తెలిపారు.

రాయితీపై కొబ్బరి మొక్కలు

గార : ఉపాధి పథకంలో భాగంగా మండలంలోని రైతులకు 2,635 కొబ్బరి మొక్కలను, 420 మామిడి మొక్కలను రాయితీపై పంపిణీ చేస్తున్నామని వెలుగు ఏపీఎం శ్రీధర్ తెలిపారు. ఈమేరకు తూర్పుగోదావరి జిల్లా నుంచి తెప్పించిన ఈ మొక్కలను సోమవారం నుంచి రైతులకు పంపిణీ చేస్తున్నామని వివరించారు. వీటిని రైతులు పొలాల్లో నాటుకుని పెంచి, పెద్దచేసి లబ్ధి పొందాలని ఆయన కోరారు. ఈ మొక్కలు పంపిణీ కార్యక్రమంలో వెలుగు సీసీలు, సీఎఫ్‌లు పాల్గొన్నారు.



కొబ్బరి మొక్కలు పంపిణీ చేస్తున్న ఏపీఎం

షిర్డీసాయి ఆలయంలో
అలరించిన నృత్య ప్రదర్శన





నృత్యం చేస్తున్న చిన్నారులు, వీక్షిస్తున్న మహిళలు

పాత శ్రీకాకుళం: విశాఖ-బీ కాలనీలోని షిర్డీ సాయి ఆలయంలో నిర్వహించిన వినాయక ఉత్సవాల్లో భాగంగా సోమవారం చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. మెహర్‌ప్రభాకర్ ఆధ్వర్యంలో సంధ్యశ్రీ, ప్రణీత, సన్నిహిత తదితరులు భరతనాట్యం, కూచిపూడి నృత్యాలతో అహూతులను అలరించారు. ఈ సందర్భంగా అర్చకుడు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో గణనాథుడికి పుష్పాభిషేకం, మండప పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీసభ్యులు డా. మధువిలేకర్, విజయలక్ష్మి, సత్యనారాయణ పాల్గొన్నారు.

'గ్రీవెన్స్'కు వర్షం దెబ్బ

అర్జీదారులకు తప్పని ఇక్కట్లు

కలెక్టరేట్: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ విభాగం నిర్వహణకు వర్షం ఇబ్బంది కలిగించింది. దీంతో కార్యక్రమాన్ని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఉదయం 10.45 గంటలకు ప్రారంభమైన వర్షం మధ్యాహ్నం 2.30 గంటల వరకు ఎడతెరుపు లేకుండా కురియటంతో ఫిర్యాదుదారులు అవస్థలు పడ్డారు. వివిధ ప్రాంతాల నుంచి ఫిర్యాదుదారులు రావటానికి అష్టకష్టాలు పడ్డారు. కొందరు వృద్ధులు వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ఫిర్యాదుల అందజేతకే ప్రాధాన్యమిచ్చారు. వర్షం తగ్గకపోడంతో కలెక్టర్ కార్యాలయం ఎదుటే వేచి ఉన్నారు. రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ జిల్లాలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు బారులు తీరారు.



కలెక్టర్ కార్యాలయం ఎదుట వేచి ఉన్న అర్జీదారులు



ఎస్పీ గ్రీవెన్స్‌కు 14వినతులు

శ్రీకాకుళం క్రైం: జిల్లా ఎస్పీ కార్యాలయంలోని సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ విభాగానికి 14 వినతులు అందాయి. ఎస్పీ త్రివిక్రమవర్మ అర్జీదారుల నుంచి వనతులకు స్వీకరించారు. వినతుల్లో ఆరు సివిల్ తగాదాలు, కుటుంబ తగాదాలు రెండు, ఇతరత్రా ఫిర్యాదులు ఆరు అందినట్లు ఎస్పీ తెలిపారు. అడిషనల్ ఎస్పీ షరీనాబేగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యామిలీ కౌన్సిలింగ్‌కు ఐదు ఫిర్యాదులు వచ్చాయి.

బీవీ రామారావునాయుడుకు భాషా పురస్కారం

గార: శ్రీకాకుళంలోని కథానిలయం అధ్యక్షుడు బీవీ రామారావు నాయుడుకు రాష్ట్ర భాషా సాంస్కృతిక మండలి అవార్డు లభించింది. తెలుగు భాషకు చేసిన సేవను గుర్తించిన సాంస్కృతిక మండలి ఈయనకు అవార్డుని ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 13 మందిలో ఈయన ఒకరు. ఈమేరకు విజయవాడలో మంగళవారం నిర్వహించనున్న తెలుగుభాషా దినోత్సవంలో భాగంగా సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు. బీవీ రామారావునాయుడు శ్రీకాకుళం సాహితీకి అధ్యక్షుడిగానూ ప్రస్తుతం కొనసాగుతున్నారు.

'ప్రజాస్వామ్యంపై జగన్‌కు నమ్మకం లేదు'

శ్రీకాకుళం : ప్రజాస్వామ్యంపై ప్రతిపక్షనాయకుడు జగన్మోహన్‌రెడ్డికి నమ్మకం లేదని టీడీపీ కార్యకర్తల ఉత్తరాంధ్ర శిక్షణ శిబిరం డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఈమేరకు 'ఆంధ్రజ్యోతి'తో ఆయన మాట్లాడుతూ.. నంద్యాల ప్రజలిచ్చిన తీర్పును శిరసావహించకుండా మరలా ముఖ్యమంత్రిపైనా, ఎన్నికల సంఘంపైనా జగన్ విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రజల తీర్పును కూడా గౌరవించకపోవడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. 19రౌండ్లలో 18రౌండ్లు టీడీపీకి స్పష్టమైన మెజార్టీ లభించిందన్నారు. ఉపఎన్నికల్లో అభివద్ధికే ప్రజలు పట్టంకట్టారన్న విషయాన్ని అంగీకరించాల్సిందేనని అన్నారు.

నంద్యాలలో టీడీపీ గెలుపుపై హర్షం

శ్రీకూర్మం (గార): నంద్యాలలో టీడీపీ అభ్యర్థి విజయం సాధించడంపై టీడీపీ మండలశాఖ హర్షం వ్యక్తం చేసింది. సమర్థుడైన నాయకుడు, అభివృద్ధికి అహర్నిశలు శ్రమించే నాయకుడు చంద్రబాబు నాయకత్వాన్ని నంద్యాల ప్రజలు కోరుకున్నారని అభిప్రాయపడ్డారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మంచిపాలనకు నంద్యాల ఎన్నిక ఫలితం నిదర్శనమని ఎంపీపీ గుండ అమ్మలు, జడ్పీటీసీ సభ్యురాలు గొండు ధాత్రిదేవి, టీడీపీ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు గొండు వెంకటరమణమూర్తి, బడగల వెంకటప్పారావు... మండల తెలుగు యువత అధ్యక్షుడు పీస వెంకటరమణమూర్తి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీచైర్మన్ అరవల మోహనరావు, గుండ భాస్కరరావు, శ్రీకూర్మం టీడీపీ నాయకులు వీఎస్ గిరి, గోర సురేష్, మైగాపు ప్రభాకరరావు, కోరాడ వెంకటరావు, సర్పంచ్‌లు కొయ్యాన జగదీష్, కొంక్యాన ఆదినారాయణ, పొట్నూరు కృష్ణమూర్తి, టీడీపీ నాయకులు పొట్నూరు వైకుంఠరావు, కొంక్యాన రమణమూర్తి, మళ్ళ అబ్బాయినాయుడు, అరవల పెద్దబాబు, బోర ఎర్రంనాయుడు, గొండు అచ్యుతరావు, సురాల పాపారావు తదితరులు వేర్వేరు ప్రకటనల్లో హర్షాన్ని వెలిబుచ్చారు.

ఎరువుల దుకాణం తనిఖీ

గార: గారలో వీరభద్ర ఎంటర్‌ప్రైజెస్ ఎరువుల దుకాణాన్ని సోమవారం మండల వ్యవసాయాధికారి పి.నవీన్ తనిఖీ చేశారు. ఈ-పాస్ విధానం ద్వారా రైతులకు ఎరువుల విక్రయాలను చేసే పద్ధతిని ఆయన పరిశీలించారు. వేలిముద్రలు వేసి రైతులు ఈ-పాస్‌ద్వారా నగదు చెల్లించి ఎరువులను పొందాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన ఎరువుల ధరల పట్టికలను దుకాణాల ముందు రైతులందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండలంలో ఇకనుంచి ఎరువుల విక్రయాలను ఈ-పాస్‌ద్వారా రైతులు పొందేందుకు తగిన చర్యలు తీసుకోనున్నట్టు ఆయన పేర్కొన్నారు.

గార మండల అధికారుల ఫోన్ నంబర్లు

ఎ.సింహాచలం	తహసీల్దారు	8499886055
పక్కి కాంతారావు	ఎంపీడీవో	8790007906
బి.గణేష్	సబ్ ఇన్‌స్పెక్టర్	9440795821
పైల నవీన్	వ్యవసాయాధికారి	8886612700
రామ్మోహనరావు	ఈవోపీఆర్డీ	8978914770
జి.శ్రీధర్	వెలుగు ఏపీఎం	8008803885
సీహెచ్ నారాయణరావు	ఏపీవో	8790007882
ఎం.భాస్కరరావు	ఎంఈవో	9502599890
ఫణీంద్రకుమార్	ట్రాన్స్‌కో ఏఈ	9440812431
శంకరరావు	హౌసింగ్ ఏఈ	7093930244
పి.గోవిందరావు	మండల ఇంజనీర్	9441478870
సీహెచ్ గోవిందరావు	ఆర్‌అండ్‌బీ ఏఈ	9440416921
కె.నారాయణమూర్తి	పశు వైద్యాధికారి	9985109363
డాక్టర్ పి.జగదీష్	ఆయుష్ వైద్యులు	9493764553

'కేజీజే' విద్యార్థులకు తాగునీరు

• కొళాయిలను ఏర్పాటు చేసిన పంచాయతీ పాలకులు • సమస్య పరిష్కారంపై హర్షం

కె.మత్స్యలేశం (గార): కె.మత్స్యలేశం (పోర్టు కళింగపట్నం) పరిధిలోనికోకావారి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎట్టకేలకు తాగునీటి సమస్య పరిష్కారమైంది. కళాశాలలోని సుమారు 450 మంది విద్యార్థులు గతంలో తాగునీటికి ఇబ్బంది పడేవారు. ఇదే విషయమై.. ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ దత్తతదారుడు కెప్టెన్ మైలిపిల్లి జనార్దనరావు, సర్పంచ్ మైలిపిల్లి లక్ష్మీజనార్దనరావు కళాశాలలో తాగునీటి సమస్యను స్వయంగా పరిశీలించారు. వెంటనే పంచాయతీ తాగునీటి సరఫరా పైప్‌లైన్ ద్వారా కళాశాలకు సొంత నిధులు వెచ్చించి సింటెక్స్ ట్యాంక్, కొళాయిలను ఏర్పాటుచేశారు. ఈమేరకు సోమవారం విద్యార్థులకు తాగునీటిని అందించారు. అలాగే కళాశాలలో విద్యార్థుల కోసం నిర్మించిన మరుగుదొడ్ల వినియోగానికి అవసరమైన నీటిని ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా సమకూర్చారు. ఇంతకాలం తాగునీటి అవసరాలకు ఇబ్బందులు పడేవారమనీ.. ఇప్పుడు తమ సమస్య పరిష్కారమైందని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు కృషిచేసిన సర్పంచ్, పంచాయతీ దత్తతదారులు కెప్టెన్ జనార్దనరావుకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీజనార్ధనరావు, కళా శాల ప్రిన్సిపాల్ దుప్పల జగన్నాథరావు, లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



కొళాయి నీటికి పట్టుకుంటున్న విద్యార్థిని

బీసీ సంక్షేమ సంఘ జాతీయనేతను కలిసిన నాయకులు

శ్రీకాకుళం సిటీ: బీసీ సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యను జిల్లా బీసీ సంక్షేమసంఘం అధ్యక్షుడు పి.చంద్రపతిరావు ఆధ్వర్యంలోని నాయకులు సోమవారం కలిశారు. ఈ సందర్భంగా వినతిపత్రం సమర్పించి జిల్లాలోని బీసీలకు న్యాయం చేసేలా ప్రభుత్వంతో పోరాడాలన్నారు. బీసీకులాల అభ్యున్నతికి అమలుచేస్తున్న రుణాలను జాతీయబ్యాంకులతో సంబంధం లేకుండా నేరుగా బీసీ కార్పొరేషన్ ద్వారా మంజూరుచేయాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ వెంటనే చేపట్టాలని, బీసీలకు అట్రాసిటీ చట్టం వర్తింపచేయాలని, సామాజిక న్యాయం కల్పించాలని కోరారు.వీటిపై పోరాడేందుకు కృష్ణయ్య సానుకూలంగా స్పందించారని చంద్రపతిరావు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రపతిరావును జాతీయనేత కృష్ణయ్య ఆత్మీయంగా సత్కరించారు.



చంద్రపతిరావును సత్కరిస్తున్న దృశ్యం

ఆమదాలవలస పీఎస్‌లో తనిఖీ

ఆమదాలవలస: ఆమదాలవలస పోలీసు స్టేషన్‌తో పాటు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని ఎస్పీ త్రివిక్రమ వర్మ శనివారం తనిఖీ నిర్వహించారు. వివిధ కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసుల పనితీరు అభినందించారు. ఇటీ వల కాలంలో బెంగాల్‌కు చెందిన అంతరాష్ట్ర ముఠా నుంచి రికవరీ చేసిన తీరు భేష్‌గా ఉంద న్నారు. క్రైం పోలీసుల రివార్డును హెడ్ కానిస్టేబుల్ చక్రధర్‌కు అందించి అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. ఆయనతో పాటు డీఎస్పీ భార్గవనాయుడు, సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ జి.వాసుదేవరావు ఉన్నారు.

శిథిలావస్థలో పంచాయతీ భవనాలు

బందరవానిపేట (గార): మండలంలో పలు పంచాయతీ కార్యాలయాలకు భవనాలు లేవు. ఉన్నవీ శిథిలావస్థకు చేరడంతో కార్యకలాపాల నిర్వహణకు పాలకులు అవస్థలు పడాల్సి వస్తోంది. మండలంలో 24 పంచాయతీ ఉండగా.. అంబళ్లవలస, తోణంగి పంచాయితీలకు నేటికి కార్యాలయ భవనాలు లేవు. తోణంగిలో పదేళ్ల కిందట నిర్మాణం పనులు ప్రారంభించిన పంచాయతీ కార్యాలయ భవనిర్మాణం సగంలోనే నిలిచింది. నిధులు చాలకపోవడంతో ఈ భవన నిర్మాణం సగంలోనే ఆపేశారు. అంబళ్లవలసలో నేటికీ పంచాయతీ భవన నిర్మాణం జరగలేదు. మిగిలిన బందరవానిపేటలో పంచాయితీ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో దాని స్థానంలో కొత్తభవనం మంజూరైనప్పటికీ నేటికీ పనులు ప్రారంభం కాలేదు. దశాబ్దాల కిందట మొదలైన పంచాయితీ భవనాలు గోడలు బీటలు వారి... వర్షానికి కారడంతో విలువైన రికార్డులు తడిసిపోతున్నాయి. గార పంచాయితీ కార్యాలయ భవనం దుస్థితిని ఇటీవల ఎంపీడీవో కాంతారావు పరిశీలించి వెళ్లారు. కొత్తభవనం మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



వర్షానికి నీరు చిమ్ముతున్న గార పంచాయతీ భవనం

భవనం మంజూరు చేయాలి..



దశాబ్దాల కిందట నిర్మించిన గార పంచాయతీ కార్యాలయ భవనం వర్షానికి నీరు చిమ్ముతోంది. గోడలు బీటలు వారి కనిపిస్తున్నాయి. వర్షానికి రికార్డులు తడిచిపోతున్నాయి. సభలు, సమావేశాలు నిర్వహించడానికి ఇబ్బందిగా ఉంది. కొత్తభవనం మంజూరు చేస్తే ఇక్కడ సమస్య పరిష్కారమవుతుంది.

-బడగల వెంకటప్పారావు, సర్పంచ్-గార

అక్రమ లే ఆఫ్ ఎత్తివేయండి

ఆమదాలవలస రూరల్: కాన్‌కాస్ట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ప్రకటించిన అక్రమ లేఆఫ్‌ను ఎత్తివేయాలని విశాఖపట్నంలో జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ వరహాలరెడ్డికి కాన్‌కాస్ట్ యూనియన్ నాయ కులు, సీఐటీయూ నాయకులు శనివారం వినతి పత్రం అందించారు. మండలంలోని దూసి కాన్‌కాస్ట్ ఫ్యాక్టరీ యాజమాన్యం కార్మికులకు ఎటువంటి నోటీసులు అందించకుండా అక్రమ లే ఆఫ్‌ను యాజమాన్యం ప్రకటించిందని, ఇది కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఉందని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. లే ఆఫ్‌తో ఫ్యాక్టరీలో పనిచేసే 650 మంది కార్మిక కుటుంబాలు వీధిన పడ్డాయని తెలిపారు. దీనిపై తక్షణమే స్పందించి యాజమాన్యంతో చర్చించి కార్మిక చట్టాలు ఉల్లంఘన కాకుండా కర్మాగారం తెరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

చంద్రన్న బీమా పంపిణీ

పొందూరు: పెనుబర్తి గ్రామానికి చెందిన చౌదరి బాపయ్య కుటుంబానికి మంజూరైన చంద్రన్న బీమా చెక్కును పీఏసీఎస్ అధ్యక్షుడు కూన సత్య నారాయణ అందించారు. ఇటీవల మెరకముడిదాం వద్ద జరిగిన విద్యుత్ ప్రమాదంలో బాపయ్య మృతి చెందాడు. ఈమేరకు ప్రభుత్వం నుంచి రూ.5 లక్షలు బీమా మృతుని కుటుంబానికి అందజేశారు.

అందుబాటులో పంట పరిహారం జాబితా

నందిగాం: మండలంలో 2016 కరువుకు సంబంధించి పంట పరిహారం జాబితా అందుబాటులో ఉందని మండల వ్యవసాయాధికారి కె.సురేష్ తెలిపారు. నందిగాంను రెండో విడతలో కరువు మండలంగా ప్రకటించారని, ఆ మేరకు పంట పరిహారానికి రెవెన్యూ నేతృత్వంలో జాబితాను ప్రభుత్వానికి నివేదించామని చెప్పారు. జాబితాను గ్రామం యూనిట్‌గా అందుబాటులో ఉంచామని, రైతులు వాటిని పరిశీలించుకొని ఏవైనా తప్పులు ఉంటే వ్యవసాయ కార్యాలయానికి వివరాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు స్టీల్‌ప్లేట్ల వితరణ


విద్యార్థులకు భోజనం ప్లేట్లు అందిస్తున్న దృశ్యం

పాతనౌపడ(టెక్కలి): నౌపడ ఆర్‌ఎస్ ఎట్ తలగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 140 మంది విద్యార్థులకు ఎంపీటీసీ సభ్యుడు పరపటి చిన్నయ్యరెడ్డి నేతృత్వంలో మధ్యాహ్న భోజన ప్లేట్లు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహిస్తున్న పాఠశాలలకు ఈ భోజన ప్లేట్లు అందించిందని ప్రధానోపాధ్యాయుడు బి.జగన్నాథరావు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిలుకు కృష్ణారావు, ఎన్.కృష్ణారావు, ఆర్.రమేష్‌కుమార్, కామేశ్వరరావు, నీలమ్మ, విజయ్‌కుమార్, శ్రీనివాస్, అన్నపూర్ణ, దయాసాగర్, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం ఉత్తమం


బేబీ కిట్‌ను అందజేస్తున్న వైద్యాధికారి కోదండరావు

నౌపడా(సంతబొమ్మాళి): ప్రభుత్వ ఆసుపత్రులు ప్రసవాలకు ఎంతో అనుకూలమని నౌపడ పీహెచ్‌సీ వైద్యాధికారి సిహెచ్.కోదండరావు అన్నారు. సోమవారం ఆయన నౌపడ పీహెచ్‌సీలో ప్రసవించిన సాహుకారి పావనికి రూ.వెయ్యి ప్రోత్సాహంతో పాటు ఎన్టీఆర్ బేబి కిట్‌ను అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు చేసేందుకు అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయని, వీటిని వినియోగించుకోవాలన్నారు. ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవంపై మరింత అవగాహన కల్పించాలన్నారు.

మిలియన్ మార్చ్‌కు యూటీఎఫ్ మద్దతు

నందిగాం: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దుకోరుతూ సెప్టెంబరు 1న చేపట్టనున్న మిలియన్ మార్చ్‌కు మండల యూటీఎఫ్ కార్యవర్గం మద్దతు ప్రకటించింది. సోమవారం ఇక్కడ నిర్వహించిన సంఘ కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. సీపీఎస్ విధానంతో ఎందరో ఉద్యోగులు నష్టపోవాల్సి వస్తోందని నేతలు అన్నారు. పాఠశాలల్లో అమలుచేస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి గుడ్ల విషయంలో కోత విధించడం అన్యాయమని పేర్కొన్నారు. మూడురోజులకు గుడ్లు అందిస్తుండగా, ఆరు రోజులకు రూ.2.35 చొప్పున కోత పెట్టడం నిర్వాహకులకు భారమవుతుందని చెప్పారు. సమావేశంలో సంఘ నాయకులు పి.మోహనరావు, బాలక శంకరరావు, పి.ధర్మారావు, టి.వైకుంఠరావు, వి.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న యూటీఎఫ్ నాయకులు

భారీ వర్షాలతో ప్రజలు విలవిల


టెక్కలి: హీరో షోరూం వద్ద నిలిచిన వర్షపు నీరు


టెక్కలి ఆది ఆంధ్రావీధి జంక్షన్ సమీపంలో పరిస్థితి


నందిగాం: వంతెన పైనుంచి ప్రవహిస్తున్న వరద నీరు

టెక్కలి: అల్పపీడన ప్రభావంతో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఏడాది అత్యధికంగా టెక్కలిలో 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతో టెక్కలిలోని అన్ని ప్రాంతాలు జలమయమయ్యాయి. మండాపోలం కాలనీ, ఎన్టీఆర్ కాలనీ వంటి లోతట్టు ప్రాంతాలు వరదనీటిలో ఉన్నాయి. మండాపోలం కాలనీలో ఇళ్లల్లోకి నీరు చేరడంతో ఆర్‌ఐలు బి.వి.రమణ, రామారావు, వీఆర్‌వో కోటి తదితరులు అక్కడకు చేరుకొని బాధిత కుటుంబాలను సమీపంలోని వసతి గృహాలకు తరలించి భోజన సౌకర్యం ఏర్పాటుచేశారు. హీరో షోరూం వద్ద, ఆది ఆంధ్రా వీధి జంక్షన్ వద్ద రోడ్లపై భారీగా వరద నీరు నిలిచింది. సంతోషిమాత ఆలయంలోకి నీరు చేరింది. భవానీనగర్, శంభానవీధి తదితర ప్రాంతాల్లో వరదనీరు ఇళ్లల్లోకి వచ్చింది.

బెజ్జిపల్లికి స్తంభించిన రాకపోకలు

నందిగాం: మండలంలో ఆదివారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం పడుతుండడంతో ప్రజలకు అవస్థలు ఎదురయ్యాయి. సండెమ్మగెడ్డ ఉధ్రుతంగా ప్రవహించడంతో బెజ్జిపల్లికి రాకపోకలకు అంతరాయం కలిగింది. బెజ్జిపల్లి నుంచి నందిగాం వచ్చే మార్గంలో బెజ్జిపల్లి సమీపంలో ఏర్పాటుచేసిన వంతెన పై నుంచి నీరు ప్రవహిస్తోంది. దీంతో ప్రజలు నందిగాం చేరుకోవడానికి ఇబ్బంది పడ్డారు. ఈ వర్షాలు మైదాన ప్రాంతంలో ఊరటనిచ్చినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఆదివారం చల్లిన ఎరువులు నీటిపాలయ్యాయి.

'మహిళలు విద్యలో ముందుండాలి'

పెద్దలక్ష్మీపురం(మెళియాపుట్టి): టీడీపీ ప్రభుత్వం మహిళలు విద్యలో ముందుండాలనే ఉద్దేశ్యంతో సైకిళ్లను పంపిణీ చేస్తోందని టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు అనపాన రాజశేఖరరెడ్డి అన్నారు. సోమవారం ఆయన పెద్దలక్ష్మీపురం జడ్పీ పాఠశాలలో సైకిళ్లను పంపిణీచేసి మాట్లాడారు. ఏ ప్రభుత్వం కల్పించని సౌకర్యాలు టీడీపీ ప్రభుత్వం విద్యార్థులకు ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూర్లె లలితకుమారి, శ్రీనివాసరావు, బైపోతు భాస్కరరావు, గూడ రామారావు, తిరుపతిరావు, ప్రధానోపాధ్యాయుడు గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న అనపాన

'ప్రతిభకు పదును పెట్టాలి'

పాతపట్నం: విద్యార్థుల ప్రతిభా పాటవాలకు పదును పెట్టాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఎంఈవో బి.సింహాచలం అన్నారు. సోమవారం ఆయన మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈసందర్భంగా శాఖా గ్రంథాలయాధికారి కాళ్ల రాజు మాట్లాడుతూ జాతీయ గ్రంథాలయ స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని నవంబరులో వివిధ స్థాయిల్లో నిర్వహించే ప్రతిభా పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని కోరారు. ప్రతి స్కూల్‌లో సెప్టెంబరు, అక్టోబరుల్లో మూడు స్థాయిల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విజేతలకు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు.


మాట్లాడుతున్న ఎంఈవో

వీఆర్‌ఏల రిలే నిరాహార దీక్ష

మెళియాపుట్టి: సమస్యలు పరిష్కరించాలని సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్‌ఏలు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారి సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం తమతో పనులు చేయించుకుంటూ తగిన వేతనం ఇవ్వడం లేదని అన్నారు. గ్రామస్థాయిలో తమ పాత్ర కీలకమే అయినా ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని చెప్పారు. సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరేష్, జనార్దన్, సూర్యనారాయణ, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.


మెళియాపుట్టిలో రిలేనిరాహారదీక్ష చేస్తున్న వీఆర్‌ఏలు

నీట మునిగిన పంట పొలాలు

కొత్తూరు: మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట పొలాలన్నీ జలమయం అయ్యాయి. ఆదివారం నుంచి సోమవారం సాయంత్రం వరకు ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు నేతాజీనగర్‌కాలనీలో వర్షపు నీరు ఇళ్లల్లో చేరడంతో కాలనీవాసులు ఇబ్బందులకు గురయ్యారు. పంట కాలువలు ఆక్రమణలకు గురికావడంతోనే కాలనీలోకి నీరు ప్రవేశిస్తోందని వారు వాపోతున్నారు. మండలంలో పలు గెడ్డలు ఉప్పొంగి ప్రవాహించడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురౌతున్నారు.


నేతాజీనగర్‌కాలనీలో చేరిన వరదనీరు

నైపుణ్యంతోనే ఉన్నత శిఖరారోహణ

పాతపట్నం: వృత్తిలో నైపుణ్యంతోనే ఉన్నత శిఖరాలను చేరుకుంటామని మహేంద్ర కళాశాల డైరెక్టర్ శాసనపురి మధుబాబు అన్నారు. స్థానిక మహేంద్ర డిగ్రీ కళా శాలలో నైపుణ్యతాభివృద్ధిపై సోమవారం పునశ్చరణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ వృత్తిలో రాణించాలన్నా నైపుణ్యం ముఖ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం డైరెక్టర్ గోవిందరావు, సెంటర్ ఇన్‌చార్జ్ శ్రీనివాసరావు, శిక్షకురాలు దివ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

219 మందికి కంటి పరీక్షలు


నేత్ర వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

కొత్తూరు: స్థానిక శ్రీవెంకటేశ్వర కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 219 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వెంకటేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో శంకర్ ఫౌండేషన్ వైద్యాధికారి స్మిత వైద్య పరీక్షలు జరిపారు. వీరిలో 50 మందిని ఆపరేషన్ల నిమిత్తం ఎంపిక చేసినట్టు వైద్యాధికారి తెలిపారు. వీరికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తామన్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో శిబిరం కన్వీనర్ రామారావు, నేత్ర వైద్య సహాయకుడు ఇప్పిలి జానకిరామయ్య, కమిటీ అధ్యక్షుడు మల్లా విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

వంశధార ఈఈగా శేఖరరావు



టెక్కలి: వంశధార ప్రధాన ఎడమ కాలువ టెక్కలి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా బి.శేఖరరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. శేఖరరావు ప్రస్తుతం ఆఫ్‌షోర్ డీఈఈగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు పనిచేసిన ఈఈ బాలక శ్రీహరిని ఇక్కడ నుంచి బదిలీచేస్తూ నీటిపారుదల శాఖ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులు జారీచేయగా, శేఖరరావును ఈఈగా నియమించారు.

ప్రమాదపుటంచున మదనగోపాలసాగరం

● పరిశీలించిన అధికారులు ● గండ్లు పడకుండా గేట్లు ఎత్తివేసిన వంశధార యంత్రాంగం

టెక్కలి: మదనగోపాలసాగరంలోకి భారీగా వరద నీరు చేరుకోవడంతో సోమవారం అధికారులు అప్రమత్తమై యుద్ధప్రాతిపదికన గేట్లు ఎత్తివేశారు. ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు, వంశధార ఈఈ బి.శేఖర్‌బాబు, వంశధార ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ మళ్ల బాలకృష్ణ, ఏఈ శోభన్‌బాబు, టెక్కలి, నందిగాం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు రామారావు, కామేశ్వరరావు, ఇతర సిబ్బంది అక్కడకు చేరుకొని అవసరమైన చర్యలు చేపట్టారు. 12.86 చదరపు మైళ్ల ప్రాంతంలో పడిన వర్షపునీరు క్యాచ్‌మెంట్ ఏరియా ద్వారా సుమారుగా 4,430 క్యూసెక్కులు మదనగోపాలసాగరంలోకి చేరింది. మాలపేటగెడ్డ, దుర్గగెడ్డ నుంచి మరింత నీరు వచ్చే అవకాశముందని భావిస్తున్నారు. వంశధార ప్రధాన ఎడమ కాలువ ద్వారా కొంత వరదనీరు రావొచ్చని అధికారులు గుర్తించారు. మదనగోపాలసాగరం పరిస్థితిని ఆర్డీవో కలెక్టర్ ధనుంజయరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. మదనగోపాలసాగరం గేట్లు ఎత్తకపోతే గండిపడే ప్రమాదముందని గుర్తించిన వంశధార అధికారులు యుద్ధప్రాతిపదికన ఈ చర్యలు చేపట్టారు. వర్షాలు మరో రెండు రోజులు కురిసే అవకాశం ఉన్నందున రెండు సర్‌ప్లస్‌వైర్లు దగ్గర గేట్లు ఎత్తివేసేందుకు ఈఈ శ్రీహరి చర్యలు చేపట్టారు.





మదనగోపాలసాగరాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో, వంశధార ఈఈలు, సర్‌ప్లస్‌వైర్ గేట్లు ఎత్తివేసిన దృశ్యం

రూ.1.40 లక్షలు పలికిన వినాయకుడి లడ్డూ



వినాయక లడ్డూతో పరపటి యర్రయ్య కుటుంబ సభ్యులు

డెప్పినౌపడ(టెక్కలి): డెప్పినౌపడలో సోమవారం వినాయకుడి లడ్డూను వేలం వేయగా అదే గ్రామానికి చెందిన పరపటి యర్రయ్య రూ.1,40,100కు దక్కించుకున్నారు. గత ఏడాది కూడా యర్రయ్య రూ.1.21 లక్షలకు వినాయక లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం గ్రామంలో భారీ ఎత్తున అన్నసమారాధన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పరపటి చిన్నయ్యరెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు సుగ్గు పోతయ్య, సుగ్గు వీరన్న, ఎం.సురేష్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సహస్ర కుంకుమార్చన



సహస్ర కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

టెక్కలి: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా స్థానిక రోటరీనగర్-1లో సోమవారం సహస్ర కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఈ పూజల్లో పాల్గొన్నారు. ఇక్కడ ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాన్ని చూసేందుకు భారీగా తరలిరావడంతో ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక సందడి కనిపించింది.

పాఠశాల ఆవరణలో బోరు బాగుచేయించరూ...



వినతులు స్వీకరిస్తున్న ఎంపీడీవో రేణుక

కోటబొమ్మాళి: స్థానిక పీఎన్ కాలనీలోని బీసీ ఆదర్శ పాఠశాలలో తాగునీటి బోరు పాడవడంతో కొద్దిరోజులుగా విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే బోరు బాగుచేయించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.చిట్టిబాబు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం గ్రీవెన్స్ సెల్‌లో ఎంపీడీవో ఎం.రేణుకకు వినతిపత్రం అందజేశారు. దీనిపై ఆమె స్పందిస్తూ వెంటనే బోరు బాగుచేసేందుకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలు వినతులు స్వీకరించి సంబంధిత శాఖలకు అందజేశారు.

నంబూరు కుటుంబానికి టీడీపీ నేతల పరామర్శ

బన్నువాడ(టెక్కలిటౌన్): సీఐటీయూ డివిజన్ కార్యదర్శి నంబూరు షణ్ముఖరావు తల్లి వరలక్ష్మి మృతిచెందడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం బన్నువాడ గ్రామానికి వెళ్లి షణ్ముఖరావును పరామర్శించారు. ఆమె మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. షణ్ముఖరావును పరామర్శించి ఓదార్చిన వారిలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు బగాది శేషగిరి, మట్ట పురుషోత్తం, ఆచార్య ఎన్జీ రంగా పాలక మండలి సభ్యుడు చాపర గణపతిరావు, మండల ఉపాధ్యక్షుడు హనుమంతు రామకృష్ణ, కర్ణిక గాంధీ, జీరు వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

భూమా విజయంతో టీడీపీ సంబరాలు





కోటబొమ్మాళి, సంతబొమ్మాళిలో మిఠాయిలు తినిపించుకుంటున్న తెలుగుదేశం పార్టీ నేతలు

టెక్కలి: కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికల్లో భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంతో టెక్కలిలో తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం సంబరాలు జరిపారు. ఫలితాన్ని ప్రకటించిన వెంటనే బాణసంచా కాలుస్తూ మిఠాయిలు తినిపించుకున్నారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఎన్టీఆర్, ఎర్రన్నాయుడు విగ్రహాలకు పూలమాలలు వేశారు. తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని ఈ ఫలితం రుజువు చేసిందని టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు బగాది శేషగిరిరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మట్ట సుందరమ్మ, వైస్ ఎంపీపీ హనుమంతు రామకృష్ణ, చాపర గణపతిరావు, మామిడి రాము, మట్ట పురుషోత్తం, కృష్ణవేణి బెహరా, కాళీ బెహరా, బర్ల తవిటయ్య, దోని బుజ్జి, దుక్క రమేష్‌రెడ్డి, గురువెల్లి చిన్నంనాయుడు, గండి సూర్యనారాయణరెడ్డి, పోలాకి షణ్ముఖరావు, రవికుమార్ గాంధీ, దల్లి ప్రసాద్‌రెడ్డి, బడే జగదీష్, యాగాటి శివరావు, పేర మురళి, గండి చంద్రరావు, జీరు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



టెక్కలిలో సంబరాలు జరుపుకొంటున్న టీడీపీ నేతలు

వైసీపీ గల్లంతు ఖాయం

నందిగాం: నంద్యాలలో పరాజయంతో వైసీపీ గల్లంతు ఖాయమని నందిగాం మండల టీడీపీ నాయకులు అన్నారు. భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంతో అభివృద్ధికి పట్టం కట్టినట్లయ్యిందన్నారు. టీడీపీ విజయంతో వంశధార ప్రాజెక్ట్ ఛైర్మన్ మళ్ల బాలకృష్ణ, పినకాన అజయ్‌కుమార్, పోలాకి చంద్రశేఖరరావు నేతృత్వంలో ఆ పార్టీ శ్రేణులు నందిగాంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొన్ని ప్రసాదరావు, బొడ్డ కృష్ణారావు, మాదిన లోకనాథం, మడపాల మోహనరావు, ఎస్.జానకిరాం, ఎం.భావనకుమార్, పి.దీనబంధునాయుడు, ఎ.సుభద్ర, దట్టి శ్రీనివాసరావు, ముదిలి సింహాచలం, ఎస్.దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారు

సంతబొమ్మాళి: నంద్యాల ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని రాష్ట్ర టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్.ఎల్.నాయుడు అన్నారు. టీడీపీ గెలుపుతో మండలంలోని ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకొన్నారు. ప్రతిపక్ష నాయకుడు జగన్ అధికార పక్షంపై ఎన్ని అబాండాలు వేసినా ప్రజలు విశ్వసించలేదని నేతలు అన్నారు. నంద్యాల ఫలితమే కాకినాడలో పునరావృతమవుతుందని జోస్యం చెప్పారు. ఈ సంబరాల్లో వైస్ ఎంపీపీ సూరాడ భీమారావు, వల్లభ వసంతరావు, మైలపల్లి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మళిలో టీడీపీ విజయోత్సవాలు

కోటబొమ్మాళి: భూమా విజయంతో కోటబొమ్మాళిలో ఎంపీపీ తర్ర రామకృష్ణ అధ్యక్షతన సంబరాలు చేసుకున్నారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో మందుగుండు సామగ్రి కాల్చారు. కార్యకర్తలకు మిఠాయిలు తినిపించుకున్నారు. నంద్యాలలో టీడీపీ విజయం వైసీపీకి చెంపపెట్టుగా చెప్పవచ్చని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గొండు లక్ష్మణరావు, కోటబొమ్మాళి సర్పంచ్ దేవాది సింహాద్రమ్మ, కొత్తపేట సర్పంచ్ జీరు నారాయణరావు, సాసుమంతు ఆనందరావు, వైస్ ఎంపీపీ కల్లి నాగయ్యరెడ్డి, కల్లి లక్ష్మణరెడ్డి, అప్పలరాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ

టెక్కలి: స్థానిక పాలకేంద్రం ఎదురుగా తొలుసూరుపల్లి రోడ్డులో ఎన్టీఆర్ కాలనీ వాటర్‌ట్యాంక్ సమీపంలో వినాయక ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉత్సవ కమిటీ అన్నసంతర్పణ చేసింది. భారీ వర్షం కురవడంతో మధ్యాహ్నం ఇబ్బంది పడినప్పటికీ వెంటనే సమీపంలో నివాస సముదాయం వద్ద కార్యక్రమం నిర్వహించారు.

కోతకు గురైన గొల్లూరు రహదారి

నందిగాం: జాతీయ రహదారి నుంచి గొల్లూరు మీదుగా రాంపురం వెళ్లే రహదారి కోతకు గురైంది. దీంతో ఈ రహదారిలో ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. జాతీయరహదారికి ఆనుకుని ఉన్న రహదారి వద్దే భారీ స్థాయిలో కోతకు గురవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని గొల్లూరు సర్పంచ్ ముదిలి సింహాచలం తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనచోదకులు ఆదమరిస్తే ప్రమాదాలు కొని తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోతకు గురైన రహదారిని తక్షణమే బాగుచేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.



కోతకు గురైన గొల్లూరు రహదారి

1 నుంచి పౌష్టికాహార వారోత్సవాలు

కోటబొమ్మాళి: పౌష్టికాహార వారోత్సవాలు సెప్టెంబరు 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించనున్నామని ఐసీడీఎస్ సీడీపీవో పి.అనూరాధ తెలిపారు. తమ ప్రాజెక్ట్ పరిధిలోని కోటబొమ్మాళి, జలుమూరు మండలాల అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ వారోత్సవాలు నిర్వహించనున్నామని, ఆయా పంచాయతీల్లో ప్రజాప్రతినిధులు, గర్భిణులు, బాలింతలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

టెక్కలిలో సినిమాలు

సుదర్శన్	: వివేకం
భవాని	: జయ జానకి నాయక

కోటబొమ్మాళిలో..

శివకృష్ణ	: జయ జానకి నాయక
అనుపమ	: వివేకం